

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 21 పేజీలు: 10+4 వెల: 6.50



రాష్ట్రంలో 3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం 2లో

జయలలిత ఆభరణాలకు ఆరు ట్రంకుపెట్టెలు! 5లో









2లో

### మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల తనిఖీ

పునరుద్ధరణ అవకాశాలు పరిశీలించిన రాష్ట్రస్థాయి డ్యాం సేఫ్టీ అధికారులు

## రెండు రోజుల్లో మెగా డీఎస్సీ!

### 11,700 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టుల కోసం మెగా డీఎస్సీని నిర్వహించడానికి రెండు రోజుల్లో నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. మెగాడీస్సీ ద్వారా 11,700 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. అయితే ఇప్పటికే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో >>2

### రీజనల్ రింగ్ రోడ్డుకు

# తొలగిన అడ్డంకి!



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి తదితరులు

### కేంద్ర రహదారుల మంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ చర్చలు

### హైదరాబాద్-విజయవాడకు ఆరులేన్లు, కల్వకుర్తికి 4 లేన్లకు అనుమతి కోరిన ముఖ్యమంత్రి

### కేంద్రమంత్రి సానుకూల స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి20:** రీజినల్‌రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షణ భాగం(చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్- సంగారెడ్డి-182 కి.మీ)మ జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ నేపథ్యంలో మంగళవారంనాడు ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన తర్వాత ఆర్ఆర్ఆర్ దక్షణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు కోరాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు అనుమతి,పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులుగా విస్తరించాల్సిన రాష్ట్ర రహదారుల జాబితాను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రికి అందజేశారు. ఆయా రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయన అధికారిక నివాసంలో మంగళవారం మధ్యాహ్నం కలిశారు.సుమారు గంటన్నరపాటు కొనసాగిన భేటీలో రాష్ట్రంలో జాతీయ రహదారుల >>2



మంగళవారం కాశ్మీర్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

### కేంద్ర విద్యాసంస్థలు

## జాతికి అంకితం

### హైదరాబాద్, తిరుపతి, కర్నూలు, విశాఖలో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

### ఎన్డీయే హయాంలోనే కాశ్మీర్ అభివృద్ధి

### 370 ఆర్టికల్‌పై సినిమా స్వాగతిస్తున్నా: ప్రధాని మోడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అందుబాటులోకి తెచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రకటించిన కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భవనాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఐఐఎం విశాఖ, >>2

### ఉచిత విద్యుత్‌కు

# ఆంక్షలెన్నో!

### గత ఏడాది వాడకమే ప్రామాణికం

### సగటున 90 యూనిట్లు వాడితే అంతే ఉచితం

### పెండింగ్ బిల్లు కట్టకుంటే ఫ్రీ కట్

### మార్చి నెల నుండి అమలు

### తొలి విడత 34 లక్షల గృహాలకు లబ్ధి

### 200 యూనిట్లకు షరతులు వర్తిస్తాయి



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణలో ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు విద్యుత్ శాఖ చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తయింది. మార్చి నెల నుండి అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమలుకు విద్యుత్ శాఖ సిద్ధం చేసిన మార్గదర్శకాల్లో పలు ఆంక్షలు, నిబంధనలు విధించినట్లు తెలియవచ్చింది. నెల వారీగా ఉచితంగా అనుమతించే వినియోగం పేరిట ( ఫ్రీ మంత్లీ కంన్జప్షన్ (ఎంఇసి)) పేరిట ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. విద్యుత్ శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు షరతులు వర్తించనున్నాయి. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున వాడిన విద్యుత్‌కు అదనంగా 10 శాతం విద్యుత్‌ను మాత్రమే గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా సరఫరా చేయనుంది. నెలకు 200 యూనిట్ల గరిష్ట పరిమితికి లోబడి ఈ పథకం అమలు కానుంది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబ వార్షిక విద్యుత్ >>2



### రాజస్థాన్ నుంచి

## రాజ్యసభకు సోనియా

### ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రంనుంచి బీజేపీ సీనియర్ నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్‌రాథోడ్‌లు కూడా ఏకగ్రీవమయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి మహవీర్ ప్రసాద్‌శర్మ ఫలితాలను వెల్లడించారు. ఐదు రాజస్థాన్‌లో 10 రాజ్యసభ స్థానాలున్నాయి. ఫలితాల తర్వాత కాంగ్రెస్‌కు ఆరుగురు, బీజేపీకి నలుగురు సభ్యులున్నారు. పర్యాయాలు లోక్‌సభ ఎంపీగా పనిచేసిన 77 ఏళ్ల సోనియాగాంధీ ఎగువ సభలోకి ప్రవేశించడం ఇదే తొలిసారి. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 1999లో తొలిసారిగా ఎంపీగా ఎన్నికయ్యారు. ఆమె ఆగష్టు >>2

# రాష్ట్రంలో ఒంటరిపోరు

### 17 ఎంపి సీట్లలో బిజెపి గెలుపు ఖాయం

### బిఆర్ఎస్‌తో పొత్తు అన్నవారిని చెప్పులతో కొట్టండి: బండి

### తాండూరులో పార్టీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభం



తాండూరు విజయ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న బండి సంజయ్

**తాండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** దేశంలో భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా 370 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ గెలుపు పక్కా అంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల దుశ్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ పార్టీ పొత్తు పెట్టుకుందని అన్నోళ్ళని చెప్పుతో కొట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రను మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రారంభించారు. చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బీఎల్ వర్మ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి రమణారెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ రాణి రుద్రమరెడ్డి తదితరులు హాజరై విజయ సంకల్ప యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ పార్టీతోనే సుస్తిర పాలన కొనసాగుతుందని అన్నారు.

దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని తెలిపారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా 370 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ గెలుపు పక్కా అంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఒటమి భయంతోనే రాష్ట్రంలో బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ పొత్తు ఉంటుందని దుశ్ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పొత్తు పెట్టుకోలేదని, ఇప్పుడు ఓడిపోయిన పార్టీతో ఎలా పొత్తు పెట్టుకుంటామని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ పార్టీ పొత్తు పెట్టుకుందని అన్నోళ్ళని చెప్పుతో కొట్టాలని పిలుపునిచ్చారు.

### పాలమూరు వర్సిటీకి రూ. 100 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలోని పాలమూరు యూనివర్సిటీకి కేంద్రం రూ. 100 కోట్లు మంజూరు చేసింది. ప్రధానమంత్రి ఉచెత్తర్ శిక్షా అభియాన్(పీఎం ఉషా)లోని మేరు పథకంలో భాగంగా యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ కింద రూ. 100 కోట్లు మంజూరు చేసింది. దేశంలోని 26 వర్సిటీలకు కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు చొప్పున నిధులను మంజూరు చేయగా.. పాలమూరు యూనివర్సిటీ పంపించిన >>2



### రాష్ట్రానికి 24న అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి20:** బిజెపి చేపట్టిన విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు రాష్ట్రానికి త్వరలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా రానున్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు మంగళవారం ప్రకటించారు. ఫిబ్రవరి 24న ఆయన రానున్నట్లు తెలుస్తోంది. బిజెపి ఆయన రాకకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఆయన చివరి సారిగా గతేడాది డిసెంబర్ 27న రాష్ట్రానికి వచ్చారు. అమిత్‌షా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర బిజెపి నాయకత్వానికి దిశానిర్దేశం చేయనున్నారు. తెలంగాణలో 10 ఎంపీ స్థానాలు గెలిచి 35 శాతం ఓట్లు సాధించాలని స్థానిక నాయకత్వానికి అమిత్‌షా టార్గెట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.




### నేటి నుండే మేడారం

# మహా జాతర

**వరంగల్లు /మేడారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మహాజాతర మొదలుకానుంది. కోట్లాదిమంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకువచ్చేందుకు ఇక్కడి నుండి వేరువేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్దరాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలుదేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌త్రాడు మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం >>2

- భారీ ఏర్పాట్ల నడుమ ఆరంభం
- అశేషంగా తరలివస్తున్న భక్త జనం
- కన్నెపెల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు
- గద్దెలవద్దకు చేర్చేందుకు పయనమైన పూజారులు
- రేపు చిలకలగుట్ట నుండి సమ్మక్క రాక
- అందుబాటులోకి హెలికాప్టర్ సేవలు




మంగళవారం రాజ్యసభ ఎన్నిక పత్రాన్ని అందుకుంటున్న అనిల్‌కుమార్ యాదవ్, వద్దిరాజు

# రాష్ట్రంలో 3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

## అభ్యర్థులకు అసెంబ్లీలో సర్టిఫికేట్లు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి20:** తెలంగాణ నుంచి రాజ్యసభ ఎంపీలుగా ముగ్గురు ఏకగ్రీవంగా ఎంపకయ్యారు. 3 స్థానాలకు ముగ్దురే బరిలో అభ్యర్థులు ఉండటంతో కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, బిఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికల నిమినేషన్ల ఉపసంహారణ గడువు మంగళవారంనాడు ముగిసింది. 3 స్థానాలకు బరిలో ముగ్గురే మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. రాజ్యసభ ఎన్నికలకు ఇటీవల షెడ్యూల్ విడుదలైంది. 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. తెలంగాణలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బిఆర్ఎస్ ఎంపీలైన వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఇతర పార్టీలైన శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్, స్వంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ నామినేషన్ వేశారు. కాగా, వారి నామినేషన్లను ఈసీ తిరస్కరించింది. దీంతో వారు ముగ్గరే ఉండటంతో వారే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, అనిల్‌కుమార్ యాదవ్(కాంగ్రెస్), వద్దిరాజు రవిచంద్ర(బిఆర్ఎస్)లకు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ఉపఅధికారి ఉపేందర్‌రెడ్డి సర్టిఫికేట్లు అందజేశారు. అనిల్‌కుమార్ యాదవ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి కార్యకర్తలు, అనుచరులతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా చేరుకుని సర్టిఫికేట్ తీసుకున్నారు. రేణుకాచౌదరి(కాంగ్రెస్) బుధవారంనాడు రాజ్యసభకు ఎన్నికైనట్లుగా సర్టిఫికేట్ తీసుకోనున్నారు.

# కేంద్ర విద్యాసంస్థలు జాతికి అంకితం

>> ఐఐఐటీడీఎం కర్నూల్ శాశ్వత క్యాంపస్‌లను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్‌ను వర్చువల్ మోడ్‌లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు. ప్రధాని మోడీ జమ్మూ పర్యటన విజయవంతమైంది. పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక శిక్షణ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. 2024కు ముందు జమ్మూకాశ్మీర్‌లో నాలుగు మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 12 కాలేజీలకు పెంచామన్నారు. దీనితో 500సీట్లనుంచి 1300సీట్లకు పెరిగాయన్నారు. జమ్మూకాశ్మీర్‌ను అభివృద్ధి చేసి తీరుతామన్నారు. యువశక్తి, నారీశక్తి, పేదలు, రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్య కోసం మన విద్యార్థులు విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని, పదేళ్లలో ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. ఐఐటీలు, ఐఐఎంల ఏర్పాటుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. మోడీ గ్యారంటీ అంటే ఇలా ఉంటుందని...వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కుపైగా సీట్లే లక్ష్యం అని మోడీ అన్నారు.

# మెగా డిఎస్సీ!

>> 5089 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి గతంలో నోటిఫికేషన్‌ను జారీ చేసిన నేపథ్యంలో ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. కొత్త నోటిఫికేషన్‌ను ఇవ్వాలా? లేకపోతే అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేయాలా? అనే సందిగ్ధంలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. అయితే పాత నోటిఫికేషన్‌లో కొన్ని జిల్లాల్లో సబ్జెక్ట్ టీచర్ పోస్టులు ఖాళీలు లేవు.. ఈ నేపథ్యంలో ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ సబ్జెక్ట్ టీచర్ పోస్టులు ఉండేలాగా మెగా డీఎస్సీని జారీ చేయాలనే యోచనకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది. రెండు, మూడు రోజుల్లోనే మెగా డీఎస్సీ కోసం కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మెగా డీఎస్సీని ప్రకటిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యాశాఖను తన దగ్గరే ఉంచుకొని మెగా డీఎస్సీ ఏర్పాటుకి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గతంలో ఉన్న ఖాళీలతోపాటు పదవీ విరమణ, ప్రమోషన్ల ద్వారా పొందే ఖాళీలను కలిపి మొత్తంగా గతంలో డీఎస్సీ ప్రకటించి 5089 కంటే అదనంగా మరో 6వేల వరకు ఉంటాయని విద్యాశాఖ అధికారులు తేల్చారు. దీంతో అదనంగా ఉన్న 6వేల పోస్టులతో కలిపి సుమారు 11,700 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీని నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్‌ను జారీ చేస్తే నిరుద్యోగులు గతంలో నిర్వహించిన డీఎస్సీలను పరిశీలించిన అధికారులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. డీఎస్సీ పరీక్షను జూన్ చివరి వారంలో లేదా జులైలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కాగా డీఎస్సీతోపాటు టెట్‌ను నిర్వహించడానికి సర్కార్ సమాయత్తం అవుతోంది. టెట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ కూడా వారం లోపుగా జారీ చేయడానికి విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. సాధారణ అభ్యర్థులతోపాటు ఇప్పటికే ఉపాధ్యాయులుగా ఉన్నవారు పదోన్నతుల కోసం కూడా టెట్ పరీక్ష అవసరం కాబట్టి.. టెట్ నోటిఫికేషన్‌ను కూడా జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉపాధ్యాయులుగా ఉన్న వారు ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణ.. అనంతరం నిర్వహించే మూల్యాంకనంకు కూడా వెళ్లాల్సి ఉన్నందున ఈ ప్రక్రియ ముగిసే సరికి ఏప్రిల్ చివరి వారం లేదా మే మొదటి వారం అయ్యే అవకాశం ఉన్నందున.. మే నెల రెండో వారం తరువాత టెట్ పరీక్షను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:20/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 966820
2nd Prize Rs.7000/- 30396
3rd Prize Rs.3500/-
12371 27321 37133 78564 79962
81875 84608 88906 89235 95853
4th Prize Rs.200/-
0066 2409 2799 3982 4194 4460 7840
9448 9875 9987
5th Prize Rs.100/-
0705 1561 4760 4794 5115 5191 5628
5862 6716 7862
6th Prize Rs.50/-
0023 1321 2104 3847 5455 6914 8729
0158 1342 2385 3923 5585 6997 8995
0225 1345 2444 3970 5731 7199 9046
0380 1410 2654 4180 5770 7399 9171
0489 1548 2726 4232 5813 7409 9361
0595 1644 2832 4270 5815 7455 9386
0617 1671 3025 4283 5841 7470 9466
0785 1696 3115 4288 5902 7597 9705
0851 1788 3178 4329 6103 7725 9764
0879 1852 3224 4547 6159 8174 9994
0998 2029 3294 4765 6193 8287
1145 2036 3457 5007 6202 8444
1210 2041 3602 5008 6437 8505
1215 2045 3624 5299 6463 8652
1261 2088 3638 5391 6640 8693

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 215497
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
00204 03125 05714 10597 22468
23980 35474 85522 88846 91981
4th Prize Rs.200/-
1767 2243 2876 3310 3349 3362 4092
4963 6427 7964
5th Prize Rs.100/-
0985 1865 2001 2603 4045 4232 5400
6331 7098 8845
6th Prize Rs.50/-
0051 1470 2781 4526 5435 6680 8391
0102 1497 2871 4528 5505 6788 8701
0111 1552 2901 4599 5689 6832 8706
0281 1827 3030 4602 5719 6987 8715
0456 2104 3339 4895 5755 7036 8818
0646 2105 3445 5028 5793 7460 8830
0683 2165 3496 5146 6209 7574 9284
0715 2217 3706 5153 6244 7669 9767
0859 2279 3750 5188 6360 7692 9777
1047 2433 3846 5191 6488 7731 9893
1109 2449 3960 5299 6506 7941
1114 2584 3989 5301 6520 7951
1120 2666 4179 5311 6546 8015
1277 2699 4262 5343 6578 8201
1427 2701 4468 5351 6583 8205

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:20/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 678246
2nd Prize Rs.7000/- 18526
3rd Prize Rs.3500/-
16305 21586 30360 50237 59015
62274 66669 80232 97670 98577
4th Prize Rs.200/-
2333 3577 4149 6530 6918 7239 8404
9277 9618 9947
5th Prize Rs.100/-
0633 2656 2930 4748 6361 6757 7630
8803 9029 9992
6th Prize Rs.50/-
0036 1479 2560 4191 6047 7277 8750
0095 1591 2648 4223 6174 7321 8929
0300 1623 2687 4499 6181 7417 8953
0307 1629 3044 4532 6329 7522 9107
0482 1674 3385 4669 6448 7536 9414
0507 1720 3448 4726 6560 7561 9513
0523 1728 3486 4813 6596 7897 9520
0559 1816 3545 4879 6605 7899 9522
0735 1835 3591 4984 6615 7954 9653
0748 1909 3739 4999 6694 8116 9862
0808 2034 3810 5525 6886 8221
1242 2177 3869 5582 6974 8224
1271 2191 3935 5793 6979 8614
1371 2408 4042 5799 6995 8690
1441 2499 4046 5993 7064 8742

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 154573
2nd Prize Rs.7000/- 64835
3rd Prize Rs.3500/-
06444 12008 56163 57191 66141
69759 84370 85597 86097 92225
4th Prize Rs.200/-
1387 1620 2868 3230 4450 5900 5981
7518 7639 8816
5th Prize Rs.100/-
1734 2873 6000 6040 7010 7471 7649
7817 9428 9652
6th Prize Rs.50/-
0193 2077 3502 4715 5686 6909 9000
0235 2099 3505 4745 5798 6924 9082
0258 2173 3524 4756 5855 7154 9199
0426 2333 3676 4775 5917 7531 9315
0567 2340 3695 4792 5982 7631 9461
0611 2366 3716 4821 5997 7914 9518
0808 2540 3829 4986 6005 7943 9585
1151 2659 3991 5101 6053 7946 9670
1269 2724 4092 5191 6310 8180 9710
1377 2903 4197 5267 6458 8270 9969
1384 2910 4258 5364 6464 8345
1417 2978 4451 5368 6550 8455
1462 3250 4551 5469 6657 8657
1551 3310 4571 5484 6682 8798
1652 3431 4649 5536 6877 8885

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 333340
2nd Prize Rs.7000/- 86161
3rd Prize Rs.3500/-
03229 04306 07176 39862 47763
63100 69137 84762 87006 98995
4th Prize Rs.200/-
1172 2526 3150 3741 4562 4966 5326
5411 7792 8230
5th Prize Rs.100/-
0061 2597 5026 5156 5468 6048 7290
7496 7621 7756
6th Prize Rs.50/-
0066 1218 2969 4134 6281 7925 8875
0073 1360 3017 4456 6284 7953 9046
0268 1471 3134 4478 6306 8046 9078
0342 1649 3233 4543 6418 8123 9116
0444 1846 3291 4768 6520 8175 9291
0501 1915 3366 4812 6702 8259 9540
0559 1967 3396 4832 6753 8346 9597
0803 2034 3425 4838 6799 8380 9627
0825 2134 3491 4909 7217 8391 9645
0919 2235 3531 5229 7271 8413 9650
0962 2289 3584 5252 7282 8414
0978 2333 3656 5706 7368 8427
1040 2549 3728 5908 7403 8455
1054 2640 3872 6256 7477 8712
1056 2834 4125 6266 7865 8738

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 583605
2nd Prize Rs.7000/- 20632
3rd Prize Rs.3500/-
04522 18223 22944 26622 30917
36044 64498 67228 79466 86510
4th Prize Rs.200/-
3769 4615 5276 7220 7258 7530 8190
9161 9578 9788
5th Prize Rs.100/-
0586 2021 3088 3112 4070 5671 5898
8574 8808 9169
6th Prize Rs.50/-
0236 1311 3271 4572 6088 7554 9160
0309 1355 3308 4604 6099 7581 9186
0324 1815 3420 4631 6106 7738 9364
0340 1822 3482 4833 6238 7812 9407
0366 1907 3668 4864 6285 7924 9419
0390 2139 3844 4870 6315 8080 9453
0411 2223 3872 4913 6458 8288 9510
0512 2381 3929 5245 6641 8338 9881
0760 2501 3970 5455 6648 8345 9890
0805 2740 3992 5553 6743 8399 9906
0825 2930 4151 5602 6803 8434
1048 2940 4343 5796 6929 8754
1114 3014 4392 5877 7261 8798
1234 3033 4480 5888 7280 8929
1258 3208 4562 5996 7510 9095

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 415773
2nd Prize Rs.7000/- 76068
3rd Prize Rs.3500/-
02664 11873 25574 33489 41797
54413 70028 85453 92658 93129
4th Prize Rs.200/-
1956 2140 3373 3950 6194 8163 8208
9081 9325 9588
5th Prize Rs.100/-
0010 0476 1465 3003 3052 3788 5114
6596 8301 9766
6th Prize Rs.50/-
0158 2352 3402 4202 6033 7341 9330
0252 2374 3480 4498 6051 7407 9347
0588 2380 3546 4565 6108 7482 9512
0677 2464 3549 5023 6133 7532 9517
0867 2506 3597 5072 6289 7646 9548
0948 2551 3609 5125 6378 7800 9556
1138 2618 3659 5150 6618 7954 9574
1332 2638 3761 5196 6623 7957 9625
1376 2669 3803 5209 6625 8253 9892
1379 2710 3813 5292 6748 8262 9978
1679 2772 3853 5328 6847 8748
1928 3019 3959 5387 6864 8863
2055 3325 4111 5411 6944 8967
2160 3348 4124 5508 7299 9193
2340 3354 4175 5637 7301 9278

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 859276
2nd Prize Rs.7000/- 89715
3rd Prize Rs.3500/-
05452 13038 13323 42258 61275
65690 70760 73135 80053 85675
4th Prize Rs.200/-
1716 2980 4242 4396 5855 5935 5970
6572 7729 7954
5th Prize Rs.100/-
0826 1446 3265 4042 4361 5878 6509
6855 7321 8546
6th Prize Rs.50/-
0031 1276 2318 4061 5582 7180 8988
0107 1302 2381 4115 5660 7351 9010
0231 1421 2394 4121 5666 7387 9013
0308 1510 2399 4185 5778 7396 9229
0318 1600 2426 4261 5838 7477 9328
0335 1612 2608 4446 6009 7530 9334
0403 1715 2628 4580 6132 7561 9488
0574 1724 2892 4604 6156 7845 9547
0608 1838 2942 4704 6359 7914 9826
0631 1887 3034 4719 6551 8129 9912
0835 1896 3150 4976 6770 8253
1003 1981 3212 5160 6838 8456
1064 2072 3442 5280 6907 8576
1158 2209 3589 5323 7000 8740
1198 2315 3919 5415 7066 8749

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:20/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 743542
2nd Prize Rs.7000/- 24322
3rd Prize Rs.3500/-
05687 40847 48992 50566 55359
58130 61262 68527 79326 88006
4th Prize Rs.200/-
0589 1078 2926 5085 5779 6596 7606
8576 9638 9686
5th Prize Rs.100/-
0111 0244 2072 2519 4047 5401 5777
7710 8012 9928
6th Prize Rs.50/-
0011 1499 2484 4043 5373 6923 8597
0108 1615 2509 4164 5389 6991 9132
0162 1618 2566 4368 5577 7003 9323
0261 1713 2735 4371 5787 7030 9378
0279 1804 2774 4602 5791 7092 9401
0367 1856 3016 4650 5802 7145 9643
0378 1959 3083 4886 5878 7205 9712
0460 2079 3467 4970 6172 7459 9722
0578 2088 3499 5110 6258 7611 9760
0618 2208 3706 5184 6279 7711 9867
0793 2256 3737 5235 6435 7840
0830 2351 3773 5238 6483 7977
1008 2373 3800 5249 6576 8045
1205 2459 3942 5351 6669 8162
1378 2474 3977 5361 6763 8315

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 156691
2nd Prize Rs.7000/- 36184
3rd Prize Rs.3500/-
09172 12121 15572 33948 39294
41150 43273 56650 67819 83347
4th Prize Rs.200/-
0517 0939 1869 3463 3581 5058 6727
6832 7655 7740
5th Prize Rs.100/-
0711 0976 1554 1565 1756 5632 6278
6418 6628 7252
6th Prize Rs.50/-
0069 1353 2677 4345 5635 7696 9248
0259 1398 2765 4447 5644 7727 9283
0286 1422 2975 4568 5789 7764 9336
0390 1546 3328 4780 5870 7805 9341
0486 1679 3399 4781 5995 7927 9399
0527 1709 3549 4790 6114 7986 9470
0560 1776 3614 4796 6381 8116 9527
0852 1890 3772 4811 6699 8515 9627
0870 1956 3821 4940 6780 8651 9653
0942 2081 3879 4954 6963 8753 9681
0960 2215 3923 5092 7092 8831
0978 2258 3978 5249 7196 8937
1015 2540 3985 5354 7303 9134
1025 2622 4217 5515 7351 9179
1117 2669 4249 5615 7644 9209

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:20/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 638335
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
16322 27731 38916 49531 51684
62343 73325 73944 84365 95382
4th Prize Rs.200/-
1145 1222 3053 3453 3669 4584 5678
6451 6962 9545
5th Prize Rs.100/-
3698 4108 4857 5271 5584 6676 7100
7991 8828 9408
6th Prize Rs.50/-
0077 1394 2516 3926 5169 6843 8971
0191 1422 2547 3952 5364 6888 9364
0379 1508 2548 4132 5417 6913 9375
0683 1526 2559 4271 5593 7028 9376
0734 1528 2643 4285 5754 7206 9419
0746 1596 2661 4497 5842 7366 9458
0769 1674 2840 4501 6111 7537 9463
0858 1685 2947 4614 6129 7936 9615
1019 1842 2951 4637 6222 7959 9825
1152 1943 3270 4685 6262 8025 9865
1241 2124 3271 4693 6331 8189
1248 2128 3399 4760 6497 8262
1306 2144 3484 4806 6757 8297
1328 2219 3618 4841 6766 8826
1380 2471 3732 5086 6817 8865

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 126735
2nd Prize Rs.7000/- 72750
3rd Prize Rs.3500/-
15655 26296 26911 37235 48689
59786 61604 72217 83150 94656
4th Prize Rs.200/-
0363 1309 2490 3927 4384 4917 5503
6875 8160 9061
5th Prize Rs.100/-
1700 2444 3331 4290 4647 4730 8386
9543 9639 9820
6th Prize Rs.50/-
0003 1588 2922 4851 6257 7581 9097
0208 1800 3081 4951 6374 7825 9158
0236 1831 3282 5102 6530 7862 9394
0350 1996 3314 5475 6827 7865 9425
0358 2003 3463 5514 6893 7934 9494
0424 2057 3490 5570 6934 8010 9618
0562 2108 3671 5621 6938 8108 9675
0984 2471 3960 5622 7169 8138 9695
1243 2493 3996 5703 7211 8243 9769
1300 2602 4119 5864 7221 8394 9957
1334 2729 4205 6017 7388 8471
1403 2733 4256 6029 7397 8514
1428 2795 4466 6156 7412 8820
1497 2901 4572 6231 7530 8833
1566 2904 4805 6234 7569 8951

# రీజనల్ రింగ్ రోడ్డుకు తొలగిన అడ్డంకి!

>> విస్తరణ, జాతీయ రహదారుల పనులకు సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తొలుత రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నార్తరన్ పార్ట్ చౌటుప్పల్-భువనగిరి-తుఫ్రాన్-సంగారెడ్డి-కందిమ పరిధిలో యూటిలిటీస్(కరెంట్లు స్తంభాలు, భవనాలు తదితరాలు) తొలగింపునకు సంబంధించి వ్యయం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై చర్చ సాగింది. యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పది నెలల క్రితం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ((ఎన్‌హెచ్ఏఐ) అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలపకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారులపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్తులో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్‌కు సంబంధించి భూసేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సిఆర్ఐఎఫ్(కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధులు మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు. గడ్కరీతో సమావేశంలో సిఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి కోరిన రహదారుల వివరాలు:**

1. మరికల్-నారాయణపేట్-రామసముద్ర-63 కి.మీ. 2. పెద్దపల్లి-కాటారం-66 కి.మీ), 3. పుల్లూర్-అలంపూర్-జటప్రోలు-పెంట్ల వెల్లి-కొల్లాపూర్-లింగాల్-అచ్చంపేట-డిండి-దేవరకొండ- మల్లేపల్లి-నల్లగొండ-225 కి.మీ. 4. వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం-110 కి.మీ. 5. మన్నెగూడ-వికారాబాద్-తాండూర్-జహీరాబాద్-బీదర్-134 కి.మీ. 6. కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి- ఎల్లారెడ్డిపేట- పిట్లం-165 కి.మీ. 7. ఎర్రవల్లి క్రాస్ రోడ్-గద్వాల-రాయచూర్-67 కి.మీ. 8. జగిత్యాల-పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్-కిష్టంపేట-కల్వపల్లి-మోరంచపల్లి-రామప్ప దేవాలయం-జంగాలపల్లి-164 కి.మీ. 9. సారపాక-ఏటూరునాగారం-93 కి.మీ. 10. దుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట-రాయగిరి క్రాస్‌రోడ్-63 కి.మీ. 11. జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం-100కి.మీ. 12. సిరిసిల్ల-వేములవాడ-కోరుట్ల-65 కి.మీ. 13. భూత్పూర్-నాగర్‌కర్నూల్-మన్ననూర్-మద్దిమడుగు (తెలంగాణ)-గంగలకుంట-సిరిగిరిపాడు-166 కి.మీ. 14. కరీంనగర్-రాయపట్నం-60 కి.మీ.

# ఉచిత విద్యుత్‌కు ఆంక్షలెన్నో!

>> వినియోగం 960 యూనిట్లు అయితే, సగటున నెలకు 80 యూనిట్లు వాడినట్లు నిర్ధారిస్తారు. దీనికి అదనంగా మరో 10 శాతం అంటే 8 యూనిట్లును కలిపి గరిష్టంగా 88 యూనిట్ల కరెంటును మాత్రమే ఆ కుటుంబానికి ఉచితంగా సరఫరా చేయనున్నారు. 88 యూనిట్లకు మించి వాడిన విద్యుత్‌కు సంబంధిత శ్లాబ్‌లోని రేట్ల ప్రకారం బిల్లులు వసూలు చేయనున్నారు. ఒక వేళ 2022-23లో సగున నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినట్లయితే ఇక పథకం వారికి వర్తించదు. ఈ విధంగా వార్షిక విద్యుత్ వినియోగం 2,400 యూనిట్లు మించిన వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారు. ఇక నెలకు అనుమతించిన పరిమితి (ఎంఈసీ) మేరకు ఉచిత విద్యుత్‌ను వాడిన వినియోగదారులకు జీరో బిల్లులను జారీ చేయనున్నారు. అంటే వీరు ఎలాంటి చెల్లింపులూ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక వేళ వినియోగం అనుమతించిన పరిమితికి మించినా, గరిష్ట పరిమితి 200 యూనిట్ల లోపే వాడకం ఉండాలి. ఇప్పుడు కూడా అదనంగా వాడిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును సంబంధిత టారిఫ్ శ్లాబు ప్రకారం జారీ చేశారు. అదే నెల వినియోగం 200 యూనిట్లకు మించితే మాత్రం వాడిన మొత్తం కరెంట్‌కు బిల్లును యదాతథంగా జారీ చేస్తారు. ఇటువంటి వారికి ఎలాంటి ఉచితం వర్తించదు. కాగా విద్యుత్ బిల్లులు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సిన వినియోగదారులకు గృహ జ్యోతి పథకం వర్తించదు. బకాయిలన్నీ చెల్లించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింప చేస్తారు. గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బిల్లులను చెల్లించకుండా బకాయి పడిన వారికి సైతం పథకాన్ని నిలుపుదల చేస్తారు. బిల్లులు చెల్లించిన తదుపరే మళ్లీ పునరుద్ధరిస్తారు. ఇదే సమయంలో పరిమితికి లోబడి యూనిట్లు వాడిని ఒక కుటుంబంలో ఒక కనెక్షన్‌కు మాత్రం ఉచితాన్ని అందించనున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి తదుపరి విడిపోయి ఒకే ఇంట్లో వేర్వేరు విద్యుత్ కనెక్షన్లతో ఉన్నా వారిలో ఒక్కరికి మాత్రమే దీన్ని వర్తింప చేయనున్నారు.



మంగళవారం మేడారంలో పోటెత్తిన భక్తజనం

# నేటి నుండే మేడారం మహా జాతర

>> 4 గంటలకు పయనమై పస్ర నుండి పడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5-6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

**మరుసటి రోజు సమ్మక్క ఆగమనం**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్ధమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురుచూస్తారు.

**40వేల సిసి కెమెరాలతో నిఘా**

మేడారంలో భక్త ప్రవాహం పెరుగుతోంది. సమ్మక్క-సారమ్మ గద్దెల చుట్టూ ఉన్న క్యూలైన్ బారికేడ్లన్నీ నిండిపోతున్నాయి. లక్షలాది మంది జాతరకు చేరుకోవడంతో భక్తులతో అంతా కళకళలాడుతుంది. గద్దె పరిసరాల చుట్టూ ఏర్పాటు చేసిన బెల్లం, కొబ్బరికాయ, మద్యం, కోళ్లు తదితరు దుకాణాలన్నీ కిటకిటలాడుతూ సందడిగా కనిపించాయి. ఎక్కడ చూసినా భక్తుల కేరింతలు, శివసత్తుల పూనకాలతో, ఎదురుకోళ్ల కోలాహాలంతో జాతర ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు రెండు కోట్ల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సౌకర్యాలను కల్పిస్తోంది. మేడరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దారు. పగటిపూటను తలపించేలా ఎల్‌ఈడీ లైట్ల వెలుతురులో అడవి మురిసిపోతుంది. మేడారాకిని వెళ్లే భక్తుల కోసం పర్యాటకు శాఖ హెలికాప్టర్ సేవలకు అందించనుంది. హనుమకొండ నుంచి మేడారం వరకు భక్తులు హెలికాప్టర్లో వెళ్లవచ్చు, ఇందులో ప్రయాణించిన వారికి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఉంటుంది. గత మూడు జాతరల నుంచి ప్రభుత్వం ఈ సేవలను అందిస్తోంది.

**15వేల సిబ్బందితో..** జాతరకు భారీ ఎత్తున వచ్చే భక్తులను కంట్రోల్ చేయడం కత్తిమీద సాములాంటిది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎక్కడికక్కడ సీసీ కెమోరాలు ఏర్పాటు చేశారు. జాతర పరిసరాల్లో 500పైగా సీసీ కెమోరాలు ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూం కనెక్ట్‌చేసి పోలీసులు ఆధ్వర్యంలో జాతరను పర్యవేక్షిస్తున్నారు. జాతరలో 14వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిచోట పోలీస్ నిఘా ఉండేడా జాతర మొత్తం పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. గగనతలం నుంచి మేడారంలో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు 15 డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు.

**55 ఎకరాల్లో బస్‌స్టాండ్..6వేల బస్సులు..** జాతరకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం మేడారంలో 55 ఎకరాల్లో బెస్‌క్యాంప్‌తో కూడిన బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేసింది. ఒకేసారి 30 వేల మంది క్యూలైన్లో ఉండేలా బేస్‌క్యాంప్ ఏర్పాటు చేశారు. 7 కిలో మేటర్ల పొడవునా 50 క్యూలైన్లను నిర్మించారు. మహాజాతరకు రాష్ట్ర వ్యాప్తంగా 51 సెంటర్ల నుంచి ఆరువేలకు పైగా ఆర్టీసీ బస్సులుసిద్ధం చేశారు. దాదాపు 15వేలమంది సిబ్బంది జాతరకోసం పనిచేస్తు న్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.

## వారం - వర్జ్యం

తేది: 21-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ 11:28 , పునర్వసు మ 2:17
వ,రా 11:05 -12:51,
దు:మ 12:06 - 12:53,
శుభసమయం -
రాహుకాలం - మ .12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రయ విక్రయాల్లో లాభాలు కాంట్రాక్టులు పొడిగింపు సఫలం .

**వృషభ:** చర్చలు సఫలీకృతం . అవసరాలకు ధనం అందుతుంది .

**మిథునం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది . క్రయ జయం.

**కర్కాటకం:** మానసిక ప్రశాంత దూరం అవుతుంది ఆలోచనలు వేధిస్తాయి.

**సింహం:** నూతన ప్రణాళికలు ఫలిస్తాయి . ప్రేమ వివాహాలు కుదురుతాయి .

**కన్య:** ఆరోగ్య విషయం లో మెలకువలు అవసరం . కొత్త స్నేహాలు.

**తుల :** కోర్టు వ్యవహారాలు అనుకూలం, ఆస్తి లాభం .రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**వృశ్చికం:** అధికారులతో జాగ్రత్త . చర్చలు సఫలం .

**ధనుస్సు:** ప్రయాణాలు కలిసి వస్తాయి . బంధువులతో ఆనందంగా గడుపుతారు.

**మకరం :** నూతన ప్రణాళికలుతో లాభాలు పొందుతారు . వస్త్ర లాభం

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సంతాన పురోగతి.

**మీనం :** కార్య జయం. కొత్త విద్య అవకాశాలు లభిస్తాయి .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా

>> 1964నుంచి ఫిబ్రవరి 1967 వరకు ఎగువ సభలో సభ్యునిగా ఉన్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత రాజ్యసభలో ప్రవేశించిన గాంధీ కుటుంబంలో సోనియా రెండో వ్యక్తిగా నిల్చారు. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురు నిల్చారు. లోక్‌సభ ఎంపీగా 6 పర్యాయాలు పనిచేసిన సోనియాగాంధీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చెందిన జైపూర్ నుంచి తొలిసారిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా ఆమె 2006నుంచి రాయ్‌బరేలీనుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమేథీలో రాహూల్ ఓడిపోయినప్పటికీ సోనాయి గాంధీ రాయ్‌బరేలీలో గెలిచి యూపీలో ఏకైక గెలుపొందిన కాంగ్రెస్ స్థానంగా నిల్చింది. 15 రాష్ట్రాలకు చెందిన మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఫిబ్రవరి 27న ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

కాగా గాంధీ కుటుంబం నుంచి రాజ్యసభకు ఎన్నికైన రెండో వ్యక్తిగా సోనియా రికార్డు సాధించారు. ఆమె 1999లో అమేథీ బళ్లారి, 2004లో రాయ్‌బరేలి, 2006లో రాయ్‌బరేలి, 2009లో రాయ్‌బరేలి, 2014లో రాయ్‌బరేలి, 2019లో రాయ్‌బరేలినుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇప్పుడు మొదటిసారిగా పెద్దల సభలో అడుగుపెడుతున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1964 ఆగష్టు నుంచి 1967 ఫిబ్రవరి వరకు వరకు ఎగువసభకు ప్రాతినిధ్యం వహించారు. రాజస్థాన్‌లో రాజ్యసభ సభ్యులుమన్మోహన్‌సింగ్(కాంగ్రెస్), భూపేంద్ర యాదవ్(బీజేపీ) పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్ 3తో ముగియనుంది. బీజేపీ ఎంపీ కిరోడీ లాల్ మీనా డిసెంబర్‌లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పెద్దల సభకు రాజీనామా చేయడంతో మూడోస్థానం ఖాళీ అయింది. ప్రస్తుతం 200 మంది సభ్యులున్న రాజస్థాన్ అసెంబ్లీలో బీజేపీకి 115, కాంగ్రెస్‌కు 70 మంది సభ్యుల బలం ఉంది.

# వర్సిటీకి రూ. 100 కోట్లు

>> ప్రతిపాదనలను పరిశీలించి తమ యూనివర్సిటీకి రూ. 100 కోట్లు మంజూరు చేసినట్టు వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో యూనివర్సిటీ ప్రాంగణంలో నూతన భవనాలను నిర్మించడంతోపాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామన్నారు. కేంద్ర నిధులతో యూనివర్సిటీలో పరిశోధనలను మరింత వేగవంతం చేసి దేశంలోనే పాలమూరు వర్సిటీని అగ్రగామిగా నిలుపుతామన్నారు. దేశవ్యాప్తంగా నిధులు పొందిన యూనివర్సిటీల వీసీలతో ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నిధుల మంజూరుతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.

# విసిల నియామకానికి వారంలో సెర్చ్ కమిటీలు!

## 10 పోస్టులకు 1382 దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతుల(వీసీ) నియామకం కోసం వారంలో సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను విద్యాశాఖ అధికారులు ఇప్పటికే పూర్తి చేయగా అందుకు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. వీసీల నియామకం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సెర్చ్ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరు మొత్తం ముగ్గురు సభ్యులుగా ఉంటారు. సెర్చ్ కమిటీల్లో ప్రభుత్వ నామినీగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న వారే కొనసాగుతారు. ఇక యూజీసీ నామినీలను ఏర్పాటు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)కి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం తరపున ఇప్పటికే యూజీసీకి లేఖలు రాయగా ఏ యూనివర్సిటీ యూజీసీ నావినీ ఎవరనేది ఇప్పటికే ప్రభుత్వానికి సమాచారం పంపించినట్లు తెలిసింది. ఇక మిగిలిన యూనివర్సిటీల నామినీల కోసం ఇప్పటికే 10 యూనివర్సిటీల ఈసీ మీటింగ్స్‌ని కూడా పూర్తి చేశారు. వాటిలో వర్సిటీ నామినీలను కూడా ప్రభుత్వానికి సమర్పించారు. అయితే సమస్య ఇక్కడే వచ్చింది. యూనివర్సిటీ నామినీగా పేర్లను పంపించిన వారు కూడా వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయా యూనివర్సిటీల నుంచి వర్సిటీ నామినీలను మార్చి పంపించాలని ప్రభుత్వం యూనివర్సిటీలకు లేఖలు రాసినట్లు విశ్వసనీయ సమాచారం. రెండు, మూడు రోజుల్లో ఇలా ఉన్న యూనివర్సిటీల ఈసీ మీటింగ్స్‌ను నిర్వహించి కొత్త పేర్లను ప్రభుత్వానికి సమర్పిస్తే వెంటనే యూనివర్సిటీ వీసీల నియామకం కోసం ప్రభుత్వ సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయనుంది.

**మూడు పేర్లను ప్రతిపాదించనున్న సెర్చ్ కమిటీలు**

వీసీల నియామకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. 10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పోస్టుకు 208 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా సుమారు 280 మందికిపైగా ప్రొఫెసర్లు వీసీల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మాగాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135,శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించిన అనంతరం వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్యశాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. అర్హత ఉన్న లిస్టును ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ పరిశీలించి వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రభుత్వం ప్రతిపాదనలను పంపుతుంది. ప్రభుత్వం గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమించే అవకాశం ఉంటుంది.

# సీబీఎస్ఈ విద్యార్థులకు యేడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలు

## 2025-26 నుంచి అమలు: ఛత్తీస్‌గఢ్‌లో పీఎంశ్రీ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ సెంట్రల్ బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) చదివిప 10, 12 తరగతుల విద్యార్థులకు ఇకపై రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ అవ కాశాన్ని కల్పించినున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని ప్రైమినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకాన్ని ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి ఈ విషయాన్ని ప్రకటిం చారు. సీబీఎస్ఈ చదివే 10వ, 12వ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలకు సంవత్సరంలో రెండుసార్లు హాజరయ్యే అవకాశాన్ని వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. రెండుసార్లు పరీక్షలు రాసి, మెరుగైన స్కోరును ఉంచుకుని, మిగిలిన దానిని రద్దు చేసుకునే అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. 2020లో ప్రవేశ పెట్టిన నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో లక్ష్యాలను వివరిస్తూవిద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం విద్యావిధానం లక్ష్యాల్లోఒకటని కేంద్రమంత్రి ధరేంద్రప్రధాన్ స్పష్టం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

నిట్ సంక్షిప్త టెండర్ ప్రకటన.నం. EE/R&B/MDCL/26/2023-24 తేది: 19-02-2024
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో కీసర (గ్రా&మం)లో కీసరగుట్ట వద్ద మొత్తం ECV రూ.7.18 లక్షలతో నిర్దేశిత సివిల్ పనులు మరియు బ్యారికేడింగ్ ఏర్పాట్లు(03) మూడు పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద దిగువ సంతకందారులు అత్యవసర ఆన్‌లైన్ టెండర్లు కోరుతున్నారు.బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేది: 20.02.2024 @ మ॥ 03-30 గం॥ ముగింపు తేది.27.02.2024 @ మ॥ 03-30 గం॥ తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
DIPR.No.10643-PP/CL/Advt/1/2023-24 తేదీ: 20.02.2024



పురపాలక సంఘ కార్యాలయము గజ్వేల్ - ప్రజ్ఞాపూర్
సిద్ధిపేట జిల్లా
**పత్రికా ప్రకటన**

ఫైల్ నెం. ఎ1/87/యం.సి.జి.పి/2024 తేది: 20-02-2024
ఇందుమూలముగా సమస్త పట్టణ ప్రజలకు తెలియపర్చునది ఏమనగా 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు తైబజార్ మరియు పశువుల సంత యొక్క వేలము పాట తేది: 29-02-2024 గురువారము రోజున ఉ. 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేలము పాట నిర్వహించబడును. మరియు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణములో వివిధ వాటర్ ట్యాంక్‌ల వద్ద ఉన్నటువంటి నిరుపయోగంలో ఉన్న వాటర్ సప్లై స్క్రాప్ పాత సామాగ్రి ఇ.ఓ.ఐ పిల్చుటకు తేది: 22-02-2024 నుండి 28-02-2024 వరకు దరఖాస్తులు స్వీకరించబడును. కావున ఆసక్తి కల వారు తేది: 22-02-2024 నుండి తేది: 28-02-2024 రోజున సా. 5.00 గంటలకు లోపు దరఖాస్తులు పురపాలక సంఘం కార్యాలయములో స్వీకరించబడును.
సం/-. కమిషనర్,పురపాలక సంఘం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్
DIPR.No.10689-PP/CL/Advt/1/2023-24 తేదీ: 20.02.2024



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)
ఓ.ఎ. నెం.2017 యొక్క 873 లోని ఆర్.పి.నెం.2018 యొక్క 204
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్ మరియు ఇతరులు
టు
(సిడిఆర్-1) మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ రాచూరి కనకరావు, డి.నెం.1-69-17, 2వ ఫ్లోర్, సెక్టార్-3, ఎమ్ఐజి-1, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం.
(సిడిఆర్-2) శ్రీ రాచూరి కనకరావు, తండ్రి : వెంకటరావు, మేనేజింగ్ పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం.4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
(సిడిఆర్-3) శ్రీమతి పాలూరి చైతన్య, తండ్రి : పాలూరి శ్రీనివాసరావు, భర్త : రాచూరి కనకరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం. 4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
(సిడిఆర్-4) శ్రీ పాలూరి జయరాజు, తండ్రి : శ్రీనివాసరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం. 4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
(సిడిఆర్-5) శ్రీ బుర్రా శ్రీ హరి కృష్ణ కుమార్, తండ్రి : లేటు రాజు, ఇ.నెం.6-5-354/1, డి.నెం.2, ఫేజ్-5, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, వనస్థలిపురం, హయనత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ.
1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.873/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.3,28,91,780.80 పై (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + భవిష్య వడ్డీ @ 13.05% + ప్యానెల్ వడ్డీ 2% చొప్పున తేది:16-10-2017 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 04-03-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 24వ రోజు జనవరి 2024న జారీచేయబడినది).
సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్



JM FINANCIAL HOME LOANS
**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, బిల్డింగ్ B, A-వింగ్, ష్యుషన్ IT పార్క్, ప్లాట్ నం. 68-E OFF దత్తాపాద రోడ్, బోరివలి ఈస్ట్, ముంబై-400 066
**డిమాండ్ ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద
రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు చట్టం క్రింద JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (JMFHLL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఆయా నోటీసు తేదీల నుండి 60 రోజులలోగా ఆయా డిమాండు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ లిస్టెడ్ (ఆబ్లిగేటర్స్ ఒకరు లేదా కలిపి రిఫరు చేయబడును)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధులు, ఋణగ్రహీత(లు)/సహఋణగ్రహీత(లు)/హామీదారులకు పిలుపునిస్తూ దిగువ పేర్కొన్న తేదీలలో ఇప్పటికే వివరమైన డిమాండు నోటీసును జారీ చేసినారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సదరు నోటీసుల కాపీలు సర్వ్ చేయబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉండును మరియు సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, సాధారణ పనివేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి ఆయా కాపీలను అవసరమైనచో సేకరించు కొనవచ్చును.
పై విషయమై మరొకసారి సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు)కు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా నిర్వహించబడిన ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ మరియు ఋణ అగ్రిమెంటుతో చదువబడే రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు దిగువ పేర్కొన్న ఆయా తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు ఆయా వారి పేర్ల ఎదురుగా దిగువ సూచించిన మొత్తం, ఆయా నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా JMFHLL కి చెల్లించవలెను. ఋణ చెల్లింపు బకాయి కొరకు సెక్యూరిటీగా, సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా JMFHLL కి దిగువ సెక్యూర్డ్ ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| ఋణ అకౌంట్ నంబరు | ఋణగ్రహీత/సహఋణగ్రహీత /హామీదారుల పేరు | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేది |
|---|---|---|---|
| HHYD 22000025727 | 1. శ్రీమతి వనపట్ల సంధ్య 2. శ్రీ వనపట్ల సునీల్ | రూ.39,82,595/- (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల ఎనభై రెండు వేల అయిదు వందల తొంభై అయిదు మాత్రమే) 07-ఫిబ్రవరి-2024 నాటికి బకాయి మొత్తం | 13(2) 12-ఫిబ్రవరి-2024 NPA తేది : 4-ఫిబ్రవరి-2024 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖా ఆస్తుల యొక్క వివరణ : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, గ్రామ పంచాయత్ మరియు గ్రామం చీర్యాల వద్ద వున్న సర్వే నం. 351/ఎలోని 200 చ.గజాలు లేదా 167.2 చ.మీటర్ల కొలత ప్లాట్ నం.79 మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పుచే : ప్లాట్ నం.80. పడమర చే: ప్లాట్ నం.78, ఉత్తరంచే : 91 మరియు దక్షిణం చే: 25 వెడల్పు రోడ్.

| ఋణ అకౌంట్ నంబరు | ఋణగ్రహీత/సహఋణగ్రహీత /హామీదారుల పేరు | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేది |
|---|---|---|---|
| HHYD 21000018522 | 1. శ్రీమతి పి.పద్మ 2. శ్రీ పి.వేదవికాస్ | రూ.27,61,976/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల మరియు డెబ్బై ఆరు మాత్రమే) 07-ఫిబ్రవరి-2024 నాటికి బకాయి మొత్తం | 13(2) 14-ఫిబ్రవరి-2024 NPA తేది : 4-ఫిబ్రవరి-2024 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖా ఆస్తుల యొక్క వివరణ : సికింద్రాబాద్, పార్శిగుట్ట, కొత్త అశోక్‌నగర్ వద్ద వున్న సర్వే నం. 45లోని ప్లాట్ నం.224పై మొత్తంగా 900 చ.అడుగులు ఒక్కొక్క అంతస్తు RCC పై కప్పు యొక్క 450 చ.అడుగులు నిర్మిత ఏరియాతో 50 చ.గజాలు లేదా 41.80 చ.మీటర్ల కొలత మొదటి అంతస్తు మరియు గ్రౌండ్ కలిగిన (పాత నం.11-3-493/A) (PTIN No.1291111195) GHMC No.11-3-493/A/1 కలిగిన ఇల్లు మొత్తం అదంతా.

*రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన్న తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా JMFHLL కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై JMFHLL ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటరు(లు)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు) వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.
JMFHLL యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.
ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 21.02.2024
సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున


# మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల తనిఖీ

## పునరుద్ధరణ అవకాశాలు పరిశీలించిన రాష్ట్రస్థాయి డ్యామ్ సేఫ్టీ అధికారులు

## ఈ వారంలోనే రానున్న జాతీయ అధికారుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి20:** మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించి పునరుద్దరణకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర స్థాయి డ్యామ్ సేఫ్టీ బృందం మంగళవారం బ్యారేజీల పరిశీలించినట్లు సమాచారం. ఈ బృందంతో పాటు సాంకేతిక, ఇంజనీరింగ్ నిపుణుల బృందం పరిశీలించింది. ముందుగా అన్నారం బ్యారేజీ వద్దకు చేరుకొని 39 పియర్ వద్ద ఏర్పడిన సీపేజీని పరిశీలించారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజ్‌లోని 7 బ్లాక్‌లో దెబ్బతిని, కుంగిన ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నది గర్భంలో బ్యారేజీ కిందకు వెళ్లి 20వ పియర్ పగుళ్లను పరిశీలించారు.

ఈఎన్సీ (అడ్మిన్) అనిల్‌కుమార్ నేతృత్వంలో డ్యాం సేఫ్టీ బృందం పరిశీలించారు. అంతకు ముందు సరస్వతి బ్యారేజీ కిందకి వెళ్లి బ్యారేజ్ 4వ బ్లాక్‌లోని డౌన్ స్ట్రీమ్ 38,39 పియర్ల మధ్య గల వెంట్ వద్ద ఏర్పడిన సీపేజీను పరిశీలించి ట్యాబ్ ద్వారా ఫోటోలు తీసుకున్నారు.బ్యారేజీ సమస్యలు, పలు అంశాలపై ఈఈ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యారేజ్‌పైన పియర్స్‌ను పరిశీలించి,ఇసుక మేటలను చూశారు. ఇదిలా ఉండగా, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఏ) అధికారుల బృందం ఈ వారంలోనే రాష్ట్ర పర్యటనకు వచ్చే అవకాశం ఉంది. ఇందులో సెంట్రల్ సాయిల్ అండ్ మెటల్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన శాస్త్రవేత్తలతో పాటు మరికొందరు ఉన్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో పాటు పియర్స్‌కి బీటలు వారగా అన్నారం. సుందిళ్ల బ్యారేజీలు సీపేజీ సమస్య ఎదుర్కొంటున్నాయి.

అన్నారం బ్యారేజీలో నీటిని ఖాళీ చేసిన తర్వాత ఒకచోట సీపేజీ గుర్తించగా సుందిళ్ల బ్యారేజీలోనూ గుర్తించి కెమికల్ గ్రౌటింగ్ చేశారు. శాశ్వత చర్యలు చేపట్టేందుకు డిజైన్‌లో లోపం ఉందా? డిజైన్ ప్రకారమే నిర్మాణం జరిగిందా? లేదా నాణ్యత లోపించిందా? ఇసుక ఎక్కువగా మేట వేస్తున్నందున ప్రవాహంలో మార్పు వచ్చి సమస్య ఏర్పడిందా? అనే అంశాలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంది. ఇందుకోసం త్వరలోనే నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్‌జైన్ నేతృత్వంలోని కమిటీ పర్యటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మేడిగడ్డతో పాటు సీపేజీ సమస్యనుమ ఎదుర్కొంటున్న అన్నారం,సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు,నిర్మాణాలను పరిశీలించి బ్యారేజీల భద్రతపై నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జామ ఈనెల 13న ఎన్‌డిఎస్ఏ ఛైర్మన్,కేంద్ర జల సంఘంమ ఛైర్మన్‌కు లేఖ రాశారు. మూడు డ్యాంల భద్రతపై ఎన్‌డిఎస్‌పి టీమ్ పర్యటించి ధృవీకరించాకే తదుపరి చర్యలు చేపడతామని సిఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్‌డిసిఎఏ అభిప్రాయాలు, సిపార్సులు కీలకం కానున్నాయి. మేడిగడ్డ బ్యారేజీలో రెండు బ్లాక్‌ల పరిధిలో విచారణ ఇప్పటికే పూర్తికాగా మరో బ్లాక్ పరిధిలో చేయిస్తున్నట్లు సమాచారం.

అన్నారం బ్యారేజీలో నీటిని పూర్తిగా ఖాళీ చేసినమ తర్వాత కొత్తగా 49వ వెంట్ వద్ద సీపేజీని గుర్తించారు. నీటిని పూర్తిగా తొలిగించిన తర్వాతే గుర్తిం చారు. లేకుంటే క్రమంగా ఇది పెద్దయ్యే వరకు నీటిలో కనిపించేది కాదని అధికార వర్గాలు తెలిపాయి. సుందిళ్లలోనూ లీకేజీలను అరికట్టేందుకు కెమికల్ గ్రౌటింగ్ చేశారు.

# నేడు ఇఎపి సెట్-2024 నోటిఫికేషన్ జారీ

## 26 నుంచి ఏప్రిల్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, మే 9 నుంచి 12 వరకు పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎం సెట్ పేరుతో నిర్వహిస్తూ వస్తున్న ప్రవేశ పరీక్షను కొత్త ఈఏపీ సెట్‌గా మార్చిన నేపథ్యంలో ఈఏపీ సెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(బుధవారం) జారీచేయనున్నారు. దరఖాస్తులను ఈనెల 26నుంచి ఆన్ లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు జేఎన్‌టీయూలో ఈఏపీ సెట్-2024 ఛైర్మన్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహరెడ్డి, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్ టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి విడుదల చేయ నున్నారు. ఉదయం 10గంటల నుంచి నోటిఫికేషన్ తెలం గాణ ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనుంది.ఈ నెల 26నుంచి ఆన్‌లైన్‌లో దరఖా స్తులను ఏప్రిల్ 6వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. సెట్‌కి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌తో నేడు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు.

# రైతుకు అండగా రేవంత్‌రెడ్డి సర్కార్

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** విత్తి నప్పటి నుండి పంట ఉత్పత్తులు చేతికి వచ్చి మార్కెటింగ్ చేసుకునేంత వరకూ రైతులకు రేవంతరెడ్డి సర్కార్ అండగా ఉంటుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఒకటి లేక రెండు పంటలను కొనుగోళ్లు చేసి, మిగిలిన ఉత్పత్తులకు గిట్టుబాటు కల్పించే విషయంలో గత కేసీఆర్ న ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు అన్ని పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు చేపట్టాలనే కృతనిశ్చయంతో ఉన్నామ న్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మిర్చి అమ్మకాల్లో రైతులకు ధర విషయంలో తేడాలు లేకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. అమ్మ కాలు ఎక్కువగా జరిగే మార్కెట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర, జోనల్ స్థాయి అధికారులను నియమించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.91 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు కాగా, ఇప్పటి వరకూ 94,395.08 టన్ను ల మిర్చి మార్కెట్‌కు రావడం జరిగిందని వెల్లడించారు. ఈ యాసం గిలో 2 లక్షల ఎకరాల్లో వేరుశెనగ సాగు కాగా, తద్వారా 1.92 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు.


Ministry of Micro, Small and Medium Enterprises
Government of India
Organised by IDEMI Mumbai Ministry of MSME Govt. of India
IDEMI
Government Certificate course on
**CYBER SECURITY & ETHICAL HACKING**
Duration 2 Days | Date-24,25 February 2024 | Timing -10.30 Am to 5 PM
Venue: CMR College of Engineering & Technology, Oxygen Park, near HP Petrol Bunk, Kandlakoya, Hyderabad.
Email id : training@idemi.org Web : www.idemi.org Ph.: (022) 2405 0301/2/3/4
Contents : Cyber crime & terrorism, Type of attacks, Goal of Security & computer Forensic, Social Media, Mobile Hacking, Cyber Hacking, Digital Forensic, Data Recovery.
Course fees-4500+18%GST in the name of IDEMI, (includes Lunch & Tea)
QR code for Registration and payment.
After successful completion, certificate will be issued
Contact-9948543392,7588036918,9403566219,9869087617
Documents required : 2 passport photos, Adhar card xerox, Education proof xerox



భారత ప్రభుత్వం
పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ
పరిశ్రమ యొక్క మరియు అంతర్గత వర్తకాభివృద్ధి విభాగం

పరిశ్రమ యొక్క అభివృద్ధి మరియు వ్యాపారం, కామర్స్ మరియు పరిశ్రమ మంత్రిత్వశాఖ విభాగం క్రింద ఒక అనుబంధ కార్యాలయ సాల్ట్ కమీషనర్ యొక్క సంస్థలో డిప్యూటేషన్ ప్రాతిపదికన (సంక్షిప్త-టెరమ్ కాంట్రాక్ట్‌తో సహా) బదిలీపై అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్ యొక్క రెండు (02) ఉద్యోగాలకు ప్రకటన
పరిశ్రమాభివృద్ధికి మరియు అంతర్గత వ్యాపార విభాగం (DPIIT)డిప్యూటేషన్ ప్రాతిపదికన (సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని) అర్హులైన అభ్యర్థులనుండి అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్ (ASCS) రెండు ఉద్యోగాలకు గ్రూప్ 'A' గెజిటెడ్ 15600-39100 పేస్కేల్‌లో (ప్రి రివైజ్‌డు) గ్రేడ్ పే రూ.6600/- లేదా పేలెవెల్-11 (7వ CPC) సాల్ట్ కమీషనర్ సంస్థ (SCO) అనుబంధ కార్యాలయంలోని విభాగం క్రింద ముంబై / జైపూర్ వద్ద పోస్టింగ్ నిమిత్తం దరఖాస్తులు కోరుతుంది.
అర్హతలు:- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ/ సెమి ప్రభుత్వ/ చట్టబద్ధమైన స్వతంత్ర క్రింది సంస్థల యొక్క అధికారులు వారి డిపార్టుమెంట్ యొక్క హెడ్ ద్వారా
(A) విద్య మరియు కావలసిన ఇతర అర్హతలు అభ్యర్థి ఈ క్రింది అర్హతలు కలిగివుండవలెను
I) గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ సంస్థ లేదా సమానం నుండి కెమికల్ ఇంజనీరింగ్/ టెక్నాలజీలో డిగ్రీ మరియు
II)కెమికల్ పరిశ్రమలో 5 సంవత్సరాల అనుభవం (సాల్ట్ పరిశ్రమ కలుపుకొని)
III)పాలనా సంబంధిత అనుభవం
అవసరమైనవి: కెమిస్ట్రీలో Ph.D. డిగ్రీ లేదా కెమికల్ ఇంజనీరింగ్/టెక్నాలజీ సంబంధితంగా EQ మాస్టర్స్ డిగ్రీ లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ సంస్థ లేదా దానికి సమానం.
గమనిక 1 : కమీషన్ నిర్ణయాధికారంపై అర్హతలకు మినహాయింపు ఉంటుంది.
గమనిక 2 : అభ్యర్థులు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారైతే అనుభవానికి చెందిన అర్హత(లు) కు కూడా కమీషన్ నిర్ణయంపై మినహాయింపు వుంటుంది/వుంటాయి.
(A) కులాల నుండి తగినంత సంఖ్యలో వారికి రిజర్వ్ అయిన ఉద్యోగాలకు అవసరమైనంతగా అనుభవం విషయమై ఎంపిక ఏ స్టేజిలో అయినా కమీషన్ అభిప్రాయపడితే అటువంటి మినహాయింపు ఉంటుంది.
(B) డిప్యూటేషన్‌పై బదిలీ నుండి గ్రేడ్ ( సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని) చేయవలసినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ/ సెమి ప్రభుత్వ/ చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థలు యొక్క అధికారులు
(A)(I) రెగ్యులర్ ప్రాతిపదికపై సాదృశ్యం గల ఉద్యోగాలు చేసేవారు లేదా
(II)15600-39100 (ప్రి - రివైజ్‌డు) గ్రేడ్ పే రూ.5400/- లేదా సమానమైన స్కేల్ లోని ఉద్యోగాలలో 5 సంవత్సరాల రెగ్యులర్ సర్వీస్‌తో లేదా
(III)8 సంవత్సరాల రెగ్యులర్ సర్వీస్‌తో ఉద్యోగాల స్కేల్ రూ. 9300-34800 (ప్రి రివైజ్‌డు) గ్రేడ్ పే రూ.5400 లేదా సమానం లేదా
(B)పైన పేర్కొన్న (A) ప్రకారం డైరెక్ట్‌గా నియమింపబడేవారికి నిర్దేశింపబడిన అర్హత మరియు అనుభవం కలిగి వున్నవారు డిప్యూటేషన్ పై బదిలీ కాలం డిప్యూటేషన్ పీరియడ్ కలిపి మరొక ఎక్స్-కేడర్ పోస్ట్‌లో ఇదే నియామకానికి వెంటనే ముందు చేసినవారు లేదా యితర ఏదైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ/ విభాగంలో సాధారణంగా 3 సంవత్సరాలు మించకూడదు.
(2)అర్హత ప్రమాణాలు, విద్యార్హతలకు సంబంధించిన వగైరాల పూర్తి వివరాలు మరియు బయోడేటా, కరిక్యులమ్ వైటే ప్రొఫార్మా (ఫార్మాట్ మాటలో) పైన పేర్కొన్న విధంగా 'publication-'Jobs' టాబ్ https//dpiit.gov.in పై మరియు http://www.saltcumindia.gov.in Dpiit యొక్క పూర్తి లింక్ వెబ్‌సైట్ (https://dpit.gov.in/Jobs.అసిస్టెంట్-సాల్ట్-కమీషనర్-సాల్ట్ 2 ఉద్యోగాలు నింపడానికి కమీషనర్స్ ఆర్గనైజేషన్ dpit minstry మరియు వర్డ్ ఫార్మాట్‌కు లింక్‌కు చెందిన బయోడేటా ఫారం ఈ విధంగా (https://dpit.gov.Jobs/ఫిల్లింగ్ పోస్ట్-అసిస్టెంట్-సాల్ట్-కమీషనర్-సాల్ట్-కమీషనర్-ఆర్గనైజేషన్-అండర్ dpit-minstry) క్రింద వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
(3) సక్రమంగా నింపబడిన దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్‌ల సపోర్ట్‌తో మరియు ఎన్వలప్ పైన ॥ అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్ ( ASC) ఉద్యోగానికి డిప్యూటేషన్ ప్రాతిపదిక యొక్క బదిలీ పై అని రాయవలెను. దరఖాస్తును ప్రోపర్ చానెల్ ద్వారా 'అండర్ సెక్రెటరీ, సాల్ట్ సెక్షన్, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రొమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, వాణిజ్య భవన్, ఈస్ట్ వింగ్, 1వ ఫ్లోర్,16-ఎ అక్బర్ రోడ్, న్యూఢిల్లీ-110011, ఇమెయిల్:- salt-section@gov.in
(4) దరఖాస్తులు స్వీకరణకు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో సర్క్యూలర్ ప్రచురింపబడిన తేదీ నుండి 60 రోజులు
(5) ఈ తాత్కాలిక ఖాళీ ఉద్యోగాల సంఖ్య పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.
CBC 05 201/11/00242324



Ministry of Social Justice & Empowerment
Government of India



దివ్యాంగ జనుల సాధికారత మోదీ ప్రభుత్వం యొక్క గ్యారెంటీ
శ్రీ నరేంద్ర మోదీ
గౌ॥ భారత ప్రధాని

రూ.100 కోట్లు పైగా విలువైన ప్రాజెక్ట్‌లకు శుభ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు

నూతన భవనాల ప్రారంభోత్సవాలు
- కాంపోజిట్ ప్రాంతీయ కేంద్రం దావణగిరి
- కాంపోజిట్ ప్రాంతీయ కేంద్రం గోరఖ్‌పూర్
- కాంపోజిట్ ప్రాంతీయ కేంద్రం రాజ్‌నంద్‌గావ్
- సిఆర్‌సి, పాట్నా మరియు గౌహతి యొక్క వసతి గృహాలకు కొత్త భవనాలు
- SVNIRTAR కటక్ వృత్తి విద్యా శిక్షణా కేంద్రానికి కొత్త భవనం

శంకుస్థాపన సందర్భం
- సికింద్రాబాద్ NIEPID యొక్క హైడ్రోథెరపీ యూనిట్

డా. వీరేంద్ర కుమార్
గౌరవనీయ మంత్రివర్యులు -సామాజిక న్యాయం మరియు సాధికారత
(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

తేదీ: 21వ ఫిబ్రవరి 2024
సమయం: మ.01:00గం.

సేవలు మరియు ముఖ్యాంశాలు
- PWDలకు చికిత్స, విద్య, నైపుణ్య శిక్షణ, ఉచిత కోచింగ్, పునరావాస సేవలు, త్వరితంగా రోగ నిర్ధార నివారణా చర్యలు మరియు సహాయ పరికరాలతో ఒకే నిలుపుదల పరిష్కార చర్యలు
- NDFDC వగైరాల ద్వారా PWD లకు ప్రొస్తెటిక్స్ & ఆర్తోటిక్స్‌కు సహాయం, ఫిజియో థెరపీ, మాట మరియు వినికిడి వైద్య చికిత్సలు, ప్రత్యేక విద్య, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, UDID రిజిస్ట్రేషన్, నియామయ రిజిస్ట్రేషన్, ఋణసౌకర్యాలు
- సంక్షిప్త, దీర్ఘకాలపరిమితి కోర్సు ప్రోగ్రాంల ద్వారా వృత్తిదారుల అభివృద్ధి
- వివిధ ప్రభుత్వ పథకాలకు ప్రచారం మరియు అవగాహన పెంపుదల
- మల్టీపుల్ మరియు లోకోమోటార్ వైకల్యాలకు చికిత్సతో క్లైంట్‌లకు హైడ్రోథెరపీ యూనిట్ సహాయం అందిస్తుంది
- స్వతంత్రంగా జీవించడానికి PWDలకు కటక్ వృత్తి శిక్షణా కేంద్రం నైపుణ్య శిక్షణ సమకూరుస్తుంది
- వివిధ విద్యా సంబంధిత కోర్స్‌ల విద్యార్థులు సౌకర్యవంతంగా వుండడానికి వసతి గృహాల వివిధ CRC క్యాంపస్‌లు భవనాలు పూర్తిగా అందుబాటులో ఉంటాయి

YouTube @DEPwDAccessibleIndiaCampaign @socialpwds X @socialpwds @DoEPWD depwd.gov.in
cbc 38117/13/0065/2324

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కదుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు.తెలుగు ప్రజలప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు, మరోకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించింది. ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వంమూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది.ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శల వెనుక తెలుగుభాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతితెలుగువారు సంతోషించదగ్గ పరిణామం.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తేప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ భాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉండేది.కానీ 2011నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య6.93శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠీభాష దక్కించుకున్నది. 2001లో 6.99శాతంతో ఉన్న మరాఠీ భాష 2011 నాటికి 7.09శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది.ఇక ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమో ననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవచ్చు.అన్యభాషలను ద్వేషించమనిచెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిదికాదు.మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం.తెలుగురాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగుమాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంచిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లం వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారేతప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగాభావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధి కార సంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండురాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేయని అధికారులపై చర్యలుతీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్రఉంది.క్రీ.పూ.నాటికి తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి.క్రీ.పూ 200సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజుఎరికల్ ముతురాజ్ ధనుంజేయుడు చెక్కించడాన్ని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహనరాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథాసప్తశదిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. ఏకోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకు పైగా చరిత్రఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అప్ఘాన్ లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది.ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించినఅనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు.అలాని ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల్లో కూడా ఎంతోఘనంగా జరుపుకుంటున్నాం. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడంలేదు. అటు అభివృద్ధి పైన,ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావంపడుతుందంటే ఆశ్చర్యం కలగక తప్పదు. పోలీసు స్టేషన్‌ల్లో నమోదు అవుతున్నకేసులు, న్యాయస్థానంలో వాదన ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాకఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషువాడడంవల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధి తో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.సదస్సులు,ప్రపంచ మహాసభలు అంటూ పెద్దఎత్తున కార్యక్రమాలుచేయడమేకాదు త్రికరణ శుద్ధిగా తెలుగు అమలుకు పాలకులు కృషి చేయాలి.

# బీటలు వారుతున్న మాతృభాషా సౌధాలు

**ఆంగ్లభాషావ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్న మాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.**



సుంకవల్లి సత్తిరాజు

నాగరికత లేని మానవ ప్రపంచ అస్థిత్వాన్ని, మానవ సంబంధాలకు దూరమైన జీవితాలను, భాషలు లేనిప్రపంచాన్ని ఊహించలేం. వర్ణించలేం. వ్యక్తుల, వ్యవస్థల, దేశాల మధ్య వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడంలో 'భాష' ప్రధాన పాత్ర వహిస్తున్న మాట కాదనలేని సత్యం. గతంలో ప్రస్తుతం జీవిస్తున్న మనం లేము. అయినప్పటికీ గతం మనకు తెలియకుండా పోలేదు. దానికి కారణం గతానికి సంబంధించిన జ్ఞాపకాలను చరిత్ర పుస్తకాల్లో పదిలంగా భద్రపరచుకోవడమే. శతాబ్దాల ప్రపంచ జీవనప్రస్థానంలో చోటు చేసుకున్న అనేక పరిణామాలను,మానవ ప్రపంచం రాతియుగం నుండి ఆధునిక యుగంవరకు సాగించిన సుదీర్ఘ పయనంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి తరతరాలకు అందించడంలో తోడ్పాటునందించిన భాషల విలువను విస్మరించలేం.భాషల వలనే చరిత్రను గ్రంథస్థం చేసి తరతరాల వారసత్వ సంపదను సుస్థిరం చేయగలిగాం. భాషలు లేని కాలంలో అభివృద్ధి జరగలేదు. ఏ భాషలైతే మూగసైగల నుండి ఆధునిక నాగరికత వైపు మనిషిని పయనింప చేసాయో, ఆ భాషలన్నీ క్రమక్రమంగా అంతర్ధానమైపోతున్నాయి. చరిత్ర గర్భంలో కలిసిపోతున్నాయి. వేలాది భాషలు అంతరించిపోయి,వేళ్ల సంఖ్యలో లెక్కించే విధంగా పరిమిత సంఖ్యకు కుదించబడుతున్నాయి. భవిషత్తులో కేవలం ఆంగ్ల భాష మాత్రమే ఏకైక ప్రపంచ భాషగా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సంకేతాలు, సాంకేతిక భాషలే ప్రపంచాన్ని శాసించే రోజులు ఏర్పడుతున్నాయి.ఈ నేపథ్యంలోప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి వారి మాతృభాషలను పరిరక్షించుకోవడం,ఆయా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగాభావిస్తున్న మాతృభాషల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల ప్రజల మాతృభాషల్లోనే వారి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలి. 'హస్తినకు రాజైనా అమ్మకు బిడ్డే' అన్నట్టుగా ప్రపంచంలో ఎన్ని భాషలున్నా, ఎవరెన్ని భాషలు నేర్చుకున్నా, ఎంతగా ఆంగ్ల భాషా ప్రావీణ్యమున్నా ప్రతీ ఒక్కరూ వారి మాతృభాషతో ఒక విడదీయరాని అనిర్వచనీయమైన ఆత్మీయబంధాన్ని కలిగి ఉండడం సహజం. మాతృభాషల పట్ల మమకారం ప్రదర్శించడం కూడా సమంజసం, సముచితంగానే భావించాలి. ప్రపంచంలోను, భారతదేశంలోను తమ తమ భాషల మనుగడ కోసం తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి.అయినప్పటికీ కొన్నిభాషల పట్ల వివక్షత కొనసాగడం, బలవంతంగా ప్రజలపై రుద్దే కార్యక్రమాలు కొనసాగడం భావ్యం కాదు.ప్రపంచంలో సుమారు 7వేల భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. స్పెయిన్‌లో ఏడు అధికార భాషలున్నాయి. పాపువా న్యూగినియాలో 800 భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. ఆంగ్లా భాష మాట్లాడే వారి సంఖ్య సుమారు 1452 మిలియన్లు, చైనీస్(మాండరిన్)లో 1118 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడతారు.పాపువా న్యూగినియా అత్యధికభాషలు గలదేశంగా పిలవబడుతున్నది. ఇంగ్లీష్, చైనీస్ మాండరిన్, హిందీ, స్పానిష్ ఫ్రెంచ్ వంటి భాషలను ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిదికోట్లకు పైగా ప్రజలు మాట్లాడు భాషగాప్రపంచంలో 16వ స్థానంలో ఉన్నట్టుగా తాజానివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో అధికార భాషగా ఉన్న హిందీని సుమారు 60కోట్ల మంది ప్రజలు మాట్లాడతారు. హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలోఉంది.ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో మరాఠా 15వ స్థానంలోను, తమిళం 18వ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోను ఉంది. ప్రపంచలో వేలాది భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మందికేవలం 23 భాషలను మాత్రమే మాట్లాడతారు. కేవలం 40 భాషలను మాత్రమే ఎక్కువ మంది ప్రజలు మాట్లతారు. 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలున్న




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

భారతదేశంలో అత్యధికులు హిందీ మాట్లాడతారు.బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడ భాషలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 780భాషలు ఉన్నాయని, పావునా న్యూగినియా తర్వాత భారతదేశంలోనే అత్యధిక భాషలున్నాయని తెలుస్తున్నది. భారతదేశం 22 అధికార భాషలున్నాయి. భారతదేశంలో 41శాతం పైగా హిందీ మాట్లాడే ప్రజలున్నారు. భారతదేశంలో సుమారు 121 భాషలు,19 వేలకు పైగా మాండలికాలు ఉన్నట్టు అంచనా. అందుకే భారత దేశాన్ని బహుభాషా సంపద దేశంగా పిలుస్తారు.భావ వ్యక్తీకరణకు సులువైన మార్గం'భాష'.వివిధదేశాల్లోని విభిన్నమైన సంస్కృతులను, జీవన విధానాలను,ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియచెప్పడానికి 'భాష' ఒక వారధి లాంటిది. భాషల వలన గ్రంథసౌలభ్యం ఏర్పడింది. వివిధ దేశాలకు సంబంధించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక అంశాలను గ్రంథస్తం చేయడంలో భాష అత్యంత కీలకపాత్ర వహిస్తున్నది. ఒక్కోదేశంలో ఒక్కోభాష వ్యాప్తిలో ఉండడం, భారత దేశం వంటి కొన్ని దేశాల్లోనూ బహుభాషలు వాడుకలో ఉండడం విదితమే. అందరూ అన్ని భాషలు నేర్చుకోవడం, సాధ్యం కాదు. అన్ని భాషలను అవగతం చేసుకోవడం కష్టసాధ్యం. అందుకే ప్రపంచ ప్రజలందరికీ అనుసంధాన కర్తగా ఏదోఒక భాష ఉండాలని ఆలోచన ఏర్పడిన కారణంగా, అప్పటికి చాలా మంది ఆంగ్ల భాషను అభ్యసిస్తూ, ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ భాషగా ఆంగ్ల భాషను ప్రకటించడం జరిగింది.ఆంగ్ల భాషాధిక్యతను వ్యాప్తిచేయడంలో ఆంగ్లేయుల స్వార్థచింతన, కుటిల ప్రయత్నాలు కారణమున్న వాదన తోసి పుచ్చలేం. మెకాలే విద్యా విధానం భారతదేశంలో ఆంగ్ల భాషా విస్తరణకు తోడ్పడింది.ఆంగ్లభాషా వ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నమాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి.పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక,సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.తమఅస్థిత్వాన్ని, భాషను పరిరక్షించుకోవడానికి జరిగిన ప్రయత్నమే'బంగ్లాదేశ్ భాషోద్యమం' తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణిపౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లా ప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపం దాల్చింది. తత్ఫలితంగానే బంగ్లాదేశ్ పాక్ నుండి విడిపోవడానికి కారణమైనది. 1952 వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) సాగించిన మహోద్ధృతమైన భాషా పోరాటం రక్తపాతానికి దారి తీసింది. పాక్ పాలకుల భాషా వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన భాషోద్యమం ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను చాటిచెప్పింది. ఆలస్యంగానైనా ఐక్యరాజ్య సమితి మాతృభాషల అస్థిత్వాన్ని గుర్తించింది. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింప చేయాలి. అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్ఠాపన కోసం యునెస్కో ప్రతీ ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది.తెలుగునాట జీవిస్తున్న మనం తెలుగు భాషా పునాదులు కదిలిపోకుండా చూడాలి.మాతృభాష మనసులోనుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పనికొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ,మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాష మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాషకు తెగులు పుట్టించడం భావ దారిద్ర్యం నుండి మొలకెత్తిన ఆలోచన తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం దివికి దర్పణం. కావ్య,చిత్ర,శిల్ప కళా సౌందర్యంలో తెలుగు భాష వికసిస్తుంది. సాహితీ వనంలో తెలుగు భాషా పరిమళం గుబాళిస్తుంది. తెలుగు మాటలు ముత్యాల సరాలు,తెలుగుఅక్షరాలు,తెలుగు నాలుకలకు పవిత్రమైన బీజాక్షరాలు,మాటలు కావవి కోటి వీణల సుస్వరాల సమాహారాలు. తెలుగు భాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి.ఇదే సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశవ్యాప్తంగాను అనేక మంది ప్రజలు మాట్లాడుతున్న భాషలను కాపాడుకోవాలి. మాతృభాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయంగా విశేష కృషి జరగాలి. ●

> మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.
>
> జేన్ పోర్టర్



> మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.
>
> లియో టాల్‌స్టాయ్



# ప్రజావాక్కు



## త్వరగా ఏర్పాటు చేయాలి

**శాసనసభ** ఎన్నికలకుముందు తెలంగాణరాష్ట్రంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి ఇప్పటికీ నాలుగు నెలలు దాటినా ఇంత వరకు క్షేత్రస్థాయిలో పనులు మొదలు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయితే పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. అలాగే మంచి మద్దతు ధర రైతులకి లభించడంతోపాటు పసుపు ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ ఉత్పత్తులపై పరిజ్ఞానం పెంచడంతోపాటుకొత్తపరిశోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యేక పసుపు బోర్డు ఉండాలని కొన్ని సంవత్సరాల నుంచి కర్షకులు ధర్నాలు చేస్తూ వచ్చారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## పంచ సూత్రాల ఫార్ములా

**భారత్‌కు** ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా చాలా పేరు ప్రఖ్యాతి సంపాదించింది. అది క్వాడ్ రూపంలో కావొచ్చు. ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమి ద్వారా కానీ అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా కావొచ్చు. ఒక రకంగా వీటి కర్మ క్రియగా భారత్‌నిలుస్తుంది.అంతేకాదు పారిస్‌లో వాతావరణ ఒప్పందానికి కట్టుబడి వాతావరణ పరిరక్షణ కోసం పంచసూత్రాల ఫార్ములా చేపట్టింది. ఆ మాటకు కట్టుబడి ఒక కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అంది వ్వాలి అని లక్ష్యంగా పెట్టుకుంది.

-భారత అవినాష్, జనగామ

## బతుకమ్మ పేరు పెట్టాలి

**రాష్ట్రంలో** కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుంది.ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం. 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనం లోనిబాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.గతప్రభుత్వం ఈ కాలేజీనితొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది. ఈ భవనానికి బతుకమ్మ పేరు పెట్టాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## సిరిధాన్యాలకు మద్దతేది?

**దేశంలో** జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25శాతం భారతీయులు మధుమేహం,బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు.పాతికశాతం భారతీయులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలను తగినంత పెంచడం.గత సంవత్సరం చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ పూజలలో వీటి వినియోగంపై ఆశించిన గుణాత్మక మార్పు రాలేదు. ప్రభుత్వంవైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో అభిలషణీయమార్పులు తీసుకురావడానికి తగినప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## పథకం అమలులో విఫలం

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ వైఎస్సార్ జలకళ. ఈ పథకం అమల్లో ఈ ప్రభుత్వంఎంతో దారుణంగా విఫలమైంది. రాష్ట్ర రైతాంగం ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతోటి వైఎస్సార్ జలకళలో బోర్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 233149 మంది పైచిలుక రైతులు ప్రాథమికంగా అభ్యర్థన పెట్టుకోగా వాటిని గ్రామ విఆర్‌ఓ స్థాయిలోనే సుమారు నలభైవేల అభ్యర్థులను తిరస్కరించారు.అనగా సుమారు 20శాతానికి ప్రాథమిక స్థాయిలోనే కుదించారు. రాష్ట్రప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో రైతుల పొలాల్లో బోర్ల కోసం ఈ పథకానికి గరిష్టంగా ఖర్చుపెట్టింది సుమారు 66 కోట్ల రూపాయలు మాత్రమే.

–డి. మహేశ్వర్ రెడ్డి, తూర్పు ఎర్రబల్లి

## ప్రాణాలు కాపాడుకోవాలి

**భారత్‌లో** హృదయ సంబంధిత, శ్వాసకోశ వ్యాధుల తరువాత అత్యధికులు కేన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి లక్షణాలు బయటపడగానే నిర్లక్ష్యం చేయక పరీక్షలు చేయించుకోవడంద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు. వాధ్యుల విషయంలోనిర్లక్ష్యం తగదు. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది.

-మా.శ్రీ రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పథకాలు కాదు,పన్నుల భారం తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన రాజకీయ పార్టీలు రాబోవు ఎన్నికల కోసం ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. కాని, విద్యావంతులు, ఆలోచనాపరులైన ప్రజలు మొదట ప్రభుత్వ నేతల పనితీరు, ప్రభుత్వ లోటుపాట్లను దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారు గాని, అవినీతి, అక్రమాలను సహించరు. ఈ సైలెంట్ ఓటర్ల ఓట్లు ప్రభావం కూడా ఎక్కువే. ఉదా తాజాగా తెలంగాణా, కర్ణాటక ఎన్నికలు. అవసరమైన వరకే సంక్షేమ పథకాలు, నిరాడంబర పాలన, కేంద్ర రాజకీయాలతో సంబంధం లేకుండా 20 సంవత్సరాలపైగా పరిపాలన సాగిస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వంటి వారి విజయాలు కూడా తెలిసిందే. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాకర్షక పథకాలతో అడ్డగోలు పన్నుపోట్లు, అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. అసలు ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం (ఛార్జీలభారం తగ్గిస్తే అందరికీ ప్రయోజనమే గాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్, పొల్యూషన్, చమురు దిగుమతి వంటి సమస్యలు కూడా తగ్గుతాయి) వంటి పథకాలను ఏ ప్రజలు డిమాండ్ చేశారు? ఎన్నిక పథకాలు ప్రవేశపెట్టినా, ఆ భారం మళ్లీ పన్నుల రూపంలో




ప్రజలపై పడేదేగానీ ఈ నాయకుల సొంత సొమ్ముకాదు. వీటి వలన కొందరు అనుచిత లబ్ధిపొందుతుంటే, పన్నులభారం, జీవన వ్యయం మాత్రం అందరికి పెరుగుతూ ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల స్థితి దిగజారుతుంది. పరిపాలన గాడి తప్పుతూ సమాజం నేరమయమైపోతుంది. కనుక ప్రజలు పట్టించుకోని, మేనిఫెస్టోల్లో ఎన్ని పథకాలను ప్రకటించినా, అవసరమైన సంక్షేమ పథకాలను మాత్రం ఎటువంటి ఆసరా లేని పేదలకి మాత్రమే అందించడం, పన్నుల భారం తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, సుపరిపాలన వంటి వాటికే మొదటి ప్రాధాన్యతనిస్తే వారుహర్షిస్తారు. ఇక సమాజంలో నేరాలు, వాహన ప్రమాదాలు, ముఖ్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాల పెరుగుదలకు కారణమవుతున్నసారా నియంత్రణకి కేరళ, బీహార్ రాష్ట్రాల్లో వలె మద్యపాన నిషేధం కూడా కచ్చితంగా అమలుచేస్తామని హామీఇస్తే అత్యధిక ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు సమర్థిస్తారు. మన నాయకులు తరతరాలకు సరిపోయే కోట్లరూపాయలు కూడబెట్టినా జల్సాగా తిరగనిస్తే పాడవుతారని తమ పిల్లలను, క్రమశిక్షణకోసం విదేశాల్లో సైతం చదివిస్తారు కదా! అలానే ఇకనైనా పిల్లల వంటి అమాయక ప్రజలనికూడా బాధ్యతగల పౌరులుగా, చైతన్యవంతులుగా మార్చడానికి మన నేతలు కృషి చేయాలి. ●

# ఆచరణ దిశగా బాల్య వివాహాల నిర్మూలన!

భువన్ రిభు

బాల్య వివాహం అనేది బాల్యఅత్యాచారం.ఈ నేరాన్ని కేవలం సామాజిక అన్యాయంగా కప్పిపుచ్చడానికి ఎటువంటి సభ్యోక్తి లేదు. బాల్యవివాహాల సమస్యపై దేశం మొత్తం పేలవంగా వ్యవహరిస్తుండగా, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్యవధువుల్లో ఒకరు భారతదేశంలో నివసిస్తున్నారు.బాల్య వివాహాలలో భారతీయ రాష్ట్రాలమధ్య కూడా భారీ అసమానతలున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019–21 ప్రకారం బాల్య వివాహాల జాతీయ సగటు 23.3 శాతం కాగా, కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాలు అతిఎక్కువ 29.3శాతంగా ఉన్నాయి. సామాజింగా ఆమోదయోగ్యమైన ఆచారాలు, పరిమిత విద్యావకాశాలు, వరకట్నం, యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఇంటి నుండి పారిపోతారనే తల్లిదండ్రుల భయాలు, యుక్త వయసులో ఉన్న బాలికల అభద్రతా భావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి సవాళ్లు బాల్య వివాహాలను అనుమతించడమే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి.అయితే బాల్య వివాహాల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు చాలాఅభినందనీయం.ఈ యేడాది అక్టోబరు 16న ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏకీకృతమై, విభిన్న విధానాలతో వ్యూహాన్ని రూపొందించాయి. తద్వారా పిల్లలను చదివించాలని విద్యాశాఖ చూస్తుంటే ప్రతి గ్రామ పంచాయతీలో తల్లిదండ్రులు ప్రతిజ్ఞలతో అవగాహన కల్పించే బాధ్యతని పంచాయతీరాజ్ శాఖ నిర్వర్తించింది. ఒక మార్గదర్శక చర్యలో పోలీసు, డిపార్ట్‌మెంట్ కూడా ఈ ప్రచారంలో భాగమై, ప్రతిజ్ఞ చేసి, ప్రపంచానికి దిశా నిర్దేశకంగా ఒక మార్గదర్శిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ కూడా ప్రతిజ్ఞలు లాంటిచర్యలు తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకోవడంలో ప్రభుత్వ సంస్థ, పర్యవేక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకున్న సమిష్టి చర్యను మరింత ఉధృతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో,పిల్లల భాగస్వామ్యం, అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజంలో న్యాయపరమైన ప్రతిఘటన, బాధ్యతాయుతమైన ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పర్యవేక్షక ఏజెన్సీల పనితీరు, ఈ సూచికలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నమూనాలో మంచి నిర్మాణ పటిష్టతను సూచిస్తాయి.ఈ అంశాలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్కలంగా రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం అనేది ఈ దిశలో ముందడుగుగా చెప్పొచ్చు. ఈ సమ్మిళిత విధానం వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్, టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ అనే పుస్తకంలో



సూచించిన పికెట్ వ్యూహానికి చాలా పోలికలున్నాయి.బాల్య వివాహాలను నిరోధించే ప్రక్రియను అనేక రెట్లు వేగవంతం చేసే పికెట్ వ్యూహం అవసరం. బాల్యవివాహాలను అరికట్టడంలో విద్యను కీలకసాధనంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం,షాదీ తోఫా పథకం ద్వారా 141.60కోట్ల రూపాయల గణనీయమైన కేటాయింపుతో, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇతర బలహీనవర్గాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. విశేషమేమిటంటే ఈపథకాలకు అర్హత సాధించేందుకు బాలికలు కనీసం 10వ తరగతి పూర్తిచేసి ఉండాలనే నిబంధన కేంద్రీకృతవిధానాన్ని నిర్ధారిస్తుంది. మరో ఎత్తుగడగా, బాల్యవివాహాలకు పాల్పడుతున్న కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. అలాంటి వివాహాలు జరిపించిన వారు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలనుండి ప్రయోజనం పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు, తద్వారా బాల్యవివాహాల నేరానికి వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కఠినమైన చట్టాన్ని అమలు చేయకపోవడం అనేది బాల్య వివాహాల నిలకడకు మూల కారణాలలో ఒకటి.బాల్యవివాహ నిర్మూలనలో తిప్పికొట్టడానికి కఠినమైన చట్టాన్ని అమలు చేయడం, నేరస్తులపై విచారణ చేయడం, కీలకమైన నిరోధక యంత్రాలు. లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో) 2012, మహిళల బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ఉద్దేశించిన మోడల్ స్టేషన్‌లు దిశా పోలీసు స్టేషన్‌లు ఈ దిశలో చాలా ముఖ్యమైన అడుగు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గత రెండునెలల్లో దిశ పోలీసులు34 బాల్య వివాహాలను అడ్డుకున్నారు.ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నఏమిటంటే, బాల్యవివాహం నేరం అని దానిలో ఎవరైనా పాల్గొంటే విచారణ చేయవలసిఉంటుంది.రాష్ట్రవ్యాప్త డ్రైవ్‌లుండాలి అనే స్పష్టమైన సందేశం ఇవ్వడం లేకుంటే అవగాహన ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. రెండవది, ప్రవర్తన మార్పును నిర్ధారించడానికి ఈ కారణంలో అన్నిమతాలకు చెందిన మతపెద్దలను, అన్ని మతాల వారిని చేర్చుకోవడం తక్షణ అవసరం. ఈ రెండు అంశాలు, రాష్ట్రంలో ఇప్పటికే జరుగుతున్న పనితో కలిపి, రాష్ట్రంలో బాల్య వివాహాలను తొలగించడానికి మరింత పదును పెట్టే బడ్జెట్‌కార్యాచరణ ప్రణాళిక అవసరం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురగోతిని సాధించింది. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు. పోరాటం ప్రశంసల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుంది.ఇది అన్నిస్థాయిలు,వర్గాలలో చురుకైన భాగస్వామ్యం, సమిష్టి నిర్ణయం తీసుకోవడానికి పిలుపునిస్తుంది. ఈ చర్య ప్రతిధ్వనించేలా మనమంతా ముక్తకంఠంతో పిలుపునిద్దాం. కఠినమైన చట్టాలు, వాటి సుస్థిరమైన అమలు కోసం న్యాయపూరిత చర్యతో మనం ఏకం చేద్దాం. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా కాకుండా నేరంగా గుర్తించాలని ప్రకటించుదాం. విద్య, ఆర్థిక సహాయం ద్వారా యువతులకు సాధికారత కల్పించే సహాయ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరుదాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ పోరాటం మాత్రమే కాదు. ఇది యావత్ భారతావని కలిసి పోరాడేందుకు పిలుపు. అచెంచలమైన సంకల్పంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడండి. ●

# చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే!



**● సుప్రీం కోర్టు సంచలన తీర్పు ● మేయర్ ఎన్నికలో అక్రమాలపై సుదీర్ఘ విచారణ ● రిటర్నింగ్ అధికారిపై ఆగ్రహం ● బిజెపికి షాక్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నిక చెల్లదని తీర్పులో పేర్కొంది. రిటర్నింగ్ అధికారి ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని తెలుస్తోందని తీవ్రంగా పేర్కొంది. రిటర్నింగ్ అధికారి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడంపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉండగా తాజాగా తీర్పులో అసలైన విజేతను ప్రకటించి సస్పెన్స్‌కు తెరవేసింది. ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ మేయర్‌గా ఎన్నికైనట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ సందర్భంగా సంచలనాత్మక తీర్పునిస్తూ ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించింది. సదరు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని పేర్కొంది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహారం సరిగా లేదని తప్పుపట్టింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగిన సంఖ్యా బలం అయిన 16 లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్యంగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మెజార్టీకి అవసరమైన కౌన్సిలర్ల బలం 20 ఉన్నప్పటికీ ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఎన్నికల అధికారి బ్యాలెట్ పేపర్లపై పెన్నుతో రాసి వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపణలుచేశాయి. ఈ నేపథ్యంలో ఆప్ సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తాజా తీర్పును వెల్లడించింది. విచారణ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తులను పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. ఈ బ్యాలెట్ పత్రాలను చూపి మసీహ్‌ను పలు ప్రశ్నలు వేసింది. ఎక్కడ పాడయిపోయాయో చెప్పాలనికోరింది. ఈ సందర్భంగా సిజెఐ మాట్లాడుతూ అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఆ అధికారి గీత గీశారు. అంటూ ఆయా పేపర్లను కోర్టులోని రెండు పక్షాలకు చెందిన న్యాయవాదులకు చూపారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వీడియో ఫుటేజీని వీక్షించారు. మసీహ్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిజెఐ లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేసి మరీ చూశారు. ఈసందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం అవసరం లేదు. అంతా వేస్తే సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం అంటూ చమత్కరించారు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ చెలరేగిన చండీగఢ్ మేయర్ ఉదంతం ముగిసింది. రిటర్నింగ్ అధికారి చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై ఎక్స్ మార్కు పెట్టిన ఓట్లను చెల్లనివిగా పరిగణించడాన్ని తప్పుపట్టింది. ఆ ఓట్లను కూడా కలిపి లెక్కించి విజేతను ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసింది.



## మరాఠా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం!

**ముంబై, ఫిబ్రవరి 20:** మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమెదం తెలిపింది. మరాఠా సామాజిక వర్గానికి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీలో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించే బిల్లు-2024 అమలులోకి వస్తే.. దశాబ్దం తర్వాత సమీక్షించబడుతుంది.దీనికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే ప్రభుత్వానికిఅందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక,ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామజిక వర్గానికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే. ప్రభుత్వానికి అందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి సమచారాన్ని ఆ నివేదికలో పొందుపరిచింది.

మహారాష్ట్రం మొత్తం జనా భాలో సుమారు 28 శాతం మరాఠాలు ఉన్నా రని సీఎం ఎక్‌నాథ్ షిండే పేర్కొన్నారు. 'సుమారు 2.5 కోట్ల మంది మరాఠాలపై సర్వే జరిపించాం. మరాఠా రిజర్వేషన్ బిల్లు కోసమే నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశాం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును చట్టప్రకారం మరాఠా రిజర్వేషన్ కల్పిస్తాం' అని సీఎం ఎకనాథ్ షిండే స్పష్టం చేశారు.



## బెంగాల్ ప్రభుత్వానికి చుక్కెదురు..

### 'సందేశ్‌ఖాలీ'లో సువేందు పర్యటనకు కోర్టు ఓకే

**కోల్‌కతా, ఫిబ్రవరి 20:** 'సందేశ్‌ఖాలీ' వ్యవహారం పశ్చిమ బెంగాల్‌ను రాజకీయంగా కుదిపేస్తోంది. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు విపక్ష బిజెపి నేత సువేందు అధికారికి మంగళవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ మద్దతు దారులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బిజెపి ఆరోపించిన సంగతి విదితమే. దాంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ పర్యటించేందుకు వెళ్తున్న రాజకీయ నేతలను పోలీసులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అక్కడకు వెళ్లేందుకు సువేందు అధికారి కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. కానీ మంగళవారం ఉదయం ఆయనతో పాటు, సిపిఎం నాయకురాలు బృందాకారత్‌కు ధమఖాలీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాంతో మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంట పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు లేకుండా ఘటనా ప్రాంతానికి వెళ్లొచ్చంటూ తాజాగా పర్మిషన్ లభించింది. సువేందుతో పాటు బిజెపి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులుగా సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులఅంశం పశ్చిమబెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు ఇక్కడి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఫిర్యాదులు చేయగా పోలీసు యంత్రాంగం కూడా టిఎంసి నేతకే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోయారు. ఇడి అధికారులపై దాడి కేసులో నిందితుడైన షేక్ షాజహాన్ ఇప్పటికే పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం సందేశ్‌ఖాలీ కేసును కోల్‌కతా హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారిస్తోంది.

### నకిలీ పత్రాలు సృష్టించిన నలుగురు

## బంగ్లాదేశీయుల అరెస్టు

### జైలుకు పంపించిన పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన వారినివిచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్‌ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి..

## జయలలిత ఆభరణాలు తీసుకెళ్లండి: బెంగళూరు కోర్టు

**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల్లో భాగమైన బంగారు, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని సివిల్ అండ్ సెషన్స్ కోర్టు తేదీలను నిర్ణయించింది. మార్చి 6,7 తేదీల్లో వచ్చి బంగారు, వజ్రాభరణాలను తీసుకెళ్లాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని తీసుకెళ్లడానికి 6 ట్రంకు పెట్టెలతో రావాలని సూచించింది. ఆ రెండు రోజుల్లో ఇతర కేసులను వాదించకూడదని కోర్టు నిర్ణయించింది. బంగారు ఆభరణాలను తీసుకెళ్లడానికి తాము ఒక అధికారిని నియమించామని, తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిసి ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆరు పెద్ద ట్రంకు పెట్టెలతో పాటు అవసరమైన సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్‌తోరావాలని చెప్పారు. ఆ రోజుల్లో భద్రతకు స్థానిక పోలీసులను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయలలిత నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. వీటిలో 468 రకాల బంగారు, వజ్రాభరణాలు, 700 కిలోల వెండి వస్తువులు, 740 ఖరీదైన చెప్పులు, 11,344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టివి సెట్లు, 4 సిడి ప్లేయర్లు, ఒక విడియో కెమెరా, 24 టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్లు, 1,040 విడియోక్యాసెట్లు, 3 ఐరన్ లాకర్లు, రూ.1,93,202 నగదు ఉన్నాయి. జయలలితకు అక్రమాస్తుల కేసులో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్‌బిఐ లేదా ఎస్‌బిఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలిపింది. అయితే ఇంతలోనే జయ మరణించారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. మరోవైపు ఈ కేసు విచారణ కోసం కర్ణాటక ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించిన రూ.5 కోట్ల డిడిని కర్ణాటక ప్రభుత్వానికి తమిళనాడు ప్రభుత్వం ఇంతకు ముందే అందించదని అయితే ఆ మొత్తం ఇంకా కర్ణాటక ఖాజానాలో జమ కాలేదని చెప్పారు.



## అంతఃపుర కుట్ర..అధ్యక్షుడి హత్యలో భార్య హస్తం!



**హైతీ, ఫిబ్రవరి 20:** కరేబియన్ దేశం హైతీ మాజీ అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ హత్య కేసులో ఆయన సతీమణిపైనే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఆమెతో పాటు మాజీ ప్రధాని, హైతీ నేషనల్ పోలీస్ మాజీ చీఫ్‌పై అభియోగాలు మోపుతూ విచారణాధికారి నివేదిక విడుదల చేశారు. 2021లో మోయిస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన వ్యక్తిగత నివాసంలోనే హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. జొవెనెల్ సతీమణి మార్టిన్ మోయిస్, మాజీ ప్రధాని క్లాడె జోసెఫ్ ఈ హత్యకు సహకరించారని పేర్కొన్న అధికారులు, అప్పటి పోలీస్ చీఫ్ లియోన్ చార్లెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. హత్య, హత్యాయత్నం, అంతర్గత భద్రతకు వ్యతిరేకంగా కుట్ర వంటి అభియోగాలు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్నతస్థాయి వ్యక్తుల్ని నిందితులుగా చేర్చుతూ విడుదలైన ఈ నివేదికతో దేశం మరింత అస్థిరతలోకి జారిపోనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, న్యాయమూర్తి హోదాలో ఉన్న అధికారి ఈ కేసును విచారిస్తున్నారు. ఈ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోన్న ఐదో వ్యక్తి ఆయన. హత్యకు గురవుతామనే భయం, ఇతర కారణాలు చెప్పి, మిగతా నలుగురు అధికారులు విచారణ మధ్యలోనే వైదొలగడం విశేషం. 2021లో హైతీ అధ్యక్షుడిగా ఉన్న జొవెనెల్ మోయిస్ (53) హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కాల్చి చంపారు. అధ్యక్షుడి ప్రైవేట్ నివాసంలోనే ఈ ఘటన చోటు చేసుకోగా, ఆయన సతీమణి మార్టిన్ మోయిస్ తీవ్రంగా గాయపడ్డారు. 'సాయుధ కమాండో గ్రూపు' సభ్యులే అందుకు కారణమని అప్పటి ప్రధాని జోసెఫ్ ఆరోపించారు. కరేబియన్ దేశాల్లో ఒకటైన హైతీ దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తోంది. అక్కడ రాజకీయ అస్థిరత, సాయుధ ముఠాల దాడులు సర్వసాధారణం.

## ఉక్రెయిన్‌కు పారిపోయిన రష్యా పైలట్ హత్య!



**మాస్కో, ఫిబ్రవరి 20:** రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓపైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 13న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశాడు. పోలీసులు గాలింపు చేపట్టగా, దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయుఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక, గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి.

2018లో రష్యా గూఢచారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యుకెలో ఉండగా, ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకోపై కూడా పొలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.

## రాహుల్ గాంధీకి అసోం సిఐడి సమన్లు!

**గువహటి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అసోం సిఐడి త్వరలో సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' గత నెల గువహటిలోకి ప్రవేశించిన వేళ పార్టీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. దీనిపై రాహుల్‌ను సిఐడి విచారించనుంది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో రాహుల్‌తో పాటు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, జితేంద్ర సింగ్, జైరాం రమేశ్, శ్రీనివాస్ బివి, కన్హయ్య కుమార్, గౌరవ్ గొగొయ్, భూపేన్ కుమార్ బోరా, దేబబ్రత సైకియా పేర్లు కూడా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి పలువురు నేతలకు ఇప్పటికే సమన్లు జారీఅయ్యాయి. ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దార్‌తో పాటు మరో పార్టీ నేతకు అస్సాం పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 23న ఉదయం 11.30 గంటలకు గువహటి నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామన్ కుమార్ శర్మను అధికారులు ప్రశ్నించనున్నారు. కాగా జనవరి 23న రాహుల్ యాత్ర తొలుత గువహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో దీనికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి, బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. కార్యకర్తలను రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. ఈ కేసును ఇటీవల సిఐడికి బదిలీ చేశారు.

# 'నారీశక్తి' ఇంతేనా?

## కేంద్రానికి 'సుప్రీం' చురకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మహిళా సాధికారికత గురించి మాట్లాడే మీరు ఇక్కడ చూపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ అధికారిణులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి లభించకపోవడంతో ప్రియాంక త్యాగి అనే అధికారిణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. మాట్లాడితే నారీశక్తి, నారీశక్తి అంటారు. దానిని ఇక్కడ చూపించండి. ఆర్మీ, నేవీలో సాధ్యమైనప్పుడు కోస్ట్‌గార్డ్‌లో ఎందుకు వివక్ష మీరు ఎందుకు పితృస్వామ్య విధానం కలిగి ఉన్నారు? కోస్ట్‌గార్డ్ పట్ల ఎందుకు ఉదాసీన వైఖరి. ఈ విషయంలో మీరు అగాధంలో ఉన్నారు. మహిళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే అని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్రివిధ దళాల్లో మహిళలకు శాశ్వత కమిషన్ల ఏర్పాటుపై ఈ న్యాయస్థానం తీర్పులిచ్చినా ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉన్నారా? అని ప్రశ్నించింది. అధికారిణులకు 10 శాతం శాశ్వత కమిషన్ మంజూరు చేయవచ్చని కేంద్ర తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జీత్ బెనర్జీ చెప్పారు. దీంతో 10 శాతమే ఎందుకు మహిళలంటే ఏమైనా తక్కువా? అని ధర్మాసనం ప్రశ్నించింది. నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఉన్నప్పుడు కోస్ట్‌గార్డ్ అలా ఎందుకు చేయడం లేదని నిలదీసింది. మహిళలకు శాశ్వత కమిషన్‌పై పితృస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నారని మండిపడింది. అలాగే, స్త్రీ పురుష సమానత్వం ఉన్న విధానాన్ని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మహిళలు సరిహద్దులను కాపాడు కోగలిగితే తీర ప్రాంతాలనుకూడా రక్షించుకోగలరని పేర్కొంది. ఆర్మీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను మంజూరు చేయాలని 2020లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. శారీరక పరిమితులు, సామాజిక నిబంధనలు అనే ప్రభుత్వ వాదనను ఇది తిరస్కరించింది. ఇది సమానత్వ భావనకు విరుద్ధమని, లింగ సమానత్వాన్ని దెబ్బతీసిందని పేర్కొంది.



## అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్‌కు బెయిల్



**లక్నో, ఫిబ్రవరి 20:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయయాత్రలో భాగంగా యుపిలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్, కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే బిజెపి ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది' అని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యుపికి చెందిన బిజెపి నేత విజయ్ మిశ్రా అదే యేడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీచేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా, కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## హరియానా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

### ఫిబ్రవరి 22న చర్చ



**చండీగఢ్,ఫిబ్రవరి 20:** హరియా అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియన్‌చంద్ గుప్తా అంగీకరించారు.హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధం చిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవ ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం బిజెపి,జనతా పార్టీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం మనోహర్ ఖట్టర్ గతంలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సేషన్‌లో తన ప్రభుత్వం పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టాలని సవాల్ విసిరాడు.90మంది సభ్యుల సభలో బిజెపి 41మంది ఎమ్మెల్యేలు ఉండగా, జననాయక్ జనతాపార్టీకి 10 మంది ఉన్నారు. ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్‌కి ఒకరు ఉన్నారు.

## అఖిలేష్ పార్టీని వీడిన ప్రసాద్ మౌర్య

**లక్నో,ఫిబ్రవరి20:** లోక్‌సభ ఎన్నికలకు ముందు స్వామి ప్రసాద్ మౌర్యయ సమాజ్‌వాదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామ చేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. ఆయన పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కురాసిన లేఖలో 'మీతో కలసి పనిచేసే అవకాశం వచ్చింది. కానీ నేను జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసి అనంతరం నాతోచర్చలుజరపడానికి పార్టీ ప్రయత్నించలేదు.

పెద్దలు నాపై వివక్ష చూపిస్తున్నారు. అందుకే నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నాను' అంటూ రాసిన లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.




విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేస్తున్న రాజగోపాల్, సీతారామారావు తదితర అతిథులు

# దూరవిద్యలో ఇగ్నో సేవలు ప్రశంసనీయం

## ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్‌ఖడ్

**దేశాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తోంది : ఇగ్నో ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ నాగేశ్వరరావు**

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయం ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇగ్నో దూరవిద్య విధానంలో చేస్తున్న విశేష సేవలు ప్రశంసనీయమని మంగళవారం ఉదయం న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయం బాబా సాహెబ్ అంబేద్కర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఇగ్నో 37వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతదేశ ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కర్ అన్నారు. దేశాభివృద్ధిలో ఇగ్నో తనవంతు ప్రముఖపాత్ర పోషిస్తోందని ఇగ్నో ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ నాగేశ్వరరావు స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 3,08,584 డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్ పట్టాలను ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రదానం చేశారు. ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం 37వ ప్రాంతీయ స్నాతకోత్సవాన్ని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఇగ్నో ప్రాంతీయ సంచాలకుడు డా. బి.రాజగోపాల్ వార్షిక నివేదికను సమర్పిస్తూ హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం దేశవ్యాప్తంగా అందిస్తున్న అనేకరకాల నూతన ప్రోగ్రాములను తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోకి తేవడంలో ముఖ్యభూమిక పోషిస్తుందని నివేదించారు. స్నాతకోత్సవంలో గౌరవ అతిథిగా పాల్గొన్న డా. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.సీతారామారావు ఇగ్నో నూతన విధానాలలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాములు, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు అనేక రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి 2471 డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. కె.రమేష్, డా. పి.ఎం.సౌజన్య, డా. రాజు బోళ్ల, డి.వి.రమణ తదితర ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన అధికారిణికి అస్వస్థత

**హైదరాబాద్ (గోషామహల్),ఫిబ్రవరి20ప్రభాతవార్త:**అవినీతి కేసుల్లో ఏసిబి అధికారులకు పట్టుబడిన ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జ్యోతి తీవ్ర అస్వస్థతకు గురైంది.కోర్టుకు తీసుకువెళ్లే సమయంలో అస్వస్థత గురి కావడంతో ఏసిబి అధికారులు ఆమెను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసు కువెళ్లారు. ట్రైబల్ అధికారి జ్యోతికి ఉస్మానియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఆమెకు చాతిలో నొప్పి వచ్చిందని అధికారులు వైద్యం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువచ్చారు.జ్యోతికి ఈసిజి, బిపి, బ్లడ్‌టెస్టులు, బ్లడ్‌షుగర్, గుండెకు సంబంధించిన అన్ని టెస్టులు చేశామన్నారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ఏడుగురు అరెస్టు

## ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తుండగా దాడిచేసి పట్టుకున్న ఎస్ఓటీ పోలీసులు



పోలీసుల అదుపులో నిందితులు, స్వాధీనం చేసుకున్న లాప్‌టాప్‌లు

**హైదరాబాద్ (హయత్‌నగర్), ఫిబ్రవరి 20 ప్రభాత వార్త:** అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే అర్హత పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ఏడుగురిని ఎల్.బి.నగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టుచేశారు. అమెరికా, ఆస్ట్రేలియా, ఐర్లాండ్ వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుకునేందుకు ఆయా విశ్వవిద్యాలయాలు ఆన్‌లైన్ ద్యూలింగో అర్హత పరీక్షలు నిర్వహిస్తుంటాయి. ఈ ఆన్‌లైన్ పరీక్షలను దరకాస్తు చేసుకున్న అభ్యర్థులు రాయాల్సి ఉండగా... కొందరు యువకులు అభ్యర్థులకు బదులుగా పరీక్షలు రాస్తున్నారన్న విషయాన్ని గుర్తించిన నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎల్.బి.నగర్ ఎస్.ఓ.టీ పోలీసులు హయత్‌నగర్‌లోని వెంకటేశ్వర లాడ్జిపై దాడిచేశారు. ఈక్రమంలో అభ్యర్థులు మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్, సీఈసీ చదువుతున్న ఎడవల్లి అరవింద్‌రెడ్డి, నెనావత్ సంతోష్‌లు, వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఎంఎస్సీ కంప్యూటర్స్ చదువుతున్న మల్లాది నవీన్ కుమార్, టీకెఆర్ కళాశాలలో బీటెక్ సివిల్స్ చదువుతన్న అలకుంట్ల వినయ్ లతో పాటు మధ్యవర్తులు కుంట్లూర్‌కు చెందిన త్రివేది హరినాథ్,హయత్‌నగర్ ప్రగతినగర్ కాలనీకి చెందిన బానాల కృష్ణతో పాటు అసలు అభ్యర్థుల స్థానంలో పరీక్ష రాస్తున్న యాదాద్రి భువనగరి జిల్లా చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన కందకట్ల ప్రవీణ్‌రెడ్డిలను అదుపులోకి తీసుకుని విచారించారు.

మధ్యవర్తులు హరినాథ్, కృష్ణలతో పాటు ప్రవీణ్‌రెడ్డి కూడా విద్యార్థులే కావడం గమనార్హం. పోలీసులు వారినుంచి ఐదు ల్యాప్‌టాప్‌లు, నాలుగు పాస్‌పోర్టులు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇలా దరఖాస్తుదారులకు బదులుగా పరీక్ష రాసేందుకు ఒక్కొక్కరి నుంచి సుమారు 10 వేల వరకు వసూలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసిన ఎస్ఓటీ పోలీసులు ఏడుగురిని హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

# భవిష్యత్తు మనదే..కార్యకర్తలకు అండగా ఉంటాం:హరీష్‌రావు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చింది కానీ, ప్రస్తుతం ప్రజలు అన్ని గమనిస్తున్నారని, భవిష్యత్తులో మళ్లీ మనమే అధికారంలోకి రాబోతున్నామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణం సమీపంలోని బైపాస్‌లో ఉన్న కుంట్ల రాంరెడ్డి ఫంక్షన్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల



మంగళవారం షాద్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు.

సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఇక్కడి ప్రాంత ఉద్యమ కారుడు సిరిపురం యాదయ్య ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. తెలంగాణ అమర వీరుల కోసం ఒక్కనాడు జై తెలంగాణ అనని వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. అధికార పార్టీ మోసాలను నల్గొండ సభలో తెలంగాణ ముద్దుబిడ్డ కేసీఆర్ గర్జిస్తే అసెంబ్లీలో తీర్మానం చేశారని ఆరులో 13 గ్యారెంటీలు ఉన్నాయని రెండు అయిపోయాయని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలు కోటి 50 లక్షల మంది ఉన్నారని వారికి నెలకు 2500 ఇవ్వడం లేదని బడ్జెట్‌లో నిధులు పెట్టలేదని, గ్యారెంటీలు నమ్మాలని బాండ్ పేపర్లు రాసిచ్చారని, కానీ మోసం చేస్తున్నారని ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కబ్జాలపై కలెక్టర్ గౌతమ్ ఆగ్రహం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలల్లో ఆక్రమణలను పరిశీలించిన కలెక్టర్

## నివేదిక ఇవ్వాలంటూ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు ఆదేశాలు

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జలవనరుల కబ్జాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సీరియస్ అయ్యారు. చెరువులను పూడుస్తూ నిర్మాణాలను చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ విభాగాలపై మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి చేపట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. కళాశాలలో పర్యటించి చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ 8ఎకరాలకు పైగా ఆక్రమించినట్లు ఇరిగేషన్ అధికారులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లు ఆక్రమిస్తున్నట్లు తెలిసిన చర్యలు ఎందుకు చేపట్టలేదంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వత భవనాలు, షెడ్లు, ప్లేగ్రౌండ్స్, పార్కింగ్‌లు నిర్మిస్తుంటే కనబడలేదా అంటూ మండిపడ్డారు. ఆక్రమణలపై గతంలో ఫిర్యాదులు చేసినట్లు పలువురు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులు సైతం పట్టించుకోకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. చిన్న దామెర చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, ఆక్రమణలు, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న భవనాలు వాటి అనుమతులపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణల విషయంలో నివేదిక పారదర్శకంగా ఉండాలని ఎవరైనా అధికారులకు అవకతవకలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. అదే విధంగా ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండిఏ జారీ చేసిన అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు. ఆయనతో పాటు మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్, ఏడి బుచ్చిరెడ్డి, దుండిగల్ మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తహసీల్దార్ సయ్యద్‌మతీన్, ఇరిగేషన్ ఏఈఈ సారా, సర్వేయర్ సునీత, ఆర్ఐ భారతి తదితరులు ఉన్నారు.



మంగళవారం కళాశాలలో ఆక్రమణలను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

# నిత్య పెళ్లికొడుకు అవతారమెత్తిన న్యాయవాది

## భార్య చనిపోయిందంటూ మరొకరిని వివాహమాడిన వైనం , మగసంతానం లేదని నాలుగుసార్లు అబార్షన్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**ఎందరికో న్యాయాన్ని అందించాల్సిన న్యాయవాదే న్యాయవ్యవస్థను పక్కదో పట్టించే విధంగా వ్యవహరించాడు. న్యాయవాద వృత్తిలో ఉండి వివాహితుడైన ఈయన తన భార్య చనిపోయిందంటూ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అయితే మొదటి భార్యకు ఇద్దరు ఆడ సంతానం ఉండగా మగసంతానం లేనందు వల్లే గుట్టుచప్పుడు కాకుండా మరో మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన సరూర్ నగర్ మహిళా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితురాలు పల్లవి తెలిపిన వివరాల ప్రకారం ఎల్బీనగర్ నాగోల్ డివిజన్ జైపురికాలనీలో నివాసముండే అమరేందర్ వృత్తి రీత్యా న్యాయవాది. అయితే తన భార్య చనిపోయిందని గత సంవత్సరం నవంబర్లో ఓ మహిళను వివాహం చేసుకున్నాడు. అమరేందర్‌కు 2017లో పల్లవి అనే మహిళతో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలిగారు. ఆడపిల్లలే పుడుతున్నారని తరచు గొడవ పడడం ఆమెను కొట్టి పుట్టింటికి పంపించాడు. పల్లవి ఆర్కేనగర్‌లోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. తనకు విడాకులు ఇవ్వాలని పలు రకాల బెదిరింపులకు కూడా పాల్పడినప్పటికీ తనకు భర్త కావాలని పిల్లలకు తండ్రి కావాలని గట్టిగా నిలబడింది. అయితే ఆరు నెలల క్రితం ఆమెను మళ్లీ అమరేందర్ ఇంటికి తీసుకువెళ్లాడు. ఆడపిల్లలే పుడుతున్నారని భార్య పల్లవికి 4 సార్లు స్కానింగ్ చేయించి ఆడపిల్లలే పుడతారని తెలిసి వెంటనే అబార్షన్ చేయించినట్లు భార్య పల్లవి తోపాటు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తనకు చెప్పకుండానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కూడా చేయించాడని పల్లవి తెలిపింది. అమరేందర్ వేధింపుల కారణంగా చాలా రోజులు అమ్మానాన్న వద్దనే ఉన్నానని, రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసి నా భర్త నాకు కావాలని మంగళవారం పల్లవి భర్త అమరేందర్ నివాసం ముందు తన పిల్లలతో బయటకు ఇచ్చింది. సమాచారం తెలిసిన పరిసర ప్రాంత వాసులు పెద్ద ఎత్తున అమరేందర్ నివాసానికి చేరుకున్నారు. భార్య ఉండగా మరో పెళ్లి ఎలా చేసుకుంటావని స్థానికులు అమరేందర్ అతని తండ్రి న్యాయవాది అయిన మహేందర్‌ను కూడా నిలదీయడంతో స్థానికంగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అయితే భర్త అమరేందర్ ఆగడాలకు సంబంధించి నాగోల్ పోలీస్ స్టేషన్, సరూర్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది.

తన భర్త న్యాయవాది కావడంతో ఎవరు తనకు సహ కరించిన వారిని బెదిరించే వారిని అదేవిధంగా మామ మహేందర్ వికారాబాద్‌లో జడ్జి అని బెదిరించే వారిని పల్లవి ఆవేదన వెలుగు వచ్చింది. సిద్దిపేటకు చెందిన ఓ మహిళతో ఐదు నెలల క్రితం వివాహం చేసుకోవడంతో న్యాయవాది అమరేందర్ అసలు గుట్టు బయటపడింది. ఏది ఏమైనా తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని పల్లవి పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



మహేందర్ ఇంటిముందు తన పిల్లలతో బయటకు ఇచ్చిన పల్లవి, న్యాయవాది అమరేందర్ (ఫైల్)

# టీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, స్యతనారాయణ

## మెరుగైన పీఆర్‌సీ సాధనకు కృషి చేస్తామన్న నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రం సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టీజీవో నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా బి శ్యామ్, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్‌రావు, కోశాధికారిగా ఎం ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఏ పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధిగా జి దీపారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాచర్ల రామకృష్ణ గౌడ్, కార్యనిర్వాహక సభ్యుడుగా పంతంగి యాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు సంఘం నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. టీజీవో రాష్ట్ర కార్యవర్గం మంగళవారం ఎల్బీ నగర్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికకు సంబంధించి ఒక రోజులో నామినేషన్, ఎన్నిక మొత్తం ప్రక్రియను పూర్తి చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. గందరగోళం మధ్య టీజీవో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కొత్త కార్యవర్గం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వ అధికారులంగా అందరూ శక్తివంచన లేకుండా పనిచేసి ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు తెస్తామన్నారు. తమ ఎజెండా.. జెండా ఉద్యోగుల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం కార్యవర్గం అహర్నిశలు కృషి చేసి, సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను త్వరలో విడుదల చేయించడానికి, మెరుగైన పీఆర్‌సీ సాధనకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, రాష్ట్రంలో గెజిటెడ్ అధికారులకు మెరుగైన వేతన సవరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తమ న్యాయ బద్ధమైన డిమాండ్లు సాధిస్తామని టీజీవో అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.

సీపీఎస్ అంశంతోపాటు ఈ-కుబేరులో ఉన్న బిల్లుల విడుదల, జీవో 317 సమస్య, జనరల్ బదలీల విషయమై ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. తదుపరి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి బైలాను మార్చాలని, సవరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించినట్టు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచర్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు.



ఏలూరి శ్రీనివాసరావు, ఎ.సత్యనారాయణ

# గ్రూప్1లో 1600పోస్టులు భర్తీ చేయాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** గ్రూప్1 పోస్టులు 563భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య స్పందించారు. ఢిల్లీ పర్యటలో ఉన్న ఆయన మంగళవారం అక్కడ మీడియాతో మాట్లాడుతూ గ్రూప్1 కింద కేవలం 563 పోస్టులే కాదని అన్నీ లెక్కిస్తే 1600లకుపైగా వస్తాయని వాటన్నింటిని ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాల్లోని వాటిలో 40శాఖల్లో జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీ సులు ఏర్పాడ్డాయన్నారు. అలాగే 131మండలాలు, 30రెవెన్యూ డివిజన్ ఆఫీసులు, 76మున్సి పాలిటీలు, 7మున్సిపల్ కార్పొరేషన్లు, 25 డిఎస్‌పి ఆఫీసులు, 31 పోలీసు సర్కిల్స్, 7కమిషనరేట్లు, 4,383 గ్రామ పంచాయితీలు కొత్తగా ఏర్పడ్డాయన్నారు. ఇందులో గ్రూప్1,గ్రూప్2, గ్రూప్4 సర్వీస్‌లు పెద్దఎత్తున అవసరమున్నాయని ఇప్పటివరకు వాటిలో పూర్తిస్థాయి అధికారులను ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. 23జిల్లాలు కొత్తగా ఏర్పడిన తర్వాత కూడా జిల్లా స్థాయి పోస్టులు పెరగడకపోవడం ఏంటని కృష్ణయ్య ప్రశ్నించారు. ముఖ్యంగా కొందరు ఉన్నతాధికారులు ఉద్యోగ సంఘాల ఒత్తిడికి తలొగ్గి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను ప్రమోషన్లు ఇచ్చి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా పోస్టులను కరెక్ట్‌గా లెక్కిస్తే 1600లకుపైగా ఖాళీలు ఏర్పడుతాయని సిఎం రేవంత్‌రెడ్డి దీనిపై సమీక్షించి అన్నిపోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



# గ్రామస్థుల చొరవతో నిలిచిన బాల్య వివాహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో బాల్య వివాహాలు కొనసాగుతున్నాయి. తాజాగా రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం హేట్టిగూడలో గ్రామస్తుల చొరవతో బాల్య వివాహం నిలిచిపోయింది. గ్రామానికి చెందిన నాలుగో తరగతి చదివి మానేసిన 16 ఏళ్ల బాలికకు ఆమె తల్లిదండ్రులు ఒక యువకునితో వివాహం నిశ్చయించారు. ఈ నెల 19వ తేదీ రాత్రి పెళ్లి జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు చైల్డ్ హెల్త్ లైన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో వారు వచ్చి దాన్ని నిలిపివేశారు.కాగా తెలంగాణలో బాల్యవివాహాలు 23.5శాతంగా నమోదయ్యాయి. రాష్ట్రంలో 15 నుండి 19 మధ్య వయస్సు గల వారిలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఇప్పటికే మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు.వారి వద్ద ఉన్న వివరాల ప్రకారం రాష్ట్రంలో బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న మొదటి మూడు జిల్లాల్లో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉన్నాయి. అత్యల్పంగా కరీంనగర్ జిల్లాఉంది. 2019 నుండి 2021 సంవత్సరాల మధ్య బాల్య వివాహాల నిషేధ చట్టం కింద రాష్ట్రంలో అధికారికంగా 154బాల్య వివాహాలు నమోదయ్యాయి. కాగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక ప్రకారం తెలంగాణలో 20 నుండి 24 సంవత్సరాల వయస్సు గల 23.5 శాతం మంది మహిళలు 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకున్నట్లు వెల్లడైంది.

# ఇన్‌ఛార్జ్ డీఎంఈగా డాక్టర్ వాణి

## ఉత్తర్వులిచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ) ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ ఎన్ వాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ జారీ చేశారు. ఇప్పటి వరకు డీఎంఈ కొనసాగిన డాక్టర్ బి త్రివేణి స్థానంలో వాణిని ఇన్‌ఛార్జ్ డీఎంఈగా నియమించారు. సంగారెడ్డి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్ వాణిని తాత్కాలికంగా ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు కొనసాగిన డీఎంఈపై అవినీతి ఆరోపణలు రావడం నేపథ్యంలోనే ప్రభుత్వం ఇన్‌చార్జ్ డీఎంఈని నియమించినట్టు తెలుస్తోంది.

# దీపాదాస్ మున్షిపై ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు, మహేశ్‌కుమార్‌గౌడ్ ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** బిజెపి మాజీ ఎమ్మెల్సీ ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సిపై అబద్దపు వ్యాఖ్యలు చేశారని ప్రభాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపాదాస్ మున్సిపైన బిజెపి నాయకులు ప్రబాకర్ చేసిన ఆరోపణలు వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. దీపాదాస్ మున్షి నిజాయతీ,నిబద్ధత గల నాయకురాలని తెలిపారు. ఆమె తెలంగాణ ఇన్‌చార్జీగా ఉండటంతో బిజెపి నాయకునినను నిద్ర పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో స్వీప్ చేయబోతుందన్నారు. బిజెపికి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని, దీంతో పిచ్చిలేసినట్లు బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పసలేని,పనికి రాని ఆరోపణలు చేస్తూ రాజకీయంగా పూట గడుపుకోవడానికి బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు బిజెపి నాయకుల మాటలను ఎవరూ నమ్మరని అన్నారు. బిజెపి నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోము..జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభాకర్ వెంటనే దీపాదాస్ మున్షికి క్షమాపణ చెప్పి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని మహేశ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# గవర్నర్ తమిళసై ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణ ముమ్మరం

## ముంబై నుంచి హ్యాక్ అయినట్టు సైబర్ క్రైమ్ పోలీసుల గుర్తింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణను అధికారులు ముమ్మరం చేశారు. ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అయినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. అక్కడి ఓ బొటెక్ వైఫై నెట్‌వర్క్‌ను దుండగుడు వినియోగించినట్టు సాంకేతిక ఆధారాల ద్వారా కనిపెట్టారు. బొటెక్ సంస్థ నిర్వహకురాలిని ప్రశ్నించినప్పటికీ వివరాలు తెలియదని చెప్పినట్టు సమాచారం. దర్యాప్తు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బోటెక్ షాపు మూసివేసే ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ గవర్నర్ ఎక్స్ ఖాతా ఈ నెల 14న హ్యాక్‌కి గురైన పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా పోలీసులు మూడు ఐపీ అడస్రలను గుర్తించారు. ఐపీ అడ్రస్‌ల ద్వారా వివరాలు పంపాలని ఆయా సర్వీస్ ప్రొవైడర్లను పోలీసులు కోరారు. అలా అందిన సమాచారంతో ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ చేసినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు.

# స్టార్టప్‌ల బలోపేతానికి రూ.1700 కోట్లు

## ఢిల్లీలో భారత్,జపాన్ అధికారుల ప్రకటన

## ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి కెటిఆర్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** కొన్నేళ్లుగా తాము చేస్తున్న పని ఎట్టకేలకు ఫలించిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా ఇందుకు సంబంధించిన విషయాలను ఆయన పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటీవ్ ఏజెన్సీ(జెఐసిఏ)తో 33 జిల్లాల్లో గ్రాస్ రూట్, సోషల్ ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి, ప్రోత్సహించడానికి రూ.1700 కోట్లకు జపాన్ అధికారిక అభివృద్ధి సహాయం(ఒడిఎ) రుణ ఒప్పందాన్ని రాష్ట్రం కుదుర్చుకుందని వెల్లడించారు. భారతదేశంలో స్టార్టప్‌లు,వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించడంలో ఆసక్తిని వ్యక్తం చేసిన తర్వాత స్టార్టప్ రంగంలో జెఐసిఏ చేసిన తొలి పెట్టుబడి ఇదని పేర్కొన్నారు. 2019లో మన ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌ను వెంటనే సందర్శించాలని జైకా(జెఐసిఏ) ప్రతినిధి బృందాన్ని రాష్ట్రం కోరిందని,జైకా బృందంలో ప్రాజెక్టు రూపురేఖలు,సంవత్సరాల తరబడి అధ్యయనం తర్వాత సోమవారం ఢిల్లీలో భారతీయ,జపాన్ అధికారులు అధికారిక ప్రకటన చేయడం సంతోషకరమని కెటిఆర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కౌన్సిలర్

## ప్రజలు ప్రశ్నిస్తే ఇనుప రాడ్‌తో దాడి

### ఇద్దరి పరిస్థితి విషమం.. కేసు నమోదు.. కౌన్సిలర్ రవీందర్ అరెస్టు.. రిమాండ్



ఇనుప రాడ్‌తో దాడి చేస్తున్న కౌన్సిలర్ రవీందర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైననే ఉంటుంది. ఆ ఆస్తులపై కన్నేసిన జమ్మికుంట మున్సిపాలిటీలోని 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ వాటర్ ట్యాంకు సమీపాన ఉన్న సర్వే నెంబర్ 422లో మంగళవారం ఎలాంటి అనుమతులు లేకుండా బోర్ వేయిస్తున్నాడు. అది గమనించిన ఇదే వార్డుకు చెందిన మర్రి మల్లయ్య, కొలగాని రాజు, మేడిపల్లి రమేష్‌లు అక్కడకు వెళ్లి కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌ను ప్రభుత్వ భూమిలో ఎందుకు బోర్ వేస్తున్నావంటూ ప్రశ్నించిన పాపానికి ఇనుప రాడ్‌తో ఒక్కసారిగా ముగ్గురిపై విరుచుకుపడి, వారి తలలు పగులగొట్టాడు. ఎంత అడ్డుకున్న రవీందర్ చేతిలో ఇనుపరాడ్ ఉండడంతో అతనిని వారించడం కష్టసాధ్య మైంది. మర్రి మల్లయ్యకు తీవ్రంగా తల పగిలి రక్తస్రావం కావడంతో జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం జమ్మికుంట పట్టణంలో దావనంగా వ్యాపించింది. సోషల్ మీడియాలో రాడ్‌తో దాడి చేస్తున్న దృశ్యాలు తెలంగాణ రాష్ట్రాన్ని చుట్టుముట్టాయి. మర్రి మల్లయ్య భార్య మర్రి రజిత ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసారు. సంఘటన విషయాలు తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట సిఐ వరంగంటి రవిలు సంఘటన స్థలానికి చేరుకుని పూర్వపరాలు తెలుసుకున్నారు. రవీందర్‌పై ఐపిసి 307, 506 సెక్షన్‌ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సిఐ రవి తెలిపారు. రవీందర్‌ను అరెస్టు చేసి, హుజురాబాద్ కోర్టుకు తరలించినట్లు సిఐ రవి విలేకరులకు తెలిపారు. **ఆసుపత్రిలో గాయాలపాలైన ముగ్గురిని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి...** జమ్మికుంట మున్సి పాలిటీలో వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్న మేడిపల్లి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నేతల బలం చూసుకుని ప్రభుత్వ భూములను ఆక్రమిం చుకుని, ప్రజలు ప్రశ్నించడంతో బిఆర్ఎస్ నేతలపై ఇనుప రాడ్‌తో దాడి చేయడాన్ని హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు తీవ్రంగా ఖండించారు

# ఆరు గ్యారంటీలను ప్రజలకు అందిస్తాం

## తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి: ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తాగునీటి సరఫరాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఆయకు జడ్పి చైర్‌పర్సన్, కలెక్టర్ కె.శశాంక పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనితారెడ్డి ఎజెండా అంశాలపై చర్చను ప్రారంభించారు. ఎజెండా అంశాల వారీగా ఉన్న సమస్యలలను పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.



జడ్పి సమావేశంలో పాల్గొన్న ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఘనస్వాగతం పలుకుతున్న కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్ అనితారెడ్డి

ఈ సందర్భంగా ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. మార్పుకోసం కోరిన ప్రజలకు మార్పు చేపట్టే బాధ్యత మాపైన ఉంది మార్పులో భాగంగా అనేక మార్పులు పరిపాలనలో కూడా తీసుకువచ్చే విధంగా ఒక కార్యాచరణ తీసుకురావాలని అధికారులకు సూచిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవరి మాసంలో వారం రోజుల పాటు ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణలో పనిచేసిన అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మిషన్ భగీరథపై చర్చిస్తూం డగా వేసవి సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా, తాగునీటి సరఫరాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఇంటింటికి మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. మార్చి 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది అని విద్యాశాఖ అధికారి అన్నారు. వైద్య ఆరోగ్యశాఖపై చర్చిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ కె.శశాంక, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కృష్ణరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, జడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

## కేంద్ర మంత్రులు పురుషోత్తం, కిషన్‌రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి కిషన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నాయని కేంద్ర మంత్రులు పురుషోత్తం రూపాలా, కిషన్‌రెడ్డిలు ఫైరయ్యారు. ప్రజల కష్టాలు తీరాలన్నా పాలమూరు అభివృద్ధి చెందాలన్నా కేంద్రంలో ప్రధాని మోడీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. విజయ్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం రెండుగంటల ప్రాంతంలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని గంజ్ రోడ్‌లో బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కిషన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర మంత్రులు పురుషోత్తం రూపాలా, కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కొండయ్య జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టి ఈ విజయ సంకల్ప యాత్ర కూడా వచ్చే పార్లమెంట్ సమరంలో బిజెపికి విజయాన్ని అందిస్తుంది.

9 ఏళ్ల బిజెపి పాలనలో ఎక్కడ కూడా కరెప్షన్ జరగలేదని, కనీసం ఒక్క రూపాయి కూడా ఇతరులు ముట్టుకోలేరని మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. తెలంగాణను దోచుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, కాంగ్రెస్, బిఆర్‌స్ దొందు దొందే ఆ రెండు పార్టీలు కుటుంబ పార్టీలే మోసపూరిత హామీలు ఇచ్చే పార్టీలే కెసిఆర్ కుటుంబ పాలనలో ఖాయా పియా ఛాలెగయా అన్నట్లే ఉందని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.తెలంగాణను దోచుకునేందుకు రాహుల్ గాంధీ మరోసారి వస్తున్నారు. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పటాకుల శ్రీను, నల్గొండ జిల్లా అధ్యక్షుడు, కేంద్ర రాష్ట్ర బిజెపి అనుబంధ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# కూతురిపై అత్యాచారం చేసిన నేరస్తుడికి 25యేళ్ల జైలు శిక్ష

## నాంపల్లి కోర్టు సంచలన తీర్పు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మానవత్వం మరిచి మృగంలా వ్యవహరించిన వ్యక్తికి నాంపల్లి కోర్టు సంచలనాత్మక తీర్పుతో శిక్ష విధించింది. నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు బోయినపల్లికి చెందిన నిందితుడు దోషిగా తేలడంతో 25వ సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. మానవత్వానికే మచ్చ తెచ్చేలా సొంత కూతురిపైనే అత్యాచారానికి ఒడిగట్టిన వ్యక్తికి నాంపల్లి కోర్టు 25 సంవత్సరాల కారాగార శిక్షతోపాటు రూ. 5వేల జరిమాని విధించింది. బోయినపల్లికి చెందిన రమావత్ రమేష్ 2022 మార్చి 17న తన మొదటి భార్యతో విడాకులు తీసుకుని రెండో వివాహం చేసుకున్నాడు. చెత్త ఏరుకుని జీవనం సాగించే రమేష్ పూరిగుడిసెల్లో నివాసం ఉండేవాడు.ఆయనతోపాటు భార్య ముగ్గురుపిల్లలతో కలిసి నివాసం ఉండేవారని, ఒకరోజు అర్థరాత్రి సమయంలో కూతురు అరుపులతో తల్లి మేల్కొని చూడగా సొంత తండ్రి తనకూతురుపై అత్యాచారం చేయడాన్ని గమనించింది. ఈ విషయమే ఫిర్యాదు చేయడంతో బోయిన్‌పల్లి సీఐఐ కేసు నమోదు చేసి విచారణ నిర్వహించారు. ఈ నేపథ్యంలో నేరం రుజువు కావడంతో నేరస్తుడికి 25ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

# ఎల్ఐసీకి భారీ మొత్తంలో ఐటీ రిఫండ్

## 2012నుంచి 2020 వరకు రూ. 25,464కోట్లు

### ఐటీ శాఖ నుంచి రూ. 21,740కోట్ల విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భారీ మొత్తంలో ఐటీ రిఫండ్‌ను సొంతం చేసుకున్నది. ఈ సంస్థకు 2012 13నుంచి 2019 20 వార్షిక అసెస్‌మెంట్ ఏడాదిలకు చెందిన ఆదాయపు పన్ను రీఫండ్ మొత్తం రూ. 25,464.46కోట్ల మేర పొందింది. ఇందులో భాగంగా ఐటీ శాఖ రూ. 21,740.77కోట్లను ఈ నెల 15న విడుదల చేసింది. మిగతతా మొత్తం విడుదల కోసం ఎల్ఐసీ ఐటీ శాఖతో సంప్రదింపులు చేస్తోంది.

### నామినేటెడ్ పోస్టులు, ఎంపీ టిక్కెట్లపై

# కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు

## కేసీ వేణుగోపాల్‌తో సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తుతో పాటు నామినేటెడ్ పోస్టులకు అర్హులైన వారి పేర్లను కూడా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి గెలుపు ప్రాధనాత్యగానే అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానం దృష్టి సారించింది. ఎంపీ టిక్కెట్ దక్కనివారిని బుజ్జగించేందుకు వారి నామినేటెడ్ పోస్టులు అధిష్ఠాన పెద్దలు భావిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం సాయంత్రం ఢిల్లీలో అధిష్టాన పెద్దలను కలిశారు. ప్రధానంగా కాంగ్రెస్ అగ్రనేత కెసీ వేణుగోపాల్‌తో వారు భేటీ అయ్యారు. ఈసారి 14 ఎంపి స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో ఉన్న టిపిసిసి పెద్దలు, గెలుపు లక్ష్యంగానే జిల్లాల నుంచి అభ్యర్థుల జాబితాను తెప్పించుకున్నారు. పార్లమెంట్ స్థానాలలో కనీసం నాలుగు బిసిలకు ఇవ్వాలని మంత్రులు సైతం కోరుతున్నారు. ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కనీసం రెండు ఎంపి స్థానాలు బిసిలకు కేటాయించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నారు. కాంగ్రెస్ సంస్థాగతం అన్ని వరాలకు అవకాశాలు కల్పిస్తుందనే సంకేతం పంపడానికి లోక్‌సభ ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ భావిస్తున్నది. ముఖ్యంగా కెబినెట్ ర్యాంకుతో కూడిన కార్పొరేషన్ చైర్మన్ పదవులు భర్తీ చేసి లోక్‌సభ ఆశావాహుల జాబితాను కుదించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళారు. ఆయనతో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు.

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ, కేబినిట్‌లో వున్న ఆరు ఖాళీల భర్తీ అంశం వారు హైకమాండ్‌తో చర్చించినట్లు సమాచారం. లోక్‌సభకు తర్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలనుకొనే 309మంది పార్టీ నేతలు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. సునీల్ కనుగోల్ బృందాలు, కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రైవేటు ఏజన్సీలు ఇంటిలిజెన్స్ నివేదికలు క్రోడికరించి అభ్యర్థుల జాబితాను రూపొందించుకున్నట్లు తెలిసింది. ఈ బృందాలు వివిధ కోణాల నుంచి సమగ్ర సమాచారం సేకరించాయి. రేవంత్‌రెడ్డి పాలనతీరుపై ప్రజలలో నెలకొన్న అభిప్రాయం కూడా స్వీకరించడంతోపాటు నియోజకవర్గాలలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీల బలంతో పాటు ఈ రెండు పార్టీలు కలిసి పొత్తు పెట్టుకుంటే పరిస్థితి ఏమిటన్నది కూడా ఆరా తీసినట్లు సమాచారం. బిఆర్ఎస్ బిజెపి పార్టీల మధ్య పొత్తు కుదిరితే ఆ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్ గెలుపోటములను ఏమేరకు ప్రభావితం చేస్తాయనే అంశాన్ని కూడా సర్వే చేసినట్లు సమాచారం. ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లోకి వస్తే వారికి టిక్కెట్ ఇవ్వవచ్చా అని అనే అంశాన్ని కూడా పరిశీలించినట్లు సమాచారం. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలలో కనీసం 14 గెలుచుకొని అప్రతిహాతంగా నాయకత్వం నిలుపుకోవాలని రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. పదేళ్ళు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పడానికి ఈ రాబోయే లోక్‌సభ ఎన్నికలు ఆయనకు అత్యంత కీలకం కాబోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చిన వారి విషయంలో కొంత వరకు సర్దుకుపోయిన కాంగ్రెస్ నేతలు నేతలు ఎంపి టికెట్ల విషయంలో పట్టుబడుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి నుంచి కొత్తగా వస్తున్న నేతల విషయంలో అభ్యంతరాలు కూడా చెబుతున్నారు. తమను సంప్రదించాకే వారిని పార్టీలో చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇటీవల నల్లగొండ జిల్లా నుంచి ఓ బిజెపి నేత కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధం కావడంతో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపా మున్షీని కూడా కలిశారు. ఆ నేత చేరే విషయంలో మంత్రి కోమటిరెడ్డి తీవ్ర అభ్యంతరం చెప్పారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పటేల్ రమేష్ రెడ్డి వంటి వారికి అప్పట్లో ఎంపి టికెట్ ఇస్తామని హామి ఇచ్చి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో లేకుండా నివారించారు. ఇప్పుడు ఆయనకు టికెట్ ఇచ్చే విషయంలో మళ్ళీ పోటీ తలెత్తుతోన్నది. ఇలాంటి పరిస్థితి అనేక నియోజక వర్గాలలో తలెత్తుతోన్నది. ఈ నేపథ్యంలో ఎంపి టికెట్లు ఇవ్వలేని వారికి కార్పొరేషన్ పదవులు ఇతర నామినేటెడ్ పదవులు ఇచ్చి బుజ్జగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు.

# నేడు సిఎం కొడంగల్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి20:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అధికార బాధ్యతలు చేపట్టిన రెండు నెలల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు. గత రెండు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం కొడంగల్‌లో పర్యటించనున్నట్లు సిఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అందుకోసం అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు చేస్తుండంతో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. ఈ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కోస్గి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటారని అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఇదివరకే తన సొంత సెగ్మెంట్‌లో పర్యటించాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించినా వివిధ కారణాలతో చివరి నిమిషంలో రెండుసార్లు వాయిదా పడింది. ఈ క్రమంలో తాజాగా ఖరారైన పర్యటన కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యోగేస్ గౌతమ్, కలెక్టర్ కోయ హర్ష, వికారాబాద్ జిల్లా కలెక్టర్ పి.నారాయణరెడ్డి, కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అధికారులను పరిశీలించారు. కోస్గి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్తాపన చేస్తారు. అనంతరం అక్కడే భారీ బహిరంగ సభలో కొడంగల్ ప్రజలతో మాట్లాడతారు.

# సరళంగా, అందరికీ అర్ధమయ్యేలా భూ చట్టం

## ధరణి సమస్యలకు చట్ట సవరణే మేలు

## భూ మాతకు ప్రిపరేషన్ తుది స్థాయికి

## త్వరలో కీలక నిర్ణయం దిశగా ప్రభుత్వ కార్యాచరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** భూ సంబంధిత అంశాల విషయంలో అస్పష్టతలను రూపుమాపి, ఒకేచట్టం, ప్రజలకు అర్ధమయ్యేలా సరళంగా ఉండాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించిందని తెలిసింది. ధరణి మార్పుకు చట్ట సవరణే మేలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ధరణి వ్యవస్థ లోటుపాట్లను సవరించేలా భూ సమస్యలకు తక్షణ, శాశ్వత పరిష్కారం దిశగా సిఫార్సులు సిద్ధమవుతున్నాయి. శాఖల వారీగా భేటీలు, అభిప్రాయాలు, నివేదికలను తీసుకున్న ధరణి కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నది. ధరణి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఇబ్బందులకు గురవుతుండగా, 5 లక్షలకుపైగా రైతులకు పాస్ పుస్తకాలు అందలేదని గుర్తించారు. పార్ట్ బీ లోని 22 క్షల ఎకరాలకు, 2.31లక్షల పెండింగ్ దరఖాస్తులపై ప్రభుత్వం సుధీర్ఘ ఆలోచన చేస్తోంది. కొత్త చట్టంతో అమలులోకి వచ్చిన ధరణి కారణంగా తహశీల్దార్లు, ఆర్డీవోలకు భ వ్యవహారాల్లో సంబంధం లేకుండా పోవడంతోపాటు అధికారాలన్నీ కేంద్రీకృతం అయిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి చట్ట సవరణ చేసి తహశీల్దార్లకు, ఆర్డీవోలకు పాత జాబ్ చార్ట్‌ను అందుబాటులోకి తేవడంతోపాటు అధికార వికేంద్రీకరణ చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు, ధరణి విధివిధానాలు, ఏఏ మాడ్యూల్స్‌లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయో..ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, ఇనాం, భూదాన్, దేవాదాయ తదితర భూముల వివరాలను సేకరించారు. ధరణి కమిటీ అనేక మార్గాల్లో సేకరించిన సమాచారం ఆధారంగా అన్ని సమస్యలకు మూల కారణం ధరణి పోర్టల్ అని నివేదించేందుకు రెడీ అవుతున్నారని తెలిసింది. ఇందుకు క్షేత్రస్థాయిలో వివరాల నమోదుకు రెవెన్యూ యంత్రాంగం ఉండాల్సిందేనని, మాన్యువల్ రికార్డులు తప్పనిసరిగా రాసి రికార్డులను మెయింటేయిన్ చేయాల్సిందేననే సిఫార్సులను చేయనున్నారని సమాచారం. ఇక కీలకంగా అధికారాల వికేంద్రీకరణ, క్షేత్రస్థాయిలో రెవెన్యూ అజమాయిషీ, రికార్డుల రాతకు వీఆర్‌ఏ, వీఆర్వోలు కూడా అవసరమేననే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. దీంతో వారి వివరాలనూ సేకరిస్తున్నారు.

రాష్ట్రంలో సేకరించిన లెక్కల ప్రకారం ప్రస్తుతం ఉన్న 33 మ్యాడూల్స్‌లో 2.31 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని ప్రభుత్వం వెల్లడించడంతో అక్రమాలు నిల్చిపోయాయి. 18లక్షల ఎకరాలు డిజిటల్ సిగ్నేచర్ కాలేదు. ధరణి రాకతో రాష్ట్రంలో భూ సమస్యల రకాలు 130కిపైగా పెరిగాయని కమిటీ గుర్తించింది. మరో 9.5లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు ఎటువంటి ఆదేశాలు రాకపోవడంతో గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం, తద్వారా జాప్యం ఎదురైంది. దీంతో గ్రామాల్లో వివాదాలు ఎక్కువవుతున్నాయి. వాస్తవానికి గతంలో ఉన్న సాగుదారు, అనుభవ దారు కాలమ్‌లను గత ప్రభుత్వం తొలగించడం అనేక సమస్యలకు కారణమైందని అంటున్నారు. ఈ చట్టం రాకతో రాష్ట్రంలో సాదాబైనామాలో భూములు కొనుగోలు చేసినవాళ్లు, కౌలుదారులు, భూములు తనఖా పెట్టుకున్నవాళ్లంతా హక్కులు కోల్పోయారు. రెవెన్యూ చట్టం సెక్షన్ 26 ప్రకారం పట్టాదారుకు, వాస్తవ సాగుదారుకు, కౌలుదారుకు, స్వాధీనపుదారుకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి. పట్టాదారుకు ఇచ్చే పుస్తకంతోపాటు వాస్తవ సాగుదారుకు మరో పాస్ పుసనతకం ఇవ్వాలని చట్టంలో ఉంది. దీనిని గత ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో తెలంగాణలో లక్షల ఎకరాల భూములు మళ్లీ పాత పెత్తందార్లుకు చేరి వారి పేర్లతో యాజమాన్య హక్కుల కల్పన జరిగింది. ఇదో అతిపెద్ద వివాదామని నిపుణులు చెబుతున్నారు.

గతంలో తహశీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లు రెవెన్యూ కోర్టులను నిర్వహించేవారు. ఈ మూడు కోర్టులనూ గత ప్రభుత్వం రదునద చేసింది. ట్రిబ్యునల్స్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో కేసులన్నీ అపరిష్కృతంగా మిగిలిపోయాయి. వీటన్నింటిని నివారణకు గ్రామ సభలు నిర్వహించాలనే యోచనతోపాటు, ధరణి చట్టంలో లోపాల సవరణకు చట్ట సవరణ పరిష్కారమని అంటున్నారు. దీంతోపాటు భూ సర్వే చేయాలనే డిమాండ్‌తోపాటు వ్యవసాయేతర భూముల నమోదును మరో రిజిస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు చేరనున్నాయి. 1973 భూ సంస్కరణల చట్టం, రికార్డ్స్ ఆఫ్ రైట్స్(ఆర్వోఆర్) చట్టాలతోపాటు కొత్త రెవెన్యూ చట్టమే అన్నింటికీ పరిష్కారం చూపిస్తుందని అధికారుల ఆలోచనగా ఉంది.

1.12 లక్షల చదరపు కిలోమీటర్ల భూ విస్తీర్ణం..2.75 కోట్ల ఎకరాల విస్తీర్ణం కల్గిన రాష్ట్రంలో భూముల వివరాలన్నీ ధణణి పోర్టల్‌లోనే నిక్షిప్తమయ్యాయి. అయితే రాష్ట్రంలో భూముల వివాదాలు, సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం అవసరమని తాజాగా తెరపైకి వస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 124 భూ చట్టాలను ఒకేచోట క్రోఢీకరించి రెవెన్యూ కోడ్‌గా నూపొందించాలనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఇది అమలులోకి వస్తేనే రాష్ట్రంలో భూముల పరిపాలన, హక్కుల కల్పన, వివాదాల పరిష్కారానికి మారనగం సుగమమవుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టంలో దానిలో కేవలం భూ హక్కుల రికార్డుల చట్టం 1971ని మాత్రమే సవరించారు. దీంతో ఆశించిన ప్రయోజనాలు నెరవేరకపోగా కొత్త సమస్యలు పెరిగాయి. ధరణి పెద్ద ప్రహసనంగా మారింది.

యూపీలో 2016లోనే రెవెన్యూ కోడ్‌ను అక్కడి ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు కూడా ఒకే తరహా చట్టంతో రెవెన్యూ పాలన సాగిస్తున్నాయి. ప్రస్తుతమున్న ఆర్వోఆర్, కౌలు చట్టం, ఇనామ్‌ల రద్దు, అసైన్డ్ భూముల చట్టం వంటివన్నీ రద్దు చేసి ఒకే చట్టంగా తీసుకొస్తే మేలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాస్తవానికి రాష్ట్రంలో సమగ్ర రెవెన్యూ చట్టాన్ని రూపొందించుకునే ప్రయత్నం కొంతమేర జరిగింది. 2015లో నల్సార్ విశ్వవిద్యాలయానికి కోడ్ రూపకల్పన బాధ్యతలు అప్పగించారు. ఈ చట్టాలను సమీక్షించిన యూనివర్సిటీ ప్రతినిధులు 30 పేజీల నివేదిక ఇచ్చారు. ఈ ప్రతిపాదనలు ఇప్పుడు అవసరం వచ్చే అవకాశం ఉంది.

ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారానికి రికార్డులు కాగితాల్లోకి ఎక్కించాలి. ప్రజల భాగస్వామ్యంతో సర్వే నెంబర్ల వారీగా సమస్యలు గుర్తించి గ్రామాల్లోనే రెవెన్యూ కోర్టులు పెట్టి పరిష్కరించాలి. భూ వివాదాల పరిష్కార చట్టం తీసుకొచ్చి జిల్లాకో ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి. పారాలీగల్, యకమ్యూనిటీ సర్వేయర్లపై ఆలోచనలు చేస్తున్నారు. భూమి హక్కులకు ప్రభుత్వమే భరోసానిచ్చేలా టైటిల్ గ్యారంటీ చట్టం తరమాలో సాలోచనలు చేస్తోందని నిపుణులు చెబుతున్నారు.

# పల్లీ కొనుగోళ్లలో మాయాజాలం

## మద్దతు కోసం రోడ్డెక్కిన రైతులు

## వ్యవసాయ మార్కెట్ల వద్ద రైతుల ఆందోళన

## చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** మద్దతు ధరల కోసం తెలంగాణలో రైతులు రోడ్డెక్కుతున్నారు. వ్యాపారులు కుమ్మక్కై ధరలను తగ్గించి వేయడంతో సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఆదుకోవాల్సిన మార్కెటింగ్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధరలు లేక రాష్ట్రంలోని వేరుశెనగ రైతులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మద్దతు ధరలకు కొనుగోలు చేస్తారని ఆశతో ఎదురు చూపులు చూసినా ఫలితం కనిపించక గత్యంతరం లేక రైతులు పోరాటల వైపు మళ్లుతున్నారు. కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర 6,377 రూపాయలు కంటే ఎక్కువగా ధర పలుకుతున్నా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని మార్కెట్ యార్డుల్లో వ్యాపారులు ధరలు తగ్గించి రైతులను మోసగిస్తున్నారు. జనవరి నుండి వ్యవసాయ మార్కెట్ యార్డులకు వేరుశెనగ రాక ప్రారంబమైంది. ఈ ఏడాది జనవరిలో క్వింటా గరిష్ట ధర 8 వేల రూపాయలకు పైగా రేటు పలికింది. అయితే ఫిబ్రవరి నెల వచ్చే సరికి గరిష్ట ధర 6,500 రూపాయల నుండి 7 వేల రూపాయల వరకూ పడిపోయాయి. నాణ్యత ఉన్నా సగటు ఎంఎస్పీ కంటే ధర అధికంగా ఉన్నా కనిష్ట ధరలు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల మధ్య ఉన్నాయి. నాణ్యత పేరుతో వ్యాపారులు కుమ్మక్కై ఉద్దేశ్యపూర్వకంగా ధరలు తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో ధరల కోసం ధర్నాలు, రాస్తారోకోలతో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో పెట్టుబడులు పెరిగినా వాటిని పట్టించుకోకుండా రాష్ట్రంలోని పలువురు రైతులు వేరుశెనగ పంటను సాగు చేశారు. పంట చేతికి అందివచ్చిన తరుణంలో డిమాండ్‌కు తగిన ధర వస్తుందని ఆశించి అమ్మయిన రైతులకు ఎదురు దెబ్బతగిలింది.

వ్యాపారుల మాయాజాలం, మోసాలతో కనీసం పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి ఏర్పడింది. వ్యాపులు వేరుశెనగ నాణ్యతను పరిశీలించడంలో నిబంధనలు పాటించకుండానే ఇష్టాను రాజ్యాంగా ధరలను నిర్ణయించడం రైతుల ఆగ్రహానికి గురవుతోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, పాలమూరు తదితర జిల్లాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా పల్లీ రైతుల నిరసనలే కనిపిస్తున్నాయి. వేరుశెనగకు తోచిన ధరలు ఇస్తూ రైతులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే కనీసం పెటుట్బడి కూడా దక్కక పాలమూరు తదితర జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. గిట్టుబాటు ధర కోసాం రాస్తారోకోలు, ధర్నాలతో రైతులు హోరెత్తిస్తున్నారు. గత్యంతరం లేక, ఓపిక నశించిన వేరుశెనగ రైతులు అచ్చంపేట్‌లో వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి ధరలు తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని కోదాడ, రాయచూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపి నాలుగు గంటల పాటు వాహనాల రాకపోకలను స్తంభింప చేశారు. ఇదే విధంగా రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులలో ఈనామ్ విధానం లేక పోవడంతో వ్యాపారులు, దళారులు కలసి ధరలు తగ్గిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

# రాష్ట్రంలో 2 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలక వర్గాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి20:** రాష్ట్రంలో రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలక వర్గాలు ఏర్పాటయ్యాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సదాకుల కుమార్, ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొడ్డు గంగయ్య నియమితులయ్యారు. రాష్ట్రంలో 197 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన కార్యవర్గాలు ఏర్పాటు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి మార్కెట్ కమిటీ పాలకవర్గం సదాశివపేట కాగా, కమిటీ ఏర్పాటుకు సహకరించిన వారికి,కొత్త కార్యకవర్గానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 105, మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 105 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,268కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93,920మంది కోలుకోగా 875 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,473కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# ధనుష్ కొత్త చిత్రం ఫస్ట్‌లుక్

మల్టీ టాలెంటెడ్ సూపర్‌స్టార్ ధనుష్, యాక్టర్‌గా తన 50వచిత్రానికి దరకత్వం వహిస్తునానన‌రు. సందీప్ కిషన్‌తో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ధనుష్‌కు దర్శకుడిగా ఇది రెండోసినిమా..కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్రలో కన్పించనున్నారు.. ప్రాజెక్టు డి 50ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. మంగళవారం మేకర్ ఈ తమిళం, తెలుగు, హిందీ త్రిభాషా టైటిల్‌ను 'రాయన్'గా అనౌన్స్ చేశారు.. ధనుష్, సందీప్ కిషన్, కాళదాస్ జయరామ్‌లను అప్రాన్‌లతో ఉన్న రాయన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ విడుదలచేశారు.. ధనుష్ ఫుడ్ ట్రక్ ముందు నిలబడి ఉండగా, సందీప్ కిషన్ వాహనం లోపల , కాళిదాస్ దానిపై కూర్చున్నారు. వారు తమ



చేతుల్లో స్కేవర్లు, కత్తులతో కన్పించారు.. ధనుష్ అప్రాన్‌పై రక్తపు గుర్తులను గమనించవచ్చు... డ్రెస్సింగ్ వారు చెఫ్‌లను సూచిస్తుండగా, వారి ముఖాల్లోని ఎక్స్‌ప్రెషన్, వారి చేతుల్లోని ఆయుధాలు వారు కేవలం చెఫ్‌లు మాత్రమే కాదని సూచిస్తాయి. ఫస్ట్ క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న ఈసినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అవర్ణ బాలమురళీ తదితరులు నటిస్తునానన‌రు.. ఈసినిమాను ఈ ఏడాద విడుదల చేస్తామని మేకర్స్

# 'బాబు నెం1 బుల్ షేట్ గయ్' టీజర్

బిగ్‌బాస్ ఫేం, యంగ్ టాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుపితకల్లపు హీరో, హీరోయిన్లుగా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బాబు నెం1. బుల్ షిట్ గయ్. డీడీ క్రియేషన్స్ బ్యానర్‌పై దండు దిలీప్ కుమార్‌రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథనయంలో బేబి నిర్మాత ఎస్‌కెఎన్, దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,



ఈసినిమా ట్రైలర్ చాలా బాగుందని నాకు నచ్చిందన్నారు. ఒకే ట్రైలర్‌లో విభిన్న ఎమోషన్స్‌ను చూపించటం బాగుందన్నారు. సినిమా చాలా మంచి పాజిటివ్ బజ్ ఉందన్నారు. అర్జున్ కళ్యాణ్ లో ఎపుడూ ఫైర్‌తో ఉంటాడు. తనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చుతుందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు. ప్రముఖ నిర్మాత వివేక్ కూటిభొట్ల మాట్లాడుతూ, డీడీ క్రియేషన్స్ పెద్ద బ్యానర్ అన్నారు. అర్జున్ కళ్యాణజ చాలా కష్టపడి పనిచేసే తత్త్వం ఉన్న నటుడన్నారు.. ఆయన ఇంకా పెద్దసినిమాలు చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. కార్యక్రమంలో హీరో అర్జున్ కళ్యాణ్, హీరోయిన్ కుషిత కల్లపు, దర్శకుడు లక్ష్మణ వర్మ తదితరులు మాట్లాడారు.,

# 'ముఖ్య గమనిక' ప్రీరిలీజ్ వేడుక

విరాన్ ముత్తంశెట్టి హీరోగా, లావణ్య హీరోయిన్‌గా శివిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ , సాయికృష్ణ నిర్మాతలుగా కొత్త దర్శకుడు వేణు మురళీధర్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం ముఖ్యగమనిక... పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. హీరో విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలకానుంది.. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, విరాన్ తను, జిమ్‌ఫ్రెండ్స్ మని అనానన‌రు. చాలా మంచి వ్యక్తి



అన్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల అవుతుందని అందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు మురళీధర్, హీరోయిన్ లావణ్య, హీరో విరాన్ తదితరులు మాట్లాడారు.

# తమన్నా భాటియా.. ఫొటోషూట్ వైరల్ !

టెస్ట్ స్టోరీస్ 2 నుంచి ఎక్కువగా మాట్లాడిన జంట తమన్నా, విజయ్ వర్మ.. ఇపుడు ఈ జంట చిత్రాలు ఆకర్షిస్తున్నాయి.. ఇటీవల వీరు లండన్‌లో నూయ ఇయర్‌లో మోగించారు..స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. కాగా ఇటీవల మరీ నటి ఇన్‌స్టాగ్రామ్ అభిమానులక హాట్‌స్పాట్‌గా మారింది., ఎందుకంటే ఆమె ఫొటోలు, ముఖ్యంగా ఇటీవల ఫొటోషూట్ మంచి వైరల్ అవుతున్నాయి..




# లవ్, రొమాంటిక్ థ్రిల్లర్‌గా 'వాస్తవం'

మేఘశ్యాం, రేఖ నిరోషా హీరో హీరోయిన్లుగా అంజని సూట్ ఫిలిమ్స్ సంస్థపై ఆదిత్య ముద్గల్ నిర్మాతగా జీవన్ బండి దర్శకత్వంలో వస్తున్న చిత్రం వాస్తవం.. ఈ సినిమాకు పెద్దపల్లి రోహిత్ సంగీతం అందించారు. ఈసినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, ఇష్టంతో చాలా కష్టపడి చేశామన్నారు.. దర్శకుడు చెప్పిన కథ. తీసిన విధానం చాలా బాగుందనానన‌రు. హీరో ,



హీరోయిన్లు బాగా నటించారని అన్నారు. పిఆర్ సంగీతం అందించినట్టు తెలిపారు.. ఈసినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకుడుమాట్లాడుతూ, నిర్మాతకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. టీం అంతా చాలా బాగా కష్టపడిందన్నారు. ఈసినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రేఖ నిరోషా, హీరో మేఘశ్యాం తదతరులు మాట్లాడారు.



# ఆపరేషన్ వాలెంటైన్ ముచ్చట్లు

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా ఆపరేషన్ వలంటీర్లపై ఈ సమావేశం నిర్వహించనున్నారు. సల్మాన్‌ఖాన్, రామ్‌చరణ్ లాంచ్ చేసిన వరుణ్ తేజ్ బిగ్గెస్ట్ ఏరియల్ వార్ డ్రామా.. ఆపరేషన్ సక్సెస్ అని పేర్కొంది.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ బిగ్గెస్ట్ ఏరియల్ నాగ్ డ్రామా ఆపరేషన్ వాలెంటైన్స్ టీజర్, ఇతర ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది./



# 'సుందరం మాస్టర్' పెద్ద హిట్ కావాలి: సిద్ధు జొన్నలగడ్డ

ఆర్‌టీ టీం వర్క్స్, గోల్‌డెన్ మీడియా పతాకాపలై మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్యశ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదల కానుందఇ.. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. సుందరం మాస్టార్ ట్రైలర్‌ను చూశానని, ఎంతో బాగుం




దన్నారు,. హర్ష చెముడు ఓ కమెడియన్ అని చెప్పటం నాకు నచ్చదు అని అన్నారు. అతను ఓ కామిక్ యాక్టర్ అని ఓ సపరేట్ కామెడీ టైమింగ్ ఉంటుందన్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్‌కు ఈ తొలి ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇవ్వాలన్నారు. ఈసినిమాను నిర్మించిన రవితేజాగారికి థాంక్స్ అన్నారు.. హర్ష చెముడు మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిగారు ఇచ్చిన సపోర్ట్‌ను మర్చిపోలేనని అనానన‌రు.. నాగచైతన్య పాటను, సాయిధరమ్‌తేజ్ టీజర్‌ను లాంచ్ చేశారని అన్నారు. కార్యక్రమం లో సుధీర్‌కుమార్, చిత్ర దర్శకుడు కళ్యాణ్ సంతోష్, నిర్మాత ఎస్‌కెఎన్, సాయి రాజేష్, సందీప్‌రాజ్, శ్రీచరణ్ పాకాల, రవికాంత్ పేరపు, రోషన్ కనకాల, ఎడిటర్ కార్తీక్, శరణ్ కొప్పిశెట్టి, ప్రశాంత్ కుమార్ నిమ్మల తదితరులు మాట్లాడారు.

# సాహసాల యాత్ర ఆగదిక...

చక చక మొదలిక... సాహసాల యాత్ర ఆగదికా.. ఇది ఆపరేషన్ రుద్రనేత్ర అని చారి 111 టీమ్ అంటోంది.. స్టైలిష్‌గా పిక్చరైజ్ చేసిన థీమ్‌సాంగ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇపుడు యూట్యూబ్‌లో ఆ సాంగ్ వైరల్ అవుతోంది.. వెన్నెల కిశోర్ హీరోగా నటంచిన సినిమా చారి 111



టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు.. ఇందులో సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మించారు.. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి.. మార్చి 1న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా పూరి 111 థీమ్ సాంగ్ విడుదలచేశారు.



తెరకి హద్దులు గీద్దాం ! అతి ఏదైనా ప్రమాదమే ! పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోదీ విద్యార్థులతో మొబైల్‌ను ఉద్దేశించి చెప్పిన మాటే ఇది. ఆయనే కాదు, ఎన్నో అధ్యయనాలూ ఇదే చెబుతున్నాయి. సాంకేతికత అబ్బుతుందనో, కాసేపు విసిగించకుండా ఉంటారనో మనం చేతికిచ్చే ఫోన్ పిల్లల భవష్యత్తునే దెబ్బతీసోంది. అందుకే ఈ స్క్రీన్ సమయానికి హద్దులు నిర్ణయిద్దామా?

# అతి ఏదైనా ప్రమాదమే !

### ఆ మాయంలో పడ్డారో...

ఆ బుల్లి పెట్టెలో ఏ మాయ ఉందో కానీ, నెలల పిల్లాడైనా కళ్ల ముందు మొబైల్ కనపడితే దానివైపు సమ్మోహనంగా చూస్తాడు. ఆ రంగుల కాంతి సహజంగానే వారిని ఆకర్షించేస్తుంది. అంతెందుకు మా వాడికి ఏడాదే. ఫోన్ చకచకా వాడేస్తాడు. తనకు నచ్చిన వీడియోలు వాడే పెట్టుకుంటాడని గొప్పగా చెప్పుకొంటాం కానీ అది ఆ చిన్న బుర్రలపై చూపే చెడు ప్రభావం చాలానే. జపాన్‌కి చెందిన ఓ విశ్వవిద్యాయలం చేసిన అధ్యయనం.. ఫోన్‌కి అలవాటుపడ్డ రెండేళ్లలోపు చిన్నారుల్లో కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు కనిపిస్తున్నాయని చెబుతోంది. రోజులో గంటకు మించితే చుట్టూ ఉన్నవాళ్లతో గడపడానికీ చిన్నారులు ఇష్టపడటం లేదంటోంది మరో పరిశోధన. మరీ చిన్నపిల్లల్లోనే ఈ సమస్య కాస్త పెద్దవాళ్లకు పర్లేదు అనుకుంటున్నారేమో! కాస్త ఆఫోన్ పక్కనపెట్టు అన్నప్పుడు పిల్లలు మనకే ఎదురు తిరగడం, ఏడవడం, అరవడం లాంటివి గమనించారా? అది వాళ్ల మెదడుపై చూపుతున్న తీవ్ర ప్రభావానికి నిదర్శనమే అంటారు నిపుణులు. ఫోన్ టివి, ట్యాబ్, కంప్యూటర్ అన్నీ ఈ కోవలోకి వచ్చేవే. చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని మనం చేతికందించే ఆ సాంకేతికత ఒత్తిడి, ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలకు కారణమవుతోంది.

### ఆయన సలహా ఇది!....

స్క్రీన్ టైమ్ అలర్ట్స్ వచ్చేలా మొబైల్‌లో ఏర్పాటు చేసుకోండి. మీ వ్యక్తిగత సమయంలో ఎక్కువ భాగం కేటాయిస్తున్నాం అనిపించగానే పక్కన పెట్టడం నేర్చుకోండి. సాంకేతికత నేర్చుకోవడం మంచిదే కానీ, దానికి బానిసవ్వకూడదు. కాబట్టి, అవసరమైన మేరకే వాడండి అని విద్యార్థులకూ, పిల్లలు ఏం చూస్తున్నారో గమనించడంతోపాటు వాళ్ల పాస్‌వర్డ్ వివరాలనూ తెలుసుకోవాలని తల్లిదండ్రులకూ సలహానిచ్చారు మోదీ.

### ఎలా దూరం చేద్దాం ? ....

❖ ఇంట్లో స్క్రీన్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేయండి. భోజనం, పడక గదుల్లో ఫోన్ వాడటం నిషిద్ధమనండి. అయితే అది పెద్దవాళ్లూ పాటించాలి. వారానికోసారి మీరు 'డిటాక్స్ డే పాటించి, వాళ్లతో గడిపితే సరి. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని వాళ్లూ పాటిస్తారు.

❖ ఏమీ తోచడం లేదు పిల్లలు తెర సమయం కోసంచూపే సాకే ఇది. దాన్ని దూరం చేయడానికి ఇతర వ్యాపకాలను పరిచయం చేయండి. పుస్తకాలు చదివించండి. వాళ్లకు నచ్చినవి వాళ్లనే ఎంచుకోనిస్తే సరి. మరీ చిన్నపిల్లలైతే రంగు వేయడా ప్రోత్స హించొచ్చు. దెబ్బలు తగిలించుకుంటారు. అలర్జీలొస్తాయని ఆటలకు దూరం చేయొద్దు. ఆడనివ్వండి. నలుగురితో కలవనివ్వండి. శరీరానికీ వ్యాయామం, సామాజిక నైపుణ్యాలూ అలవడతాయి.

❖ షాపింగుకి వెళ్లినపుడో, ఇంటికెవరైనా అతిథులొస్తేనో మిసిగించకుండా ఉంటారనీ ఫోన్ చేతికిస్తాం. కానీ సైబర్ వలలో పడేది అప్పుడు. తీరా వాళ్లేదో తెలియక నొక్కినా, డబ్బులు పోయినా నిందిస్తూ కూర్చుంటాం. ఇల్లంతా చెత్త అనుకోకుండా బొమ్మలు, వాళ్ల మెదడును పరీక్షించే ఆటవస్తువులు, పజిళ్లు కొనిస్తే సరం. వీలుండే సంభాషణల్లో వస్తువుల ఎంపికలో వాళ్ల అభిప్రాయాలకీ చోటివ్వండి. ఖర్చు, నాణ్యత వంటివి చర్చిస్తే భవిష్యత్తులో వాళ్లకే ఉపయోగపడతాయి.

❖ వద్దు అన్నవి పిల్లలను మరింత ఆకర్షిస్తాయి. అందుకే అవే కావాలంటారు. కాబట్టి, వద్దన్న రోజులో స్క్రీన్ సమయం ఇంతసేపే'నన్న నిబంధన పెడితే. అయితే అదీ గంటకు మించొద్దు. దీనికోసం సమయం పూర్తయ్యాక ఫోన్ దానంతట అదే ఆఫ్ అయ్యేలా, ఏం చూస్తున్నారో అన్న బెంగ లేకుండా పేరెంటల్ కంట్రోల్ యాప్‌లు ప్రయత్నించవచ్చు. ❑

# ఈ బ్రాండ్ దేశంలోనే ప్రత్యేకంగా..

నర్సరీ చదివే కూతురిని.. నువ్వు పెద్దయ్యాక ఏమి చేస్తావ్? అని ప్రశ్నించిందామె. 'నానమ్మలా, నీలా ఇంట్లోనే ఉంటాన'ని చెప్పిందా చిన్నారి. ఆ మాట వినగానే ఆ తల్లి మనసులో తెలియని దిగులు. ఇంత చదివిన తాను ఖాళీగా ఉండడం ఏంటి..బిడ్డకు తనే ఒక రోల్ మోడల్‌గా నిలబడాలంటే ఏదైనా ప్రత్యేకంగా చేయాలనుకుంది. ఆ సంకల్పానికి రూపం ఓ బ్రాండ్‌గా మారింది. వందనా కలగర ప్రారంభించిన కీబీ పిల్లల ఆర్గానిక్ దుస్తుల బ్రాండ్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తోంది. ఆ వివరాల్ని ఆమె మనతో పంచుకుందాలా..

మా సొంతూరు తాడేపల్లిగూడెం, నాన్న రాంబాబు హోటల్ నిర్వహించేవారు. అమ్మ అనుపమ. మేము ముగ్గురు ఆడపిల్లలం. నేను రెండో అమ్మాయిని. చిన్నతనం నుంచీ ఫ్యాషన్ రంగం అంటే ఇష్టం. ఆ కారణంగానే నిఫ్ట్‌లో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చదివా. అమెరికా వెళ్లి మాస్టర్స్ చేశా. మావారు బాలకృష్ణ ఐటీ ఉద్యోగి కావడంతో హైదరాబాద్‌లోనే ఉంటూ కొన్ని సంస్థలకు ఫ్రీలాన్స్ ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేశా. మావారే నన్ను అన్ని విషయాల్లోనూ ప్రోత్సహిస్తూ వచ్చారు. మా పాప కడుపులో పడ్డాక. డిజైనింగ్ పనిని పక్కనపెట్టా. అప్పటి నుంచి ఇంటి పనులతోనే సరిపోయేది. మా పాప నర్సరీ చదువు తున్నప్పుడు. స్కూల్‌లో 'కెరియర్ డే' జరిగింది. తను ఇంటికొచ్చాక 'పెద్దయ్యాక ఏమవుతావు?' అని అడిగా. టీచర్, డాక్టర్, ఇంజినీం 'లాంటివేవో చెబు తుందిలే అనుకున్నా. తను మాత్రం 'నేను నానమ్మలా, నీలా ఇంట్లో ఉంటా' అనేసరికి షాకయ్యా! ఫ్యాషన్ డిజైనింగ్‌పై నా ఇష్టమంతా కళ్లముందు కదలాడింది. ఇక నుంచైనా నా బిడ్డకు రోల్‌మోడల్ అవ్వాల నుకున్నా. ఏదో ఒకటి చేయాలను కున్న సమయం లోనే ఓ సంఘటన జరిగింది. మా పాపకు ఇక్కడ మంచి దుస్తులు దొరక్క యూఎస్ నుంచి తెప్పించేదాన్ని. ఎక్కడి నుంచో తెప్పించే బదులు నేనే పిల్లల కోసం ఒక బ్రాండ్‌ని ప్రారంభిస్తే బాగుంటుంది అనుకున్నా. ఎందుకంటే నవజాత శిశువుల చర్మం సన్నితంగా ఉంటుంది. సాధారణ దుస్తుల్లోని రంగులు, వస్త్రాలు కొన్నిసార్లు అలర్జీలకు కారణం కావొచ్చు. అలా కాకుండా ఉండాలంటే సేంద్రియ పత్తితో చేసిన కాటన్ దుస్తుల వేస్తేనే మంచిది. ఆ దుస్తుల్నే పిల్లలకు అందివ్వాలను కున్నా. రిసెర్చ్ చేసిం.. గ్లోబల్ ఆర్గనిక్ టెక్స్‌టైల్ స్టాండర్డ్ (జిఓటిఎస్) ద్వారా ధ్రువీకరించిన ముడిసరకే వాడేదాన్ని. ఆ ఆర్గానిక్ ఫ్యాబ్రిక్‌ను కోయంబత్తూరు నుంచి దిగుమతి చేసుకుంటాం. పెట్టుబడి కోసం బ్యాంక్‌లో రూ.15లక్షల రుణం తీసుకుని మియాపూర్‌లో 'కీబీ' పేరుతో తయారీ యూనిట్‌ను ప్రారంభించా. హైదరాబాద్ నిఫ్ట్‌లో నాతోపాటూ చదివిన స్మృతీరావును భాగస్వామిగా చేసుకున్నా. మొదట్లో ఎవరికీ ఈ సేంద్రియ దుస్తులంటే ఏంటో కూడా అవగాహన లేదు. దాంతో పెద్దగా ఆసక్తి చూపించేవారు కాదు. సేంద్రియ దుస్తులపై అవగాహన పెంచాలని ఎగ్జిబిషన్ పెట్టి వివరించా. కొద్దికొద్దిగా అవగాహన పెరుగుతోంది అనుకొనే సమయానికి కొవిడ్ మొదలయ్యింది. చిన్నపాటి బ్రేక్ వచ్చినా.. కొవిడ్ తర్వాత చాలామందిలో ఆరోగ్యస్పృహ పెరగడంతో మా కీబీకి గుర్తింపు వచ్చింది. ❑






### చెలి చిట్కా

బెల్లంతో వేరుశనగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలాచేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా వెత్తబడవు. ❑

# వాయిదా మంచిదే !

ఏ పనైనా వాయిదా వేస్తే.. వెనకబడి పోతామనుకుంటాం. అది మన అసమర్థతను సూచిస్తుందని బాధపడిపోతాం. కానీ, కొన్ని సందర్భాల్లో ఆ పనిచేస్తేనే ముందుకు వెళ్లగలమంటున్నారు నిపుణులు.

★. ఒకే సమయంలో ఎక్కువ పనులు చేయడం (మల్టీ టాస్కింగ్)లో మహిళలు సమర్థులంటారు! కానీ ఆ అలవాటు అన్ని సమయాల్లోనూ మంచిది కాదట. దేనిమీదా దృష్టిపెట్టలేకపోత ఎన్నప్పుడూ, పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడూ చేసోనతనన పనిని ఓ పదినిమిషాలు పక్కన పెట్టండి. ఓ కప్పు కాఫీ తాగి.. ఆ తర్వాత కొనసాగించండి. అయితే, ఇప్పుడు అన్నీ ఒకసారే కాకుండా. ప్రాధాననయతా క్రమంలో ఒక్కొక్కటీ పూర్తి చేయండి. ఆ స్పష్టతే చాలావరకూ మన ఆందోళనని తగ్గిస్తుందట.

★ ఎవరిమీదైనా చాలా కోపంగా ఉందా? మీకున్న అభ్యంతరాలనీనన మొహం మీదే అడిగేయాలనుకుంటున్నారా? కచ్చితంగా అడిగేయొచ్చు. కానీ, ఇప్పుడే కాదు.. కొంత సమయం ఆ పనిని వాయిదా వేయండి. వీలైతే ఇందుకు ఓ రోజు వేచి చూడండి. అప్పుడు ఆవేశం తగ్గుతుంది. అనవసరమైన మాటలు దొర్లకుండా ఉంటాయి. ఈ వాయిదా మరిన్ని సమస్యల్లో కూరకుపోకుండా కాపాడుతుంది. ఈసారి తప్పక దీన్ని ఆచరణలో పెట్టడం మరిచిపోవద్దు.



★. నిరాశ, నిస్పృహ కొన్నిసార్లు మనల్ని చిత్తు చేస్తాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయి. అలాంటి సందర్భం మీకెదురైతే వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేయకండి. ఒంటరిగా ముందుకెళ్లకండి. ఆ రోజు చేయాలనుకుననన పనిని మర్నాటికి వాయిదా వేయండి. ఈలోగా మీ ఆలోచనలినన మనసుకి దగనగరైన వారితో పంచుకోండి. కచినచతంగా మీ సమస్యకో పరిష్కారం దొరికేస్తుంది. అప్పటివరకూ సరదాగా ఆటలాడండి. వ్యాయామం చేయండి. ఇవన్నీ మీలో ఒత్తిడిని తగ్గించి ఆలోచనా శక్తిని పెంచుతాయి. ఆపై ఈ వాయిదా మీ భవిష్యత్తుకి దారి చేపిస్తుంది. ❑

# ఈ ఆకులో ఇన్నున్నాయా !

బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇది పేరుకు బిర్యానీ ఆకే అయినా.. కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయ్. ఇందులో బోలెడన్ని ఔషద గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలినింపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక, ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ! ❑




# చర్మం జిడ్డు తగ్గడం లేదా ?

ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా కొంతమంది చర్మం జిడ్డుగా ఉంటుంది. సెబేషియన్ గ్రంధులు అధికంగా స్రావాల్ని ఉత్పత్తి చేయడమే ఇందుకు కారణం. అయితే ఇది కేవలం జిడ్డుదనానికి మాత్రమే పరిమితం కాదు. ఎందుకంటే ఆయిలీ స్కిన్ ఉన్నట్లయితే మొటిమలు, మచ్చలు.. వంటి సమస్యలు కూడా వేధిస్తుంటాయి. ఈ క్రమంలో ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో చర్మంలోని జిడ్డుదనాన్ని తగ్గించుకోవచ్చున చంటున్నారు నిపుణులు.

### టోనింగ్, స్క్రబ్బింగ్, ఫేస్‌ప్యాక్...

★ వెనిగర్, రోజ్ వాటర్‌ల మిశ్రమం ఒక చక్కటి టోనర్‌లా పని చేస్తుంది. జిడ్డుచర్మం మురికిని ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ముఖాన్ని స్క్రబ్ చేసుకుంటూ ఉండాలి. చర్మంపై పేరుకుపోయే మృతకణాలను తొలగించుకోవడం వల్ల చర్మం గ్రంధులు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటాయి.



★. జిడ్డు చర్మాన్ని స్క్రబ్ చేయడానికి బాదం పొడిలో తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ఉపయోగించాలి. ఇంకా కలబంద గుజ్జు కూడా బాగా పనిచేస్తుంది. రెండు చెంచాల ఓట్స్ పొడిని, కలబంద గుజ్జుతో మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంతో కొద్ది నిమిషాల పాటు ముఖానికి మర్దన చేసి, చల్లటి నీళ్లతో కడుక్కోవాలి. ఇది కూడా చాలా సహజంగానే చర్మంలోని జిడ్డుదనాన్ని తగ్గిస్తుంది.



★ ఇలా నీట్‌గా స్క్రబ్ చేసుకున్న తర్వాత ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. గుడ్డు తెల్లసొనలో ఒక చెంచా తేనె, శెనగపిండి కలిపి ప్యాక్‌ను సిద్ధం చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి పూసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే వదిలేసి తర్వాత శుభ్రం చేసుకోవాలి.

### ఇవి కూడా పాటించండి !....



★ ఆయిలీ స్కిన్ ఉన్నవారు మేకప్ వేసుకునేటప్పుడు లిక్విడ్ ఐటమ్స్‌ను ఎక్కువగా ఉపయోగించకపోవడమే శ్రేయస్కరం.


★ రోజూ ఉపయోగించే సబ్బులు లేదా లిక్విడ్‌లు కూడా ఆయిల్ ఫ్రీగా ఉండేలా చూసుకోవాలి.

★ ఆయిల్‌ని గ్రహించే ఫేస్‌మాస్క్లు, ఫేస్‌ప్యాక్స్ రెగ్యులర్‌గా వేసుకుంటూ ఉండాలి.

★ పోషకాహారం తీసుకుంటూ నూనె ఎక్కువగా ఉండే పదార్థాలకు దూరంగా ఉండాలి.

★ ఒత్తిడికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎక్కువగా ఒత్తిడికి గువ్వడం వల్ల హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఇంకా ఎక్కువ సమస్యలు వచ్చే ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఒత్తిడిని అధిగమించాలి. ఈ చిట్కాలన్నీ పాటిస్తూ.. జాగ్రత్తగా ఉంటే ఆయిలీస్కిన్ సమస్య దూరమవుతుంది. ❑

# బీష్మునికి సాటి ఎవరు?



కురువంశానికి మూల పురుషుడు, త్యాగశీలి బీష్ముడు విల్లు చేతబడితే విజయం దాసోహం. మహా పరాక్రమవంతుడు. అన్ని చూసుకునే దుర్యోధనుడు విర్రవీగాడు. కురు, పాండవుల మధ్య సఖ్యత అవసరం అని యుద్ధం ఏ సమస్యను పరిష్కరించలేదని, యుద్ధమే జరిగితే జరిగే పరిణామాలు రాజ్యానికి క్షేమకరం కాదని కౌరవులకు హితబోధ చేసినా ఆ పితామహుని మాటలు వారి చెవికెక్కలేదు. వీరాధి వీరులు కౌరవుల పక్షం ఉన్నారని యుద్ధమే జరిగితే మాకే జయం కలుగుతుందని కౌరవుల నమ్మకం. అందుకని యుద్ధం వైపే మొగ్గు చూపాడు రారాజు దుర్యోధనుడు. ముందు యుద్ధంలో భీష్ముని పైనే అపార నమ్మకం పెట్టుకున్నాడు దుర్యోధనుడు. కాని మెల్లగా తన తాత అంతరంగాన్ని తెలుసుకుని దుర్యోధనుడు ఏకంగా బీష్మునితో తాత మీరు విల్లు ఎక్కుపెడితే విజయం మీతో సమానులైనవారు ఎవరూ ఈ లోకంలో లేరు. ఎందుకో మీ మీద నమ్మకం కలగడం లేదు అని నర్మ గర్భ ంగా మాట్లాడాడు. అతని మాటలలోని అంతర్యాన్ని గ్రహించి దుర్యోధనా రేపు చూడు ఈ తాత పరాక్రమం ఆ పాండవులు మట్టి కరుస్తారు అని విస విస వెళ్ళాడు. అనుకున్న మాట ప్రకారమే బీష్ముడు చెలరేగి పోయాడు. అంత వరకు తాత భీకర యుద్ధానినన చూడలేని పాండవులు ఇక మనకు తాత ఉన్నంత వరకు విజయం సాధ్యం కాదు అనుకున్నారు. మరో రోజు కూడా చూశారు. భీష్మని దాటికి పాండవ సైన్యం తట్టుకోలేకపోయింది. తాత పరాక్రమం చూసి అర్జునుడు తాళ లేకపోయాడు. ఎస్ రోజు కౌరవులదే విజయం. దుర్యోధనుని ఆనందమునకు అవధులు లేవు. నాకు తెలుసు తాత విల్లు మీచేత ఉన్నంత వరకు మిమ్ములను అడ్డుకునే వారే లేరు. ఆ పాండవులెంత? అన్నాడు విజయం గర్వంతో దానికి బీష్ముడు నాయనా సుయోధన ఒక్క మాట చెబుతా వింటావా అన్నాడు. ఆ మాట ఏదో దురోధనుడు పసి గట్టి ఒక్క రాజీ తప్పితే ఏ మాట అయినా వింటా తాత అన్నారు. ఆ మాటకు బీష్ముడు తలదించుకుని సరే నాయనా రేపే నీకు విజయం సిద్దిస్తా అన్నాడు భారంగా. దుర్యోధనుడు ఒరగా చూసి అదే తాత నాకు కావలసింది అనాననడు ఇకనకడ పాండవుల శిబిరంలో పాండవుల ఆలోచనలో పడానడరు. తాత ఉన్నంత వరకు మనకు ఎట్టి పరిస్థితులలో విజయం రాదు అనుకుంటున్నారు పాండవులు సమాలోచనలో మునిగిపోయారు.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# నిమ్మ చెక్కలు పడేస్తున్నారా?

సీజన్‌తో సంబంధం లేకుండా నిమ్మకాయలను ఉపయోగిస్తుంటాం. నిమ్మకాయల నుంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలా మంది పడేస్తుంటారు. కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చు. అదెలాగో చూద్దాం రండి.



❖. బీట్‌రూట్, స్ట్రాబెర్రీ నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటాయి. ఆ మరకలు పోవాలంటే నిమ్మచెక్కతో రుద్దుకుంటే సరిపోతుంది.

❖ బిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మచెక్కతో రుద్ది చూడండి. మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

❖ చెమట వల్ల బూట్లు దుర్వాసన వస్తుంటాయి. ప్రతిసారీ బూట్లను కడగలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్క లని బూట్లలోవేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటాయి.

❖ తువాళ్లకు పట్టిన మరకలు ఒక పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటసోడా వేసిన నీటిలో వాటినినాబెట్టి ఉతికితే తెల్లబడతాయి.

❖. వాడేసిననిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే మరకలు లేకుండా కనపిస్తుంది.

❖ వెనిగర్‌లో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్లు కలిపి ఓ సీసాలో తీసుకోవాలి. దీంతో అద్దాలు, స్నానాల గదుల గోడలు శుభ్రం చేసుకోవచ్చు. ❑

# అతిగా ఆకలేస్తోందా ?

జీవక్రియలు సక్రమంగా పనిచేయాలన్నా.. రోజువారీ జీవనశైలి హాయిగా గడిచిపోవాలన్నా శరీరానికి శక్తి అవసరం. అది ఆహారం ద్వారానే అందుతుంది. అయితే, విద్యార్థినులు, ఉద్యోగినులు.. జీవనశైలిలో మార్పుల ఫలితంగా వేళలతో సంబంధం లేకుండా ఆహారం తీసుకోవడం, అతిగా తినడం చేస్తున్నారు. ఫలితంగానే ఎన్నో అనారోగ్యాలు వారిని చుట్టు ముడుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించా లంటే.. ఈ అలవాట్లు చేసుకోవడం తప్పని సరంటున్నారు పోషకాహార నిపుణులు.

**అల్పాహారం మానొద్దు..** ఇలా ఎన్నో సార్లు అనుకుని ఉంటాం. కానీ, ఆలస్యంగా లేవడం, పనులు పూర్తవ్వకపోవడంతో దీన్ని పాటించం. కానీ, శరీరానికి శక్తినందించే కీలక పోషకాలు అల్పాహారం నుంచే అందుతాయి. ఉదయం దాన్ని దాటవేయడం వల్ల ఆ తర్వాత మధ్యాహ్నం తీసుకునే ఆహారం మితిమీరి తింటుంటారని చెబుతోంది ఓ అధ్యయనం. ఈ అలవాటు అనారోగ్యకరమైన చిరుతిళ్లకు అలవాటు పడేలా చేస్తుంది. దీంతో రక్తంలో చక్కెర పాళ్లు పెరిగిపోతాయి. ఉబకాయంతోనూ బాదపడాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది.

**నీటి నిల్వలు తగ్గకుండా.** శరీరం డీహైడ్రేషన్‌కిగురైనప్పుడు..నీటి వసరమో, ఆకలిలో చాలామంది గుర్తించలేక ముందు కడుపు నింపుకోవడానికి ప్రయత్నిస్తారు. మీరు అలా చేయకండి. ఈసారి



అలాంటి భావన ఎదురైతే ఓ గ్లాసు మంచినీళ్లు తాగి చూడండి. ఇది ఒంట్లో నీటి నిల్వల్ని పెంచడంతో పాటు ఆకలినీ అదుపు చేస్తుంది. జీర్ణశక్తినీ మెరుగుపరుస్తుంది.

**చిన్న ప్లేట్లలో..**కొన్ని సార్లు కడుపు నిండినా కళ్లు నిండవు. దీంతో కనపించినవనీనన తినడానికి ప్రయత్నిస్తుంటాం. ఈ ఇబ్బందిని అధిగమించడానికి కొన్నిరోజులు చిననన పళ్లెంలో పెట్టుకుని తిని చూడండి. ఎదుకంటే అది నిండుగా ఉండి.. మెదడు కూడా త్వరగా సంతృప్తి పడుతుందట. దీంతో అవసరమైన మేర మాత్రమే తినగలుగుతాం.

**ఆకలేస్తేనే తినండి...** కొందరు ఖాళీగా ఉండి ఏమీ తోచడం లేదనో, ఒత్తిడిగా ఉన్నామనో తరచూ ఏదో ఒకటి నములుతూ ఉంటారు. అన్నం తిన్నాక కూడా చిరుతిళ్లు తింటుంటారు. ప్రొటీన్ ఆహారం తీసుకోవడం వల్ల ఈ ఇబ్బందిని అధిగమించొచ్చు. పూర్తిగా ఆకలేస్తేనే తినడం, జంక్‌ఫుడ్ మీదకు మనసు మళ్లినప్పుడు ఓ పండో ఎండు ఫలానో నోట్లో వేసుకోవడం వల్ల దృష్టి మరలుతుంది. ❑

## పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన

# భారత్ సంతతి చిన్నోడు!



### ప్రపంచ క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర సృష్టించిన అశ్వథ్ కౌశిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు భారత్ సంతతికి చెందిన ఒక చిన్న పిల్లవాడు చుక్కలు చూపించాడు. అంతేకాకుండా ఎత్తుకు పై ఎత్తు వేసి గ్రాండ్‌మస్టర్‌ను మట్టికరిపించి క్లాసికల్ చెస్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. భారత్ సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్ తన కంటే వయసులో దాదాపు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను ఖంగుతినిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. స్విడ్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌థాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన 8 ఏళ్ల 6 నెలల 11 రోజులు కలిగిన అశ్వథ్ కౌశిక్ పోలెండ్ గ్రాండ్‌మాస్టర్, 37 ఏళ్ల వయస్సు కలిగిన జసెక్ స్టొపాకుతో ఆడుకున్నాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డుగా నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్ తన ప్రత్యర్థి బల్గేరియాకు చెందిన 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పాప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంత వరకూ రికార్డు. తాజాగా అశ్వథ్ ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌లో 37,338వ ర్యాంకు కలిగిన అశ్వథ్ భారత్ మూలాలు ఉండటం విశేషం. 2017లో అశ్వథ్ కుటుంబం సింగపూర్ వలస వెళ్లింది. జసెక్‌ను ఓడించిన తర్వాత సింగపూర్ చెస్ ఫెడరేషన్ సీఈవో, మాజీ గ్రాండ్‌మాస్టర్ కెవిన్ గో అశ్వథ్‌పై ప్రశంసలు కురిపించాడు. అతడి విజయం ఎంతో మంది చిన్న పిల్లలకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. అశ్వథ్ విజయంపై అతడి తండ్రి శ్రీరామ్ కౌసిక్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ క్షణాల్లో ఒకటని రాశాడు.




# ఐదుగురు ఒకేసారి ఆటకు గుడ్ బై

### మంచి ఆటగాళ్లను కోల్పోయిన టీమ్ ఇండియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2023-24 చివరి దశకు చేరుకుంది. అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌తో ఐదుగురు దేశవాళీ టాప్ క్రికెటర్లు రిటైర్ కాబోతున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బంగాల్ కెప్టెన్ మనోజ్ తివారీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. బీహార్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం తన 19 ఏళ్ల కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. బంగాల్ తరపున 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 47.86 యావరేజ్‌తో 10,195 పరుగులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 30 శతకాలు కూడా ఉండటం విశేషం. తివారీ గతంలో టీమ్ ఇండియాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టీమ్ ఇండియా వెటరన్, ఝార్ఖండ్ ప్లేయర్ సౌరభ్ తివారీ కూడా క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం తన 17 ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికాడు. ఝార్ఖండ్ తరపున 115 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ 22 శతకాలు బాది 8,030 పరుగులు చేశాడు. భారత్ తరపున 3 వన్డేలు కూడా ఆడాడు. కాగా టీమ్ ఇండియా ఓపెనర్, విదర్భ మాజీ కెప్టెన్ ఫైజ్ ఫజల్ కూడా డొమాస్టిక్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ రంజీ ట్రోఫీ సీజనులో హరియాణాతో మ్యాచ్ ఆడిన అనంతరం క్రికెట్ ఆటకు బై చెప్పినట్లు ప్రకటించాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడిన అతడు 24 శతకాలు, 39 అర్ధ శతకాల సాయంతో 9,183 పరుగులు సాధించాడు. ఇతడు కూడా 2106లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోని కెప్టెన్సీ టీమ్ ఇండియా తరపున అంతర్జాతీయ ఆరంగేట్రం చేశాడు. అలాగే టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్, మరో ఝార్ఖండ్ క్రికెట్ ఆటగాడు వరుణ్ అరోన్ కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం క్రికెట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. 2008లో ఫస్ట్ క్లాస్ ఆరంగేట్రం చేసిన వరుణ్ 65 మ్యాచ్‌లు ఆడాడు. 168 వికెట్లు తీశాడు. ఇందులో ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. అదేవిధంగా భారత్ ఫాస్ట్ బౌలర్, ముంబాయి వెటరన్ పేసర్ ధవల్ కులకర్ణి కూడా క్రికెట్ ఆటకు ముగింపు పలికాడు. రంజీ ట్రోఫీ 2023-24 సీజన్ అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుండి తప్పుకోనున్నట్లు తెలిపాడు. ముంబాయి తరపున ఇప్పటి వరకూ 95 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 281 వికెట్లు తీశాడు. 2016లో ధోని సారథ్యంలోనే టీమ్ ఇండియా తరపున కులకర్ణి ఆరంగేట్రం చేశాడు. అతడికి ధోనీ నుండి కూడా మంచి సపోర్టు సైతం ఉండటం విశేషం. కానీ తర్వాత కులకర్ణి అనివార్య కారణాలతో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది.

# రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశవాళీ క్రికెట్‌లో మంచి పాపులర్ అయిన రంజీ ట్రోఫీ-2024 తుది అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్‌ల నుండి ముంబై, ఆంధ్రా, విదర్భ, కర్నాటక, బరోడా, తమిళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ జట్లు నాకౌట్ బెర్తులు దక్కించుకున్నాయి.
దీంతో మంగళవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. క్వార్టర్ ఫైనల్ 1 కింద నాగ్‌పూర్‌లో విదర్భ, కర్నాటక జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 2 కింద ముంబైలో ముంబై, బరోడా జట్ల మధ్య, క్వార్టర్ ఫైన్ 3 కింద కోయంబత్తూర్‌లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 4లో భాగంగా ఇండోర్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గాపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది. రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్ పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుంది.
ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసీ గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూరులోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఇక నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు తలపడనున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ చానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. కానీ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టివీతో పాటు, జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎన్ క్రిక్‌ఇన్ఫోలో లైవ్ స్కోరును తెలుసుకునే అవకాశం ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి.

# ముక్కోణపు సిరీస్ కోసం భారత్‌కు నేపాల్ క్రికెట్ జట్టు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేపాల్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అసోసియేట్ దేశైనా, స్టార్ ప్లేయర్లు లేకున్నా, ఆ దేశంలో క్రికెట్‌ను ఆరాధిస్తారు. నేపాల్ ఏ దేశం మీదనైనా మ్యాచ్ ఆడితే ఆ దేశ అభిమానులు భారీగా తరలిరావడం సర్వసాధారణంగా జరుగుతుంది. సరైన స్టేడియం లేకున్నా నిలబడి మ్యాచ్ చూస్తూ క్రికెట్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటారు. కొన్ని సందర్భాల్లో క్రికెట్ లవర్స్ చెట్టు ఎక్కి మ్యాచ్‌లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నేపాల్‌కు భారత విదేశాంగ మంత్రి బంపర్ ఆఫర్ ఇచ్చారు. భారత్ క్రికెట్ మైదానాన్ని నేపాల్ క్రికెట్ జట్టు తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోవచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ క్రికెట్‌కు గత నెలలో శుభవార్త చెప్పారు. ఈ నేపథ్యంలోనే 120 ప్రపంచ కప్ 2024 కోసం ట్రై సిరీస్ కోసం భారతదేశంలో పర్యటించాలని నేపాల్ క్రికెట్ జట్టు సిద్ధవుతోంది. నేపాల్ జట్టు గుజరాత్, బరోడాలతో కలిసి ముక్కోణపు సిరీస్‌ను ఆడుతోంది. మొత్తం ఈ సిరీస్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 7 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్ మార్చి 31 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుతుంది. ఈ సిరీస్‌కు ఫ్రెండ్‌షిప్ కప్ అని పేరు పెట్టారు. మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 1 గంటల నుండి ప్రారంభమవుతాయి. టీ 20 వరల్డ్ కప్‌కు నేపాల్ ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆసియా క్వాలిఫయర్స్ పోరులో యూఏఈను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన నేపాల్, తొలిసారి టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్‌తోనేపాల్ గ్రూప్ డిలో ఉంది. జూన్ 1వ తేదీ నుండి 29వ తేదీ వరకూ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

# రూ.లక్ష వరకు టాక్స్ నోటీసుల ఉపసంహరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలకు తగ్గట్టుగా 2015-16 మదింపు సంవత్సరం వరకు ఉన్న పన్ను నోటీసుల ఉపసంహరణకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) సిద్ధం అవుతోంది. అప్పటి వరకు ఉన్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఒక్కో పన్ను చెల్లింపుదారుకు రూ.లక్ష వరకు ఉన్న పన్ను బకాయి నోటీసులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, పన్ను బాకీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2010-11 ఆర్థిక సంవత్సరం వరకు రూ.25వేల మేర, 2011-12 నుంచి 2015-16 నాటికి ఉన్న రూ.10వేల లోపు నోటీసులను వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. వీటి విలువ మొత్తం రూ.3,500 కోట్ల మేరకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే సిబిడిటి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది జనవరి 31 నాటికి ఆదాయపు, సంపద, బహుమతి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు రూ.లక్షకు లోబడి ఉన్నప్పుడు వాటిని నిలిపివేయాలని ఆదేశాలకు ఇచ్చింది. రూ.లక్ష పరిమితి అసలు పన్ను బాకీ, దానిపై వడ్డీ, అపరాధ రుసుము, సెస్, సర్‌ఛార్జీ తదితరాలన్నీ కలిపిఉంటాయి. టిడిఎస్, టిసిఎస్ చేసిన వారికి ఇచ్చిన డిమాండ్ నోటీసులకు ఈ నిబంధన వర్తించదు. నోటీసులను ఉపసంహరించుకున్నంత మాత్రాన




రీఫండ్‌ను క్లెయిం చేసుకోవడం సాధ్యం కాదు. అసెసీలు ఆదాయపు పన్ను విభాగం వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమకు ఇప్పటికే ఏమైనా పన్ను బాకీ నోటీసులు వచ్చాయా అన్నది చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఇటీవలమాట్లాడుతూ, పన్నువివాదాలు దాదాపు 1.11 కోట్ల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు.


# డీజిల్ ఎగుమతులపై హూతీ దాడుల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలపై చేపట్టిన దాడులు భారత్ డీజిల్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. 2022లో ఇదే నెలతో పోలిస్తే ఈ మార్గంలో అత్యంత తక్కువగానే రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కారణంగా యూకే, ఐరోపా దేశాలకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు రిఫైనరీల నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువ కావడంతో పశ్చిమ దేశాలకు సరఫరా కంటే తూర్పు దేశాలకు విక్రయించడం ఆర్థికంగా కొంత లాభదాయకంగా మారింది. వోర్టెక్సా లిమిటెడ్ డేటా ప్రకారం జనవరి తొలి రెండు వారాలతో పోలిస్తే పశ్చిమ దేశాలకు చమురు ఎగుమతి 90శాతం తగ్గిపోయింది. ఇది రోజుకు 18వేల బ్యారెల్స్‌కు మాత్రమే పరిమితమైంది. దీనికి నౌకల్లో రవాణా ఛార్జీలు గణనీయంగా పెరగడమే ప్రధాన కారణం. 'ఐరోపా, అట్లాంటిక్ సముద్రంవైపు వెళ్లే నౌకలు హూతీల కారణంగా కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పోలిస్తే తూర్పున సింగపూర్ ప్రాంతంవైపు విక్రయించడం లాభదాయకంగా ఉంది' అని నిపుణులు చెబుతున్నారు. భారత్ నుంచి ఫిబ్రవరి నెలలో డీజిల్ వంటి ఇంధనం ఐరోపాలోకి వెళ్లలేదు. ఒక్క షిప్‌మెంట్ మాత్రం యూకేకు చేరుకొంది. ఇటీవలే మార్లిన్ సిసిలీ, మార్లిన్ లా ప్లాటా నౌకలు భారత్‌లో ఇంధనం నింపుకొని రోటర్‌డామ్ వైపు బయల్దేరాయి. మరోవైపు బంగ్లాదేశ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు భారత్ డీజిల్ ఎగుమతులు పెరిగినట్లు వోర్టెక్సా డేటా చెబుతోంది. యుకె, ఐరోపా దేశాలతో భారత్ చేసే 80శాతం వాణిజ్యం ఎర్ర సముద్ర మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. రష్యా నుంచి భారత్‌కు వచ్చే ముడి చమురు కూడా రూట్ మారిస్తే, ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హూతీలపై దాడులు చేసేందుకు అమెరికా చేపట్టిన సైనిక సంకీర్ణంలో భారత్ చేరలేదు. కానీ ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలపై కన్నేసి పెట్టేందుకు ఇప్పటికే పలు యుద్ధనౌకలను అక్కడికి తరలించిన విషయం విదితమే.



# టెస్లా పవర్‌లో 2వేల కొత్త కొలువులు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** టెస్లా పవర్ ఇండియా ఇటీవల తన విస్తరణ ప్రణాళిలలో భాగంగా ఏకంగా 2వేల మందికిపైగా ఉద్యోగులను రిక్రూట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, సపోర్ట్ ఫంక్షన్‌లలోని వివిధ విభాగాలలో ఉద్యోగులను నియమించుకోనున్నట్లు సంస్థ ప్రకటనలో వెల్లడించింది. సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సేవలను అందిస్తున్న టెస్లా పవర్‌కంపెనీ బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను కూడా ప్రారంభించింది. కంపెనీ ఈ 2026 నాటికి దేశవ్యాప్తంగా ఈ రీస్టోర్ యూనిట్లను సుమారు ఐదు వేలకు చేర్చడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే వివిధ రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి సన్నద్ధమవుతోంది. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించడంతో భాగంగా ప్రతిభావంతులైన కొత్త ఉద్యోగులను తీసుకోనున్నట్లు, వారికి మా సహకారాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని టెస్లా పవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కవిందర్ ఖురానా అన్నారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 349పాయింట్లు పెరిగి 73,057 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74 పాయింట్లు పెరిగి 22,196 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ ఎన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్లూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, మీడియా, పవర్, రియాల్టీ 0.8-2శాతం చొప్పున పుంజుకోగా,




ఆటో, ఐటి, మెటల్ దాదాపు ఒక శాతం పడిపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిసాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, డాలర్ ఇన్‌ఫ్లోల కారణంగా మంగళవారం భారత రూపాయి 0.07శాతం పెరిగింది. అయితే యుఎస్ డాలర్‌లో సానుకూల టోన్, పెరుగుతున్న ముడి చమురు ధరలు పదునైన లాభాలను తగ్గించాయి.

## వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులపై నిషేధం యధాతథం: కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశీయంగా ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి గత యేడాది ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం, ఇది మార్చి 31, 2024 వరకు కొనసాగుతుందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ మంగళవారం తెలిపారు. గత యేడాది ఉల్లి ధరలు ఎక్కువగా ఉండడంతో వాటి ధరలను కట్టడి చేయడంతో పాటు, ఉల్లి లభ్యతను పెంచడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ యార్చ 31, 2024 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధంవిధించింది. అయితే ప్రస్తుతం ధరలు కొంతమేరకు అదుపులో ఉండడంతో నిషేధాన్ని తొలగిస్తారని ఊహాగానాలు వచ్చాయి. దీనిపై తాజాగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి స్పష్టతనిచ్చారు. దేశంలో ఉల్లిని తక్కువ ధరలో అందించడానికి, ప్రజలందరికీ లభ్యత విషయంలో సమస్యలు రానీయకుండా చూడడానికి నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఇటీవల శీతాకాలంలో ఉల్లి పంట విస్తీర్ణం తక్కువగా ఉండడం, పటం దిగుబడి ఆశించిన మేరకు వచ్చే అవకాశం లేకపోవడంతో మార్చి 31 తర్వాత కూడా నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2023 రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి 22.7 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. ఇంతకుముందు దేశంలో ఉల్లి ధరలు భారీ స్థాయికి చేరడంతో 2023 ఆగస్టులో, డిసెంబరు 31, 2023 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించారు. 2023 అక్టోబర్‌లో, వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి రిటైల్ మార్కెట్‌లలో బఫర్ ఉల్లిపాయ స్టాక్‌ను కిలోకు రూ.25 సబ్సిడీ రేటుతో విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది.



# విభోర్ స్టీల్ షేర్లు భేష్

**ముంబై, ఫిబ్రవరి 20:** స్టీల్ పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఐపిఒలో ఇష్యూ ధర రూ.151 కాగా, ఎన్ఎస్ఇలో ఈ షేరు 181.46 శాతం పెరిగి రూ.450 వద్ద లిస్టయింది. బిఎస్ఇలో 178.81 శాతం పెరిగి రూ.421 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తర్వాత షేరు విలువ 192.72 శాతం పెరిగి రూ.442 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒలో కనీసం రూ.14,949తో 99 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని విభోర్ స్టీల్ ట్యూబ్స్ నిర్దేశించింది. దీంతో లిస్టింగ్‌లో ఇన్వెస్టర్లు ఒక్కో లాట్‌పై రూ.27,126 లాభాన్ని పొందారు. అప్పర్ సర్క్యూట్ వద్ద రూ.28,809 ఆర్జించినట్లయింది. లిస్టింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ బిఎస్ఇలో రూ.838.14 కోట్లుగా నమోదైంది. ఈ ఐపిఒ ఫిబ్రవరి 13-15 మధ్య జరిగింది. షేర్ల ధరల శ్రేని రూ.141-151గా నిర్ణయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ తెలిపింది. భారీ ఇంజినీరింగ్ పరిశ్రమల్లో ఉపయోగించే అత్యున్నత నాణ్యత కలిగిన స్టీల్ ట్యూబులు, పైపులను ఈ కంపెనీల తయారు చేస్తుంటుంది. చమురు, నీరు, గ్యాస్ సరఫరా చేసే వాటితో పాటు వ్యవసాయ అవసరాలకోసం వినియోగించేపైపులనూ అందిస్తుంది. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసే లోహపు బ్యారియర్లను తయారు చేస్తుంది.



జిందాల్ పైప్స్‌ను ఈ కంపెనీ ప్రధాన కస్టమర్లలో ఒకటి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.